ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రిపబ్లిక్‌డే వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు

లక్ష్మీనారాయణ కొత్తపార్టీ 'జైభారత్' ఆవిర్భావం

7లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 323 పేజీలు : 10+4 వెల : 6.50



శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన తేనీటి విందు 'ఎట్ హోమ్'కు హాజరైన గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి తదితరులు

2లో

## రాష్ట్రపతి తేనీటి విందు

### 'ఎట్ హోమ్'కు హాజరైన గవర్నర్, సిఎం, ఇతర ప్రముఖులు

# సచివాలయం తలుపులు ఓపెన్

### ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పొచ్చు

### చెప్పినట్లే డిసెంబర్‌లో మిరకిల్ చూశాం..

### క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** దేశంలో,రాష్ట్రంలో మతవిశ్వాసాలకు స్వేచ్ఛ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్టమస్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ప్రభుత్వాన్ని అన్ని రకాలుగా ఏసుక్రీస్తు ఆశీర్వాదం ఉండాలని బిషప్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొత్త ప్రభుత్వానికి క్రిస్టియన్ మత పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... డిసెంబర్‌లో తెలంగాణలో మిరాకిల్ జరుగుతుందని నేను ముందే చెప్పానని, ప్రపంచానికి డిసెంబర్ మిరాకిల్ నెల. చెప్పినట్లుగానే డిసెంబర్‌లో తెలంగాణలో అద్భుతం జరిగిందని చెప్పారు. క్రైస్తవులు, మైనారిటీలు కొత్త ప్రభుత్వం రావాలని కోరుకుని తీసుకొచ్చారని తెలిపారు.

కర్ణాటక తరహాలో తెలంగాణలో సెక్యులర్ ప్రభుత్వం రావడం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. అలాగే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరుకోవాలన్నారు. ఏసుక్రీస్తు త్యాగాలను స్ఫూర్తిగా తీసు ≫2



శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్, సిఎం రేవంత్, మంత్రి పొన్నం, క్రైస్తవ ప్రముఖులు

### తెలుగు రాష్ట్రాల్లో

## నెత్తురోడిన రహదారులు

### నాలుగు ప్రమాదాలలో పది మంది దుర్మరణం

**హైదరాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ, ఎపిలో శుక్రవారం జరిగిన నాలుగు రోడ్డు ప్రమాదాలలో పది మంది దుర్మరణం చెందారు. ఎపిలోని ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు గ్రామంలో శుక్రవారం ఉదయం ఎదురెదురుగా వచ్చిన కారు, ఆటో ఢీకొనడంతో నలుగురు ఘటనా ≫2

## కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామ సభలు



### 29 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, డిసెంబరు 22 , ప్రభాతవార్త :** రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్న వారికి శుభవార్త. ఈనెల 28 నుంచి గ్రామ సభలు నిర్వహించి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు పూర్తి చేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కేప్టెన్ ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ సమస్యగా మారనున్నప్పటికీ రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకే మొగ్గు చూపుతోంది. ఎన్నికల మేనిఫెస్టోలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని పార్టీ ప్రకటించింది. సిఎంగా ఎనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత, శాసనసభ సమావేశాల్లో సైతం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తులు 7 లక్షలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త దరఖాస్తులు మరో 5 లక్షలు చేరుకునే అవకాశాలు ఉన్నాయని అంచనా... గత ప్రభుత్వానికి భిన్నంగా తమ ప్రభుత్వం ఉంటుందని ప్రకటించిన సర్కార్ నాణ్యమైన బియ్యంతో పాటు చక్కెర, కందిపప్పు ఇతర సరకులు సైతం చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర జనాభా 3.95 కోట్లు కాగా , 2.85 కోట్ల మంది రేషన్ కార్డుల లబ్దిదారులు అంటే మొత్తం జనాభాలో 71.47 శాతం మంది ఆహార భద్రత కార్డుల పరిధిలోఉన్నారు. ఆరోగ్యశ్రీ, గృహనిర్మాణాలుతదితర సంక్షేమ కార్యక్రమాలకు ఆహార భద్రత కార్డులనే దారిద్ర్య రేఖకు దిగువ ≫2

## పెండింగ్ చలాన్లపై భారీ డిస్కౌంట్

### ద్విచక్ర వాహనాల చలాన్లకు 80 %, ఆటోలు, ఫోర్ వీలర్లకు 60%, భారీ వాహనాలకు 50% తగ్గింపు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో వాహనదారులకు సర్కారు శుభవార్త చెప్పింది. పెండింగ్ చలాన్లు వున్న వాహనదారులకు భారీగా డిస్కౌంట్ ప్రకటించింది. ఆర్టీసీ బస్ డ్రైవర్లకు, తోపుడు బళ్ల వారికి 90 శాతం, ద్విచక్ర వాహనాలకు 80 శాతం, ఫోర్ వీలర్లు, ఆటోలకు 60 శాతం, భారీ వాహనాలకు 50 శాతం డిస్కౌంట్ ప్రకటించిన సర్కారు వీటి చెల్లింపుల తేదీని కూడా వెల్లడించింది. ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను చెల్లించేందుకు అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలో 2022 మార్చి 31వ తేదీ వరకు రెండు కోట్ల 40 లక్షల పెండింగ్ చలాన్లు వున్నాయి. వీటిని తగ్గించుకునేందుకు గత ఏడాది సర్కారు రాయితీ ఇవ్వడం తెలిసిందే. అప్పట్లో 45 రోజుల పాటు రాయితీ చెల్లింపులకు అవకాశం లభించగా సర్కారుకు 300 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. అప్పట్లో 65 శాతం వరకు పెండింగ్ చలాన్ల చెల్లింపులు జరగగా ఆ తరువాత మళ్లీ పెరిగి ఇప్పుడు రెండు కోట్ల వరకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో వీటిని తగ్గించుకునేందుకు సర్కారు రాయితీ ప్రకటించింది, నిర్ణీత వ్యవధిలో చలాన్లను చెల్లించే వారికే రాయతీ వర్తిస్తుందని సర్కారు ప్రకటించింది.





శుక్రవారం 'ఎట్‌హోమ్'లో రాష్ట్రపతికి మొమెంటో అందజేస్తున్న గవర్నర్ తమిళిసై.చిత్రంలో సిఎం దంపతులు

# రాష్ట్రపతి తేనీటి విందు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తేనీటి విందు ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఎట్‌హోమ్ కార్యక్రమానికి గవర్నర్ తమిళిసై సౌందరాజన్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే దంపతులు హాజరయ్యారు. మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహా, శాసనమండలి ఛైర్మన్ బండ ప్రకాశ్, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, హరీశ్‌రావు, కడియంశ్రీహరి, సత్యవతి రాథోడ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం రాష్ట్రపతి ముర్ము ఇచ్చిన తేనీటి విందుకు హాజరైన కెటిఆర్, పలువురు ప్రతిపక్ష నేతలు

# సచివాలయం తలుపులు ఓపెన్

≫కొని ఆదర్శ పాలన అందిస్తామని,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. సచివాలయం తలుపులు తెరిచే ఉంటాయని, ఈ ఏ సమస్య వచ్చినా స్వేచ్ఛగా చెప్పవచ్చని స్పష్టం చేశారు. ఎనుకున్న ప్రజలనే దూరం పెట్టి పోలీసు పహారాలో ఉన్న ప్రభుత్వ ముళ్ల కంచెలు బద్దలు కొట్టి... ప్రజలు స్వేచ్ఛగా తమ వాణిని వినిపించే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. అభివృద్ధి, అర్హులకు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. క్రైస్తవ,మైనారిటీలు ఏ మారుమూలలో ఉన్నా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి సామాన్యులకు ఎప్పుడూ దూరంగా లేనని, గతంలో గడీల పాలనా మాదిరిగా కొత్త ప్రభుత్వంలో ఉండదన్నారు. ప్రజావాణిలో మీకున్న ఇబ్బందులను తెలియజేయవచ్చునన్నారు.

**దేశ పౌరులపై గురుతర బాధ్యత ఉంది**

కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్,తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారని, ఇప్పుడు దేశ పౌరులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎర్రకోటపై మువ్వన్నెల జెండా ఎగిరినప్పుడే దేశానికి రక్షణ, కాంగ్రెస్ గెలిస్తేనే దేశంలో సర్వమత సమ్మేళనం శాంతియుతంగా సాగుతుందన్నారు. దేశ భవిష్యత్తు,రక్షణపై అనుమానాలకు తావిచ్చే పరిస్థితి కనిపిస్తోందన్నారు. మణిపూర్‌లో కిరాతక చర్యలు కళ్లారా చూశామని, ప్రధాని,హోం మంత్రి మణిపూర్‌లో ప్రజలను కాపాడే ప్రయత్నం చేయలేదన్నారు. మణిపూర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ప్రాణ, మానాలకు రక్షణ కల్పించలేదన్నారు. ప్రజల ప్రాణాల కన్నా ఎన్నికల ప్రచారమే కావాలని అందులో మునిగిపోయారన్నారు. రాహుల్‌గాంధీ మణిపూర్ వెళ్లి జాతుల మధ్య వైషమ్యాలు తగ్గించే ప్రయత్నం చేశారని వివరించారు.ఏకే ఆంటోని, అస్కార్ ఫెర్నాండేజ్ లాంటి వాళ్లు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పని చేశారని గుర్తు చేశారు. చర్చిల్లో ప్రార్థనలు చేసే పెద్దలకు గౌరవ వేతనం ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. మేము పాలకులు కాదు సేవకులం... యేసుక్రీస్తునే మాకు ఆదర్శం, మత సామరస్యాన్ని కాపాడుతామన్నారు. క్రిస్మస్ వేడుకల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి రవి గుప్తా, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, సంపత్‌కుమార్, క్రైస్తవ మత పెద్దలు, ఫాస్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి ఓఎస్డీగా అజిత్‌రెడ్డి నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓఎస్డీగా బి.అజిత్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీసెస్‌కు చెందిన ఆయన ఐదేళ్ళ పాటు డిప్యూటేషన్‌పై రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేయనున్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి ఓఎస్డీగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.అజిత్‌రెడ్డి 2012 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో ఆగ్రా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుల్లో పనిచేశారు. ప్రస్తుతం బెంగుళూరులో అదనపు డిఫెన్స్ ఎస్టేట్ అధికారిగా పనిచేస్తున్నారు.

## పన్నుల అదనపు వాయిదాకింద రాష్ట్రాలకు రూ. 72,961 కోట్లు విడుదల చేసిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పన్నుల ఆదాయంలో 72,961.21 కోట్ల రూపాయల మేర అదనపు వాయిదా కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు నిధులు విడుదల చేసింది. 2024 జనవరి వాయిదాకు సంబంధించి ఈ మొత్తాన్ని రాష్ట్రాలకు అడిషనల్ ఇనస్టాల్‌మెంట్ గా విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు 1,533.64 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌కు 2,952.74 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌కు 1,281.93 కోట్ల రూపాయలు, అస్సోంకు 2,282,24 కోట్ల రూపాయలు, బీహార్‌కు 7,338.44 కోట్ల రూపాయలు, చత్తీస్‌ఘడ్‌కు 2,485.79 కోట్ల రూపాయలు, గోవాకు 281.63 కోట్ల రూపా యలు, గుజరాత్‌కు 2,537.59 కోట్ల రూపాయలు, హర్యానా 797.47 కోట్ల రూపాయలు, హిమాచల్‌ప్రదేశ్‌కు 605.57 కోట్ల రూపాయలు, జార్ఖండ్ 2,412.83 కోట్ల రూపాయలు, కర్నాటక 2,660.88 కోట్ల రూపాయలు, కేరళ 1,404.50 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్ 5,727.44 కోట్ల రూపాయలు, మహారాష్ట్ర 4,608.96 కోట్ల రూపాయలు, మణిపూర్ 522.41 కోట్ల రూపాయలు, మేఘాలయ 559.61 కోట్ల రూపాయలు, మిజోరం 364.80 కోట్ల రూపాయలు, నాగాలాండ్ 415.15 కోట్ల రూపాయలు, ఒడిశా 3,303.69 కోట్ల రూపాయలు, పంజాబ్ 1,318.40 కోట్ల రూపాయలు, రాజస్థాన్ 4,396.64 కోట్ల రూపాయలు, సిక్కిం 283.10 కోట్ల రూపాయలు, తమిళనాడు 2,976 కోట్ల రూపాయలు, త్రిపుర 516.56 కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్ 13,088.51 కోట్ల రూపాయలు, ఉత్తరాఖండ్ 815.71 కోట్ల రూపాయలు, పశ్చిమబెంగాల్‌కు 5,488.88 కోట్ల రూపాయలు చొప్పున కేంద్రం విడుదల చేసింది.



హర్యానాలోని కురుక్షేత్రలోగల భద్రకాళి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు జరిపిన కేంద్ర మంత్రి అమిత్‌షా

# హైకోర్టులో కెసిఆర్‌కు ఊరట

## ఆయనపై దాఖలైన ఎన్నికల పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై దాఖలైన ఎన్నికల పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బి విజయసేన్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి శాసనసభకు పోటీ చేసిన కేసిఆర్ ఎన్నికను సవాల్‌చేస్తూ సిద్దిపేటకు నియోజకవర్గం పరిధిలోని మామిడ్యాలకు చెందిన టి శ్రీనివాస్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. 2019 లో ఈ పిటిషన్ వేశారు. పిటిషన్‌ను విచారించిన న్యాయమూర్తి 2018 ఎన్నికలకు సంబంధించిన శాసనసభ కాలపరిమితి పూర్తయిందని, ఈ దశలో ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం ఉండదని, పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. పిటిషన్‌ను కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రేషన్ కార్డుల కోసం గ్రామ సభలు

≫(బిపిఎల్)న ఉన్న కుటుంబాలుగా పరిగణిస్తూ నిబంధనలు వర్తింపజేస్తున్నాయి. అందువల్ల రేషన్ కార్డులు తీసుకునేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89.98 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. అందులో ఆహారభద్రత చట్టం ( ఎన్ఎఫ్ఎస్ఏ ) కింద 54.39 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వాటి పరిధిలో 1.94 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన కార్డులు 35.39 లక్షలు కాగా, అందులో 91. 30 లక్షల మంది లబ్దిదారులు ఉన్నారు. ఇదిలా ఉండగా తమ పిల్లలు, కొత్తగా పెళ్లయిన జంటలు తమ పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చాలని 11.02 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరి పేర్లు చేరిస్తే 15. 87 లక్షల మంది అదనపు లబ్దిదారులు అవుతారు. ఈ కుటుంబాలను ఆహారభద్రత కార్డుల్లో చేరిస్తే ప్రతినెలా అదనంగా 9,523 టన్నులు, ప్రతి యేటా 1,14,278. 76 టన్నుల బియ్యం అవసరమవుతాయి. దీనివల్ల ప్రభుత్వంపై అదనంగా రూ. 445.92 కోట్లు భారం పడుతుంది. అయితే, 9.88 లక్షల రేషన్ కార్డులకు చెందిన 11 శాతం లబ్దిదారులు రేషన్ తీసుకోవడం లేదని ప్రభుత్వం గుర్తించింది. ఇంకా ఇలాంటి కుటుంబాలను గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు.

## తెలంగాణలో కొత్తగా 9 కరోనా పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబర్22:** తెలంగాణలో కొత్తగా 9 కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. వాటిలో హైదరాబాద్‌లో 8, రంగారెడ్డి జిల్లాలో ఒక కేసు నమోదైనట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. తాజా కేసులతో కలిపి ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 27కు చేరింది. 24 గంటల వ్యవధిలో ఒకరు కోలుకోగా... మరో 68 మంది రిపోర్టులు రావాల్సి ఉందని వైద్యఆరోగ్య శాఖ బులిటెన్‌లో తెలిపింది. కాగా, శుక్రవారంనాడు తెలంగాణలో 1245మందికి కరోనాటెస్టులు నిర్వహించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. తెలంగాణలో రికవరీ రేటు 99.51శాతంగా ఉంది. నిలోఫర్‌లో రెండు నెలల చిన్నారికి కరోనా నిర్ధారణ కాగా, ఆ పాపకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. మరోవైపు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో రెండు కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. భూపాలపల్లి జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంలో 100 పడకల కరోనా వార్డు ఏర్పాటు చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 439709
2nd Prize Rs.7000/- 64516
3rd Prize Rs.3500/-
07555 12386 20598 22264 42065
47590 54447 62880 81771 84123
4th Prize Rs.200/-
1161 2567 2849 3230 3706 6237 8096
8116 9265 9653
5th Prize Rs.100/-
1717 2527 3392 3425 5776 5910 7311
7638 8317 9313
6th Prize Rs.50/-
0102 1335 2367 3500 5531 7799 9094
0377 1404 2422 3705 5763 7840 9148
0382 1409 2534 3785 5863 7859 9248
0407 1576 2569 3795 5955 7868 9303
0432 1647 2625 3885 6239 8066 9451
0529 1648 2890 3916 6287 8255 9513
0555 1649 2912 4026 6572 8307 9626
0755 1782 2989 4412 6718 8318 9634
0766 1829 3095 4496 7005 8484 9744
0795 1834 3123 4531 7182 8568 9942
0916 1892 3150 4608 7234 8694
0960 1894 3258 4840 7327 8857
0978 2008 3346 4953 7402 8924
1090 2182 3468 4967 7440 8965
1242 2231 3494 5372 7755 8999

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 652345
2nd Prize Rs.7000/- 32533
3rd Prize Rs.3500/-
12439 21432 24366 38276 53849
71017 71844 72509 73792 94712
4th Prize Rs.200/-
0229 0642 0706 3446 4255 4880 5153
5651 7714 7801
5th Prize Rs.100/-
0024 2719 2749 3547 4543 4749 6298
6775 7912 9985
6th Prize Rs.50/-
0023 1998 3478 5178 6635 7773 9056
0214 2118 3541 5543 6704 7780 9133
0410 2184 3549 5551 6707 7792 9226
0432 2190 3670 5570 6720 7859 9373
0445 2274 3810 5847 6866 7925 9424
0519 2622 4052 5981 6906 7985 9500
0598 2768 4156 6018 7084 8001 9739
0630 2933 4159 6040 7185 8098 9787
0919 3004 4262 6041 7208 8152 9883
1086 3074 4359 6167 7312 8277 9948
1108 3204 4381 6202 7314 8344
1420 3247 4661 6208 7413 8455
1698 3292 4679 6395 7428 8629
1708 3371 5028 6436 7680 8799
1898 3410 5053 6445 7700 8996

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 956130
2nd Prize Rs.7000/- 46172
3rd Prize Rs.3500/-
01022 06909 28085 41008 42175
62642 68022 80458 85385 86816
4th Prize Rs.200/-
2236 4606 4837 4868 5120 7672 8185
9230 9328 9553
5th Prize Rs.100/-
0616 1378 2009 2336 3304 4473 4949
7370 8350 9275
6th Prize Rs.50/-
0057 1685 3121 4659 5892 6992 8487
0197 1846 3299 4671 5893 6998 8696
0425 1955 3303 4716 5937 7325 9096
0453 2107 3399 4796 5969 7348 9099
0454 2156 3665 4812 6194 7439 9303
0597 2180 3727 5101 6266 7450 9308
0630 2324 3762 5316 6277 7457 9785
0747 2340 3781 5341 6317 7479 9851
1098 2387 3826 5355 6371 7536 9913
1100 2557 4002 5546 6407 7624 9986
1133 2565 4402 5592 6527 7761
1277 2596 4443 5596 6572 8058
1417 2598 4524 5649 6672 8105
1515 2676 4580 5682 6857 8325
1678 2824 4628 5781 6864 8460

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 257399
2nd Prize Rs.7000/- 60891
3rd Prize Rs.3500/-
09970 26176 40545 57152 57788
63976 77065 83576 87795 96333
4th Prize Rs.200/-
0653 0824 3746 5268 5347 6609 6727
7579 8390 9923
5th Prize Rs.100/-
2868 3700 5003 5711 5875 6903 7041
8004 8338 8908
6th Prize Rs.50/-
0015 1199 3189 4602 6151 7308 8837
0016 1217 3208 4750 6301 7404 8936
0103 1488 3212 4873 6393 7434 9025
0185 1573 3223 4883 6463 7519 9098
0206 1636 3333 5236 6540 7532 9198
0273 1685 3406 5287 6568 7540 9231
0329 1709 3778 5305 6676 7819 9528
0445 1932 3889 5389 6776 8079 9653
0476 1939 3969 5656 6924 8241 9788
0628 1999 4176 5681 6934 8398 9893
0633 2217 4249 5695 6957 8547
0639 2535 4371 5713 6959 8573
0924 2809 4399 5742 7215 8581
0943 3005 4412 5893 7241 8606
1041 3175 4579 5927 7275 8607

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 144211
2nd Prize Rs.7000/- 10634
3rd Prize Rs.3500/-
23969 26174 47624 52466 56399
59951 64775 70692 75316 76815
4th Prize Rs.200/-
0237 1519 2395 4315 4731 4814 5282
6991 8018 9895
5th Prize Rs.100/-
0382 1398 1628 2261 4912 4977 5087
5591 6821 7526
6th Prize Rs.50/-
0032 1629 3772 5281 6893 8238 9151
0099 2009 3800 5417 7005 8472 9173
0306 2258 3924 5502 7129 8497 9184
0329 2512 4038 5523 7220 8532 9235
0519 2574 4328 5525 7226 8646 9517
0660 2621 4383 5789 7265 8677 9599
0752 2937 4426 5810 7548 8711 9620
0785 2992 4458 5851 7586 8776 9692
0792 3059 4633 5915 7615 8782 9819
0957 3237 4647 5946 7699 8791 9903
1263 3296 4724 6020 7734 8813
1329 3460 4727 6070 7816 8827
1402 3578 4878 6303 7867 8888
1523 3605 4943 6743 7946 9004
1534 3630 4945 6747 8190 9135

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 214402
2nd Prize Rs.7000/- 08977
3rd Prize Rs.3500/-
12144 15668 20916 32688 44727
51475 53595 57573 80250 85838
4th Prize Rs.200/-
0269 0370 0733 3847 4098 5138 7116
7684 8886 9285
5th Prize Rs.100/-
0494 3118 3793 3852 4864 6112 6144
6656 9007 9446
6th Prize Rs.50/-
0006 1099 3057 4706 6073 7233 9071
0007 1173 3284 4707 6148 7374 9090
0008 1317 3317 4747 6290 7710 9211
0307 1372 3433 4834 6316 7736 9270
0378 1702 3443 4974 6348 7791 9381
0665 1721 3571 4989 6407 7837 9421
0678 1875 3737 5089 6503 8108 9444
0715 1928 3740 5112 6546 8110 9526
0746 2064 3962 5208 6703 8379 9739
0765 2412 4024 5280 6924 8523 9874
0816 2419 4366 5523 6934 8762
0907 2443 4374 5548 6953 8892
0940 2482 4425 5564 6970 8904
1023 2695 4530 5573 7058 8914
1076 3018 4621 5643 7076 8925

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 777122
2nd Prize Rs.7000/- 72273
3rd Prize Rs.3500/-
04427 16828 18308 36955 38966
42511 70733 80346 93033 97117
4th Prize Rs.200/-
0632 1914 2764 2884 3321 4728 7959
8023 9277 9311
5th Prize Rs.100/-
1533 1597 4701 5338 6431 7038 7913
9201 9365 9807
6th Prize Rs.50/-
0038 1451 2573 4463 5843 8062 9590
0040 1494 2955 4773 5967 8155 9644
0092 1590 3056 4951 6057 8537 9659
0115 1756 3346 4960 6100 8725 9682
0131 1758 3421 5028 6416 8782 9699
0234 1804 3568 5043 6492 8850 9711
0241 1962 3582 5059 6984 8945 9772
0243 2050 3757 5139 7059 8989 9788
0270 2121 3770 5297 7082 9007 9825
0700 2135 3796 5442 7139 9139 9913
0916 2150 3844 5525 7304 9271
0966 2165 3895 5533 7376 9344
1018 2364 4130 5604 7617 9385
1034 2457 4227 5664 7967 9390
1176 2571 4278 5768 8018 9400

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 347673
2nd Prize Rs.7000/- 11216
3rd Prize Rs.3500/-
02331 08645 19043 20061 22614
24838 26282 48007 78996 90097
4th Prize Rs.200/-
0015 0326 0689 2462 3289 3532 3564
4521 6983 8171
5th Prize Rs.100/-
0030 1783 2422 2667 3272 3710 7536
7893 8013 8904
6th Prize Rs.50/-
0084 2195 3799 5223 6943 7721 9146
0143 2362 3812 5292 6955 7832 9181
0214 2580 3966 5350 6970 7837 9194
0268 2704 4052 5453 7126 7909 9353
0401 2741 4148 5513 7128 8026 9401
0604 2770 4229 5687 7131 8390 9559
0696 2832 4239 5936 7252 8403 9580
0858 2984 4240 6020 7262 8418 9675
0950 3107 4390 6028 7310 8527 9702
1061 3144 4499 6080 7431 8545 9832
1729 3249 4563 6212 7467 8661
1751 3383 4599 6294 7471 8794
1860 3406 4667 6313 7505 9046
1884 3486 4870 6476 7534 9085
1983 3651 5076 6712 7619 9129

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 523917
2nd Prize Rs.7000/- 65444
3rd Prize Rs.3500/-
07376 07414 08378 21889 29851
32014 34944 47934 72309 99007
4th Prize Rs.200/-
0724 1207 2822 3205 3921 4662 4812
5274 7049 9378
5th Prize Rs.100/-
0422 3898 4095 4574 6584 6800 8265
8997 9085 9197
6th Prize Rs.50/-
0089 1131 2632 3776 5523 6966 8608
0212 1165 2713 3786 5572 7006 8688
0225 1283 2740 3983 5584 7070 9063
0249 1427 2776 4175 5788 7177 9442
0321 1434 2866 4242 6127 7319 9447
0645 1454 2911 4260 6159 7334 9453
0732 1695 2967 4450 6165 7473 9589
0745 1919 3092 4636 6189 7742 9630
0809 2076 3133 4687 6379 8114 9655
0867 2234 3439 4714 6397 8172 9991
0903 2236 3602 4786 6451 8213
0923 2443 3634 4873 6456 8321
1008 2464 3690 4894 6660 8418
1011 2549 3710 5191 6672 8466
1077 2575 3720 5374 6865 8577

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 846478
2nd Prize Rs.7000/- 62591
3rd Prize Rs.3500/-
07634 17980 26408 37152 39065
41475 79345 80615 95275 97688
4th Prize Rs.200/-
0265 0553 1164 2830 3703 4654 5348
5926 7126 7851
5th Prize Rs.100/-
1577 3007 3408 4203 4468 4811 5870
6366 6722 9513
6th Prize Rs.50/-
0051 2077 3918 5156 6841 8264 9512
0062 2196 3992 5229 6885 8295 9589
0117 2202 3993 5859 7004 8363 9670
0335 2234 4120 5876 7015 8386 9722
0448 2403 4182 5910 7064 8435 9774
0676 2542 4237 6045 7142 8525 9797
1161 2700 4247 6173 7218 8535 9840
1165 3005 4307 6256 7572 9018 9950
1193 3221 4456 6285 7586 9033 9978
1387 3353 4506 6356 7598 9088 9985
1672 3479 4722 6392 7680 9100
1699 3590 4911 6402 7955 9153
1842 3769 4920 6429 8004 9166
1962 3784 4968 6667 8228 9218
2052 3852 5146 6790 8229 9262

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 315834
2nd Prize Rs.7000/- 37509
3rd Prize Rs.3500/-
15387 26375 48370 59188 61128
61922 72675 83415 94209 94685
4th Prize Rs.200/-
2073 2289 2537 4327 4364 5610 8104
8478 9374 9875
5th Prize Rs.100/-
0081 0573 0972 1045 1183 2024 6565
7039 8915 9435
6th Prize Rs.50/-
0220 1275 2566 4169 6345 8134 9500
0245 1389 2734 4609 6624 8139 9551
0251 1446 2768 4710 6897 8326 9609
0365 1534 3009 4799 7134 8450 9653
0614 1580 3153 5183 7231 8621 9721
0628 1612 3209 5251 7256 8659 9764
0638 1739 3279 5304 7473 8736 9778
0738 1745 3603 5617 7574 8745 9874
0804 1924 3647 5938 7678 8835 9900
0833 2016 3654 6008 7751 8838 9945
0944 2274 3713 6113 7822 8856
1048 2297 3798 6131 7865 9212
1065 2478 4031 6211 8010 9349
1129 2509 4088 6227 8045 9412
1143 2533 4163 6315 8089 9476

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 836992
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
14498 14815 25694 36649 47601
58774 69953 71898 82483 93469
4th Prize Rs.200/-
0267 2272 2415 2527 2634 2911 5433
7192 8459 8721
5th Prize Rs.100/-
1291 1364 2048 5678 5755 6800 7907
8451 8646 8827
6th Prize Rs.50/-
0048 1563 3132 4598 5567 7608 9148
0061 1576 3159 4681 5617 7728 9183
0149 1630 3185 4706 5664 7878 9209
0361 1658 3210 4721 5833 7925 9336
0577 2154 3479 4754 5921 7972 9509
0608 2172 3489 4905 6072 8590 9526
0768 2206 3601 4907 6230 8598 9568
0863 2374 3607 4987 6392 8604 9597
0910 2507 3689 5070 6758 8679 9857
1104 2662 3840 5084 6760 8810 9986
1122 2681 3973 5117 6828 8881
1140 2695 4106 5268 6953 8899
1220 2744 4297 5371 7396 8921
1306 2842 4462 5524 7407 9071
1441 2917 4517 5566 7450 9137

## హాలివుడ్‌నటుడు విన్‌డీజిల్‌పై లైంగిక వేధింపులకేసు

**వాషింగ్టన్, డిసెంబరు 22:**హాలివుడ్‌నటుడు విన్‌డీజిల్‌పై లైంగిక ఆరోపణల కేసు నమోదుచేసారు. మాజీ సహాయకురాలుజోనాసన్ ఫిర్యాదుపై పోలీసులు కేసులునమోదుచేసారు. 2010లో ఫాస్ట్‌ఫైవ్ సినిమా చిత్రీకరణ సమయంలో హోటల్ గదిలో ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు లాస్‌ఏంజెల్స్ కోర్టులో కేసునమోదయింది. 2010లో ఫాస్ట్ ఫైవ్ చిత్రీకరణ సమయంలో తన విధుల్లో భాగంగా చిత్ర బృందంతోకలిసి అట్లాంటా వెళ్లానని, హోటల్ గదిలో తన అనుమతి లేకుండా విన్‌డీజిల్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని తెలిపారు. విన్‌డీజిల్ సోదరి సమంతా విన్సెంట్‌కు ఈ విషయం చెప్పినా ఆమె పట్టించుకోలేదన్నారు. తర్వాత కొద్ది గంటల వ్యవధిలోనే తనను ఉద్యోగంనుంచి తొలగించారని వివరించింది. విన్‌డీజిల్‌ప్రవర్తనను ధైర్యంగా వనయతిరేకించినందుకు జోనాసన్ ఉద్యోగం కోల్పోయిందని, ఆతడి వేధింపులను దాచిపెట్టేప్రయత్నాలుజరిగాయని, బలవంతులకు రక్షణ కల్పిస్తే పనిప్రదేశాల్లో లైంగిక వేధింపులు కొనసాగుతూనే ఉంటాయని జోనాసన్ తరపు న్యాయవాది ఆ వ్యాజ్యంలో పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరున్న నటుడికి వ్యతిరేకంగా మాట్లాడితే పరిశ్రమనుంచి వెలివేస్తారనే భయంతోనే ఇంతకాలం మౌనంగా ఉండిపోయిందని అన్నారు. జోనాసన్‌కు సమంతా విన్సెంట్ నడుపుతున్న వన్‌రేస్ సంస్థనుంచే ఉద్యోగం వచ్చింది. విన్‌డీజిల్ సహాయకురాలిగా ఫాస్ట్‌ఫైవ్ టీమ్‌తో అట్లాంటాకు వెళ్లడమే ఆమెకు అప్పగించిన మొదటిపని కాగా హాలివుడ్‌లో 2017 మీటూ ఉద్యమం ప్రారంభం అయినప్పటినుంచి ఎంతోమందిసినీప్రముఖులపై లౌఇంగిక ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటన కూడా అదే కోవకు చెందినదే.

# కరవు పరిస్థితుల్లో లగ్జరీ ప్రయాణాలా?

## కర్ణాటక సిఎం జెట్ ప్రయాణంపై బిజెపి రుసరుసలు

**బెంగళూరు, డిసెంబరు 22:** రాష్ట్రముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక ప్రైవేటు జెట్‌లోప్రయాణిస్తున్నట్లు సోషల్‌మీడియాలో వైరల్ అయిన విడియో ఇపుడు విమర్శలు సృష్టిస్తోంది. ఒకవైపు రాష్ట్రం కరవు పరిస్థితులు ఎదురొనకంటుంటే మరోవైపు సీఎం సిద్ధరామయ్య ఇతర మంత్రులు మాత్రంప్రైవేటు జెట్‌లో విహరిస్తున్నారంటూ ప్రతిపక్ష బిజెపి విరుచుకుపడింది. సంపన్న విలాసవంతమైన జీవన శైలిని కొనసాగిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది.

విడియోలో కర్ణాటక సీఎంతోపాటు మంత్రులు జమీర్ అహ్మద్‌ఖాన్, కృష్ణబైరేగౌడలు ఉన్నారు. రాష్ట్రం మొత్తం తీవ్ర కరవుతో అల్లాడుతోంది. వర్షాభావ పరిస్థితులతో పంటలు కోల్పోయి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. మ రో వైపు అభివృద్ధిపనులు నిలిచిపోయాయి. ఇటువంటిపరిస్థితుల్లో సీఎం రాష్ట్ర మంత్రులు వారి సంపన్న విలాసవంతమైన జీవనశైలిని ప్రదర్శిస్తున్నారు. పైగా కేంద్రంనుంచి కరవు సహాయక నిధుల అభ్యర్థనకోసం కూడా విలాసవంతమైన విమానాలో వెళ్లడం గమనార్హం. మన దురవస్థను అపహాస్యం చేయడమే ఇదని పన్నుచెల్లింపుదారుల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చుచేయడం కాంగ్రెస్‌మంతులకు చాలా సులభమైన జీవనశైలిని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బివై విజయేంద్ర విమర్శించారు.

# నెత్తురోడిన రహదారులు

≫స్థలంలోనే మరణించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడగా వారిని మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కాగా క్షతగాత్రుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా వుందని వైద్యులు తెలిపారు. మరణించిన వారిలో కారులో ప్రయాణిస్తున్న గుంటూరుకు చెందిన నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో మార్కాపురం పట్టణానికి చెందిన షేక్ బాబు, ఆమని, గుడిపాడుకు చెందిన ఎనిబెర అభినయ్‌లు వున్నారు. మరో ఘటనలో హనుమకొండ జిల్లాలో లారీ, కారు ఢీకొన్న ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. ఏటూరు నాగారం ప్రాంతానికి చెందిన మంతెన శంకర్ తన కుటుంబ సభ్యులతో వేములవాడ వెళుతుండగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికలపేట వద్ద ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి వచ్చిన ఇసుక లారీ కారును ఢీకొనడంతో కారులో వున్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. మృతులను మంతెన కాంతయ్య, మంతెన శంకర్, భరత్, మంతెన వందనగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మంతెన రేణుక, భార్గవ్, శ్రీదేవిలను స్థానిక ఆసుపత్రికి తరలించారు.

కాగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతంలో కారు పల్టీ కొట్టిన ఘటనలో ఒక విద్యార్థి మరణించాడు. ఖాజాగూడ వద్ద ఈ ఘటన జరిగింది. ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం ఎర్రగడ్డ తాండకు చెందిన బానోతు శ్రీరాం అతని స్నేహితులు కారులో హైదరాబాద్‌కు వచ్చారు. శుక్రవారం ఉదయం ఖాజాగూడ చెరువుగట్టు వద్ద సూర్యోదయం చూసేందుకు వారు కారులో వస్తుండగా రహదారిపై పిల్లి అడ్డుగా రావడంతో సడన్ బ్రేక్ వేశారు. దీంతో కారు డివైడర్‌ను ఢీకొని పల్టీకొట్టింది. ఈ ఘటనలో శ్రీరాం మరణించగా అతని స్నేహితులు నలుగురు గాయపడ్డారు.

### వారం - వర్జ్యం

తేది : 23-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.7.12, భరణి రా.9.18,
వ.ఉ.7.05-8.39,
దు.ఉ.6.32-7.17
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

### వారాఫలం

**మేషం:** ఆర్థికపరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. మొండి బకాయిలకు గాను గట్టి హామీ లభిస్తుంది.

**వృషభం :** ఉన్నతాధి కారులతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. వాహన యోగ సూచన

**మిథునం :** కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిణమిస్తాయి. కొత్త పెట్టుబడులను పెడతారు.

**కర్కాటకం :** పురాతన పుస్తక సేకరణ చేయడంలో అత్యంత మక్కువను కనబరుస్తారు.

**సింహం :** సంతాన విద్యా విషయాల గురించి వారి యొక్క ఉన్నతిని గురించి దీర్ఘాలోచనలు చేస్తారు.

**కన్య :** ఆర్థిక విషయ వ్యవహారాల పట్ల మెలకువతో వ్యవహరిస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** రాజకీయ నాయకుల తోటి సఖ్యతను పెంచుకునే ప్రయత్నాలను చేస్తారు. నూతన వస్తు కొనుగోలు.

**వృశ్చికం :** వ్యాపార లావాదేవీలు లాభసాటిగా ఉంటాయి. పోటీ పరీక్షలలో పాల్గొనే అవకాశం ఉంది

**ధనుస్సు :** అధిక ధన వ్యయాన్ని గ్రహస్థితి సూచిస్తున్నప్పటికీ చెప్పుకోదగిన ఇబ్బందులు ఏర్పడవు

**మకరం :** గృహంలో వాస్తుపరమైన మార్పులను చేయాలని యోచిస్తారు. నూతన వస్తువుల కొనుగోలు.

**కుంభం :** మీ అంచనాల మేరకు మీరు తీసుకునే నిర్ణయాలు అమలు అవుతున్నట్లుగా భావిస్తారు.

**మీనం :** స్థిరత్వం దిశగా అడుగులను ముందుకు వేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# జెఎన్‌టియు విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి

## పూర్వవిద్యార్థుల సదస్సును ప్రారంభించిన గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), డిసెంబరు 22, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి జెఎన్‌టియూ యూనివర్సిటీలో శుక్రవారం పూర్వ విద్యార్థుల సదస్సును తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ఎంతో చొరవతీసుకుని దేశ విదేశాల్లో ఉన్న జెఎన్‌టియూ పూర్వ విద్యార్థుల సమాచారం సేకరించి సదస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సదస్సులు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమన్నారు. జెఎన్‌టియూ విద్యార్థులు అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జెఎన్‌టియూ వైస్‌చాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి మాట్లాడుతూ చాలా కాలంగా అల్యూమిని అసలు మనుగడలో లేదని, తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఓ డైరెక్టర్‌ని నియమించి దేశ, విదేశాల్లో ఉన్న విద్యార్థుల సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. జెఎన్‌టియూలో చదివిన వారిలో ఐఎఎస్, ఐపిఎస్‌లతోపాటు ప్రభుత్వ సలహాదారులు ఉన్నారని పేర్కొన్నారు. అమెరికా, కెనడా, లండన్ తదితర దేశాల్లో ఉన్నత పదవులు పొంది ఉన్నారని వైస్ చాన్స్‌లర్ అన్నారు. ఒకే వేదిక పై రెండు రోజుల పాటు అందరూ కలవడం సంతోషంగా ఉందన్నారు. చాలా మంది పూర్వ విద్యార్థులు జెఎన్‌టియూ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, ఓ వ్యాపారి అయితే రూ. కోటి రూపాయల విరాళం ఇవ్వగా, మరొకరు హాస్టల్ నిర్మాణం కోసం 60లక్షల రూపాయలను ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ మంజూరు హుస్సేన్‌తోపాటు రెక్టర్ గోవర్ధన్, అల్యూమినీ డైరెక్టర్ డాక్టర్ సురేష్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను లిబర్టీ అసోసియేషన్ సహకారంతో ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రసన్నల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో సుమారు 125 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.



జెఎన్‌టియు పూర్వ విద్యార్థుల సదస్సును ప్రారంభించిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

# టిపిసిసి విస్తృత కార్యవర్గ సమావేశం రేపటికి వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ విస్తృత కార్యవర్గ సమావేశం ఆదివారానికి వాయిదా పడింది. ఆదివారం ఉదయం పదిన్నరకు ఇందిరాభవన్‌లో జరనున్న విస్తృతస్థాయి సమా వేశంలో పిఎసి సభ్యులు, డిసిసి అధ్యక్షులు టిపిసిసి సీనియర్ ఉపాధ్య క్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొంటారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఆదివారం 12:30కు సమితిబ్లాక్, పార్టీ మండల అధ్యక్షుల, అనుబంధసంఘాల అధ్యక్షుల సమావేశం ఉందని ఆయన తెలిపారు. ప్రకాశం హాల్‌లో మండల, సమితి బ్లాక్ సంఘాలు అనుబంధ అసంఘాల అధ్యక్షుల సమావేశంజరుగుతుంది. ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్‌రావ్‌ఠాక్రే కూడా ఇందులో పాల్గొంటారని మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. అనివార్య కారణాలవల్ల శనివారం జరుగాల్సిన సమావేశం ఆదివారానికి వాయిదా వేశారని అందరు గమనించాలన్నారు.

# ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ బెయిల్ పిటిషన్ తిరస్కృతి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ ఎంపి సంజయ్ సింగ్‌కు మళ్లీ చుక్కెదుర య్యింది. ఈ కేసులో మనీలాండరింగ్ కోణంలో సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు అక్టోబర్ నాలుగవ తేదీన అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహార్ జై ల్లో రిమాండ్ ఖైదీగా వున్నారు. తనకు బెయిల్ ఇవ్వాలని గతంలో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఇదే పిటిషన్‌ను సంజయ్ సింగ్ మరోమారు దాఖలు చేయగా దీనిపై శుక్రవారం నాడు విచారించిన కోర్టు మళ్లీ డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా సంజయ్ సింగ్ తరపు న్యాయవాదులు, ఈడీ తరపు న్యాయవాదుల మధ్య గంటన్నరపాటు వాదోపవాదాలు జరిగాయి.

# చంద్రబాబును అపఖ్యాతి చేసేలా 'వ్యూహం'

## ఆ సినిమా విడుదలను ఆపండి
## సెన్సార్ సర్టిఫికెట్ రద్దు చేయండి
## హైకోర్టులో నారా లోకేష్ పిటిషన్

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అపఖ్యాతి చేసేందుకు ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన వ్యూహం చిత్రం విడుదల కాకుండా నిలుపుదల చేయాలని తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలైంది. తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. తన పిటిషన్‌లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ రీజినల్ ఆఫీసర్, రామదూత క్రియేషన్స్, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఈ నెల 26 న విడుదల కానున్న ఈ చిత్రానికి మంజూరు చేసిన సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని తన పిటిషన్‌లో లోకేష్ అభ్యర్థించారు. ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటే తనకు అభిమానమని, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ అంటే తనకు పడదని దర్శకుడు అనేకసార్లు చెప్పారని, ఈ చిత్రంలో చంద్రబాబును అపఖ్యాతి చేసేవిధంగా సన్నివేశాలు ఉండే అవకాశం ఉందని అందువల్ల సెన్సార్ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ సినిమా విడుదలను నిలిపి వేయాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ఈ నెల 26 న విచారణకు వచ్చే అవకాశం ఉంది.


**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 113 of 2023**

HDFC Bank Ltd., ...Applicant
AND
M/s. R K Golden Transport & Others ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **M/s. R K Golden Transport**, Rep By its authorised signatory R/o. 1-105/0, Diwakar Gareage, Bachupally, X Road Bachupally, Backside Ganesh Leela, Bharat Petrol Pump, Hyderabad, Telangana - 500090.
2. **Mohd Abdul Riyaz**, S/o. Mr. Mohd Abdul Wahab, Occ: Business, Age: 37 Yrs, R/o. 1-105/10, Diwakar Gareage, Bachupally, X Road Bachupally, Backside Ganesh Leela, Bharat Petrol Pump, Hyderabad, Telangana - 5000090. **Also at:** H. No. 8-4-369/694/B, Site-III, Borabanda, Hyderabad.
3. **Shireen Begum**, S/o. Chand Shaik, Occ: Business, Age: 31 Yrs, R/o. 1-105/10, Diwakar, Gareage, Bachupally, X Road Bachupally, Backside Ganesh Leela, Bharat Petrol Pump, Hyderabad, Telangana - 500090. **4. Also at:** H. No. 8-4-369/694/B, Site-III, Borabanda, Hyderabad.

Please take the summons in the above **O. A. No. 113/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 25,43,764.88/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha" Telugu Daily** and posted the matter in **25-01-2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **25.01.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of 13th December 2023.
(By order of the Tribunal)
**Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**



**FORM NO. 14**
**[See Regulation 33(2)]**
By Regd. A/D, Dasti failing which by Publication
**OFFICE OF THE RECOVERY OFFICER-I/II DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**
1st Floor, Triveni Complex, Abids, Hydeabad 500 001

**DEMAND NOTICE**
**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

**RC/126/2020** **16-12-2023**
**HDFC Bank Ltd**
**Versus**
**Ms. Sapthagiri Enterprises and others**

To
**(CD 1) Ms. Sapthagiri Enterprises,** No. 3-5167/A, 1st Floor, Opp. Shanthi Theatre, Narayanaguda, Hyderabad.
**(CD 2) Mr. Tyrala Venkatesh,** S/o. Tyrala Narasingh Rao, Occ: Business, R/o. H. No. 3-5-109, Flat No. 101, Surechi Complex, Near Shalimar Theatre, Ramkote Road, Narayanaguda, Hyderabad-500029, Telangana.
**(CD 3) Mr. Tyrala Narasingh Rao,** S/o. Nagabhushanam, Occ: Business, R/o. H. No. 3-5-109, Flat No. 101, Surechi Complex, Near Shalimar Theatre, Ramkote Road, Narayanaguda, Hyderabad - 500029, Telangana.
**(CD 4) Mrs. Tyrala Ramadevi,** W/o. Mr. Narasingh Rao, Occ: Business, R/o. H. No. 3-5-109, Flat No. 101, Surechi Complex, Near Shalimar Theatre, Ramkote Road, Narayanaguda, Hyderabad - 500029, Telangana.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)** in **OA/447/2021** an amount of **Rs.33,75,477.15/- (Rupees Thirty Three Lakhs Seventy Five Thusands Four Hundred Seventy Seven and Paise Fifteen Only)** along with pendentellite and future interest @ 10.5% simple interest Yearly w.e.f. **09-09-2021** till realization and costs of **Rs. 76,000 (Rupees Seventy Six Thousands Only)** has become due against you (Jointly and severally/Fully/ Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **19/01/2024 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **16-12-2023.**
**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)**


# 14 నెలల చిన్నారికి కొవిడ్ పాజిటివ్

- 62 యేళ్ల మహిళలకు జెఎన్1పై నిర్ధారణ కోసం పుణేకు శాంపిల్స్
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొవిడ్ చికిత్సలకు ఏర్పాట్లు
- కొవిడ్ కేసులపై వైద్యాధికారులతో మంత్రి దామోదర సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొవిడ్-19 పాజిటివ్ కేసులు పెరుగుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ పిల్లల ఆసుపత్రిలో ఇద్దరికి కొవిడ్-19 పాజిటివ్ లక్షణాలున్నట్లు గుర్తించారు. అందులో ఒకరు 14 నెలల బాబు ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఈ నెల 18న జ్వరం, దగ్గుతో ఆసుపత్రిలో చేరగా న్యూమోనిగా గుర్తించినట్టు వైద్యులు తెలిపారు. న్యూమోనియా ఉన్న నేపథ్యంలో చిన్నారులకు కొవిడ్ పరీక్షలను నిర్వహించగా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్టు తెలిపారు. అయితే వారికి ప్రత్యేకంగా చికిత్సను అందించడానికి న్యూమోనియో వార్డును కేటాయించినట్టు వైద్యులు స్పష్టం చేశారు. న్యూమోనియోతో చికిత్స పొందుతున్న చిన్నారులందరికీ కొవిడ్-19 పరీక్షలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు చెందిన 62 సంవత్సరాల మహిళకు కొవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో.. ఆ మహిళకు కొత్త వేరియంట్ అయిన జెఎన్-1 నిర్ధారణ కోసం శాంపిల్స్‌ను పూణేకు పంపించినట్టు ఎంజీఎం ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

**జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యాధికారులు..**

కొవిడ్-19 కొత్త వేరియంట్ జేఎన్-1 తో తీవ్రత అందగా ఉండదని వైద్యాధికారులు చెబుతున్నారు. అయితే ప్రజలు తప్పకుండా కొవిడ్ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. నీలోఫర్‌లో కొవిడ్ కేసులకు చికిత్స అందించడానికి ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్టు వైద్యులు తెలిపారు. అలాగే కొవిడ్-19కు నోడల్ ఆసుపత్రిగా ఉన్న గాంధీలో ప్రత్యేకంగా వార్డును ఏర్పాటు చేయడమే కాకుండా పరీక్షలను సైతం నిర్వహిస్తున్నట్టు వైద్యులు చెబుతున్నారు. అలాగే ఫీవర్ ఆసుపత్రిలో సైతం ఇప్పటికే కొవిడ్ నిర్ధారణ పరీక్షలకు శాంపిల్స్‌ను సేకరిస్తున్నారు. వారికి చికిత్స అందించడానికి ప్రత్యేక వార్డుతో ఏర్పాట్లు చేశారు. అలాగే హైదరబాద్‌లోని చెస్ట్ ఆసుపత్రిలో సైతం కొవిడ్ చికిత్సకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**కేసులపై సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహా**

కొవిడ్ కేసులు పెరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహా సమీక్ష నిర్వహించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొవిడ్ పరీక్షలకు సంబంధించి టెస్టింగ్ కిట్స్‌ను జిల్లాల్లో అందుబాటులో ఉంచేలా చూడాలని. చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎక్కడా కూడా ఎటువంటి సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. చికిత్సల కోసం ఆక్సిజన్ సిలిండర్లను కూడా అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. కానీ ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# బిగ్‌బాస్ సీజన్ - 7 విన్నర్ పల్లవి ప్రశాంత్‌కు బెయిల్ మంజూరు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** బస్సులపై దాడి, రాకపోకలకు ఇబ్బందులు కల్పించారనే ఆరోపణలపై అరెస్టయిన బిగ్‌బాస్ సీజన్ - 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ అలియాస్ రైతుబిడ్డకు నాంపల్లి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.15 వేలు జరిమానా, ఇద్దరి పూచికత్తు ఇవ్వాలని కోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారి చేసింది. బిగ్‌బాస్ గ్రాండ్ ఫినాలే రోజు విన్నర్‌గా ప్రశాంత్‌ను ప్రకటించిన సందర్భంగా బంజారాహిల్స్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్, జూబ్లీ హిల్స్ వద్ద రోడ్డుపై ప్రశాంత్ ఆయన స్నేహితులు అనుమతిలేకుండా ర్యాలీ నిర్వహించడంతో పాటు పోలీసు వాహనంతో పాటు బస్సులను ధ్వంసం చేశారన్న ఆరోపణలపై జూబ్లీహిల్స్ పోలీసులు పల్లవి ప్రశాంత్‌తో పాటు ఆయన సోదరుడు మనోహర్, స్నేహితుడు వినయ్‌పై కేసు నమోదు చేశారు. ప్రశాంత్ తదితరులపై ఐపిసి సెక్షన్ 147, 148, 290, 353,427, రెడ్ విత్ 1409 సెక్షన్ 3 పిడిపిపి చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రశాంత్ ఎ1గా, ఆయన సోదరుడు మనోహర్ ఎ2 గా ఉన్నారు. రన్నరప్‌గా ఉన్న అమర్‌దీప్ వాహనంపై దాడి చేశారని అభియోగం నమోదైంది.

# కాంగ్రెస్ పార్టీకి కౌంటర్.. బిఆర్ఎస్ స్వేదపత్రం

## నేడు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆర్థిక, విద్యుత్ శాఖపై శ్వేతపత్రాలను విడుదల చేసింది. ఆయా శ్వేతపత్రాలు ఆయా శాఖల ఆర్థిక పరిస్థితి గురించి వివరణే తప్ప...ఎవరికీ వ్యతిరేకంగా వాటిని ప్రవేశపెట్టలేదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలో తేల్చి చెప్పారు. అయితే ఈ రెండు శ్వేత పత్రాలు తప్పులు తడకగా ఉన్నాయని, అవాస్తవాలతో తెలంగాణ ఇమేజ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం డామేజ్ చేస్తున్నదంటూ బిఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గత ప్రభుత్వాన్ని బదన్నాం చేస్తున్న క్రమంలో తెలంగాణకే మచ్చ తెస్తున్నారంటూ సభలోనే కెటిఆర్, హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి ఆరోపణలు చేశారు. శ్వేతపత్రాలలోని అంశాలపై హౌజ్ కమిటీని వేయాలని, లేదంటూ న్యాయ విచారణ డిమాండ్‌ను సైతం సభ ముందుంచారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. పదేళ్ల పాలనపై స్వేద పత్రం పేరుతో శనివారం పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది. దీనికి వేదికగా తెలంగాణ భవన్‌ను చేసుకుంది. ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ శనివారం ఉదయం 11 గంటలకు ఇస్తామని మాజీ మంత్రి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. అలాగే స్వేద పత్రం ప్రాముఖ్యతను తెలిపేలా ట్వీట్ కూడా ఆయన చేశారు.

# నేరాలు పెరిగాయి.. పట్టివేతలూ అధికమే

## సిఫార్సులతో పోస్టింగులు ఇచ్చేది లేదు
## రాజకీయాలకు అతీతంగా సమర్థులకే పోస్టింగ్
## ఈ యేడాది అన్ని పండగలు, వేడుకలు, ఎన్నికలు
## అంతా ప్రశాంతం: సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** జంట నగరాలలో 2023లో రెండు శాత నేరాలు పెరిగాయని, హత్యలు, అత్యాచారాలు, సైబర్ నేరాలు కూడా పెరిగాయ ని కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో కీలక కేసుల్లో నేరగాళ్ల పట్టివేత, శిక్షల శాతం కూడా గణనీయంగా పెరిగిందని ఆయన వెల్లడించారు. సి టీ పోలీసు విభాగంలో సిఫార్సులతో పోస్టింగులు ఇచ్చేది లేదని, రాజకీయాలకు అతీతంగా సమర్థులకే పోస్టింగులు వుంటాయని ఆయన స్పష్టం చేశారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్‌లో శుక్రవారం నాడు సిటీ పోలీసు విభాగం 2023 వార్షిక నివేదికను కమిషనర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ పోలీసు విభాగంలో కొన్ని రకాల నేరాలు కొంతమేర పెరిగిన మాట వాస్తవమని తెలిపారు. 2022తో పోలిస్తే 2023లో రెండు శాతం నేరాలు పెరిగాయని ఆయన తె లిపారు. దోపిడీలు తొమ్మిది శాతం, మహిళలపై నేరాలు 12 శాతం, అత్యాచారాలు 19 శాతం పెరిగాయని, సైబర్ నేరాలు 11 శాతం పెరిగాయని కమిషనర్ తెలిపారు . సైబర్ నేరాలు పెరగడానికి అనేక కారణాలు వున్నాయని, ఇందులో ప్రజలు మరింత చైతన్యం కావాలని, లేనిదానికి ఆశపడవద్దని ఆయన కోరారు. సైబర్ నేరాలలో దోపిడికి గురయ్యే సొమ్మును రాబట్టడం అంత సులభం కాదని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒకచోట వుండి ఇక్కడ నేరాలకు పాల్పడు తున్నందున అనేకసార్లు వారిని పట్టుకోవడం కూడా కష్టమవుతుందని ఆయన తెలిపారు. ఈ నేరాల నివారణకు ప్రజలు చైతన్యం కావడంతో పాటు పోలీసుల సూచనలను పాటించడం మంచిదని ఆయన తెలిపారు. సైబర్ నేరాల కట్టడికి సైబర్ సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని మరింత పటిష్టం చేశామని, ఈ క్రమంలోనే అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. సిటీలో ఆస్తుల చోరీల కేసులు కూడా పెరిగాయని, దీంతో పాటు వీటి రికవరీ (జప్తు చేయడం) కూడా పెరిగిందని కమిషనర్ తెలిపారు. సిటీలో నేరాల పెరుగుదలతో పాటు నేరగాళ్ల పట్టివేత చాలావరకు పెరిగిందని, వీరికి శిక్షలు పడడం కూడా గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 20 శాతం పెరిగిందని, ఇది ఒక రికార్డని ఆయన తెలిపారు. పోలీసుల సమిష్టి కృషికి ఇది ఒక నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ ఏడాది సిటీ పోలీసు విభాగం అనేక అంశాలలో మంచి పురోగతిని సాధించిందని కమిషనర్ వెల్లడించారు. అన్ని పండగలు, వేడుకలతో పాటు ఉత్సవాలు ఎలాంటి ఆ టంకాలు లేకుండా సాఫీగా నిర్వహించడంలో పోలీసులు విజయం సాధించారని ఆయన తెలిపారు. ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సైతం జంట నగరాలలో ప్ర శాంతంగా ముగిశాయని ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరంగా కూడా సిటీ పోలీసు విభాగానికి మెరుగ్గానే సాగిందని ఆయన అన్నారు.



సిటీ పోలీసు విభాగం 2023 యేడాదికి సంబంధించిన వార్షిక నివేదికను విడుదల చేస్తున్న సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితర అధికారులు

మాదకద్రవ్యాల విషయం లో సిటీ పోలీసు విభాగం మంచి ఫలితాలను సాధించిందని, కొత్తగా రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన నార్కోటిక్ బ్యూరోతో సమన్వయంగా వుంటూ అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేయడంతో పాటు పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను జప్తు చే శామని శ్రీనివాస రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా చూడాలన్న సర్కారు స ంకల్పా న్ని నెరవేర్చేందుకు సిటీ పోలీసు విభాగం తమ వం తు కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మారుస్తామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో మాదకద్రవ్యాలు అమ్మేవారు ఎంతటి వారైనా ఊచలు లెక్కపెట్ట వలసిందేనని ఆయన హెచ్చరించారు.

**రాజకీయాలకు అతీతంగా సమర్థులకే పోస్టింగ్**

సిటీ పోలీసు విభాగంలో సిఫార్సులతో పోస్టింగ్ ఇచ్చే విషయమై ఆయన మాట్లాడుతూ ఇలాంటివి వుండవని స్పష్టం చేశారు. ఎవరైనా అధికారులు తన వద్దకు సిఫారు ్సలతో వస్తే కఠినంగా వ్యవహరిస్తానని ఆయన హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా సమర్థులకే పోస్టింగులు వుంటాయని ఆయన వెల్లడించారు. సిఫార్సుల వల్ల పోస్టింగులకు కాలం చెల్లిందని, ప్రస్తుతం పారదర్శకంగా పోస్టింగులు వుండడంతో పాటు సమర్థులకు కచ్చితంగా స్థానం వుంటుందని ఆయన వెల్లడించారు. సిటీ పోలీ సు విభాగంలో అక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్‌లోనే కాకుండా బషీర్‌బాగ్‌లో కూడా తాను వారంలో రెండు రోజులు విధులు నిర్వహిస్తానని శ్రీనివాస రెడ్డి తెలిపారు. పాతబస్తీలోని పురానిహవేలిలో గల కమిషనర్ కార్యాలయానికి మరమ్మత్తులు చేస్తున్నారని, ఇవి పూర్తయ్యాక వారంలో ఒకసారి అక్కడ కూడా విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. సిటీ పోలీసు విభాగాన్ని ఈ ఏడాది భారీగా పునర్ వ్యవస్థీకరించారని ఆయన తెలిపారు.

**నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి**

ఈ ఏడాది 31వ తేదీ రాత్రి సమయంలో జంట నగరాలలో నిర్వహించే నూతన సంవత్సర వేడుకలు అన్ని వర్గాల వారు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎక్కడా అతి చేయరాదని కమిషనర్ కోరారు. అర్ధరాత్రి ఒంటి గంటకు అన్నిచోట్ల వేడుకలు ముగించాలని, ఇందుకోసం అరగంట ముందు నుంచే నిర్వాహకులు సన్నాహాలు చే యాలని ఆయన సూచించారు. ఆయా ప్రాంతాల పోలీసులు 15 నిమిషాల ముం దే వేడుకలు జరిగేచోట వుండి అంతా సాఫీగా ముగిసేలా సహకరిస్తారని ఆయన తె లిపారు. వేడుకల్లో ఎక్కడా డ్రగ్స్ వుండరాదని, ఒకవేళ వుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ విషయంలో నిర్వాహకుల కచ్చితంగా వ్యవహరిం చకుంటే వారిపైనా చర్యలు వుంటాయని ఆయన హెచ్చరించారు.


आईआरईएल (इंडिया) लिमिटेड IREL (ఇండియా) లిమిటెడ్
(పూర్వపు ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్)
(भारत सरकार का उपक्रम)
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CIN : U15100MH1950GOI008187 Website : www.irel.co.in
ISO 9001: 2015, ISO 14001: 2015 & ISO 45001 : 2018 Company
Azadi Ka Amrit Mahotsav

Ref: ADVT.NO.23-24/11 **టెండర్ ప్రకటన** తేది: 23.12.2023

IREL, OSCOM ఈ క్రింద పేర్కొన్న ఐటమ్‌లు/పని వివరణల కొరకు ప్రతిపాదనలకు అభ్యర్థన ఆహ్వానిస్తోంది.

| బిడ్ సం. | పని/ఐటమ్ వివరణ |
|---|---|
| GEM/2023/B/4336002 | OSCOM, MRSS వద్ద 132/11KV సబ్ స్టేషన్ ఆపరేషన్ మరియు నిర్వహణ |
| GEM/2023/B/4347682 | OSCOM వద్ద అద్దె ప్రాతిపదికన వాహనాలు |
| GEM/2023/B/4348647 | కాస్టిక్ సోడా లై యొక్క సరఫరా |
| 2023_IREL_178614_1 | బిడ్ దాఖలు కొరకు, బేస్ లైన్ సర్వే చేపట్టడానికి, CSR పథకాలను అమలు చేయడానికి మరియు విలువ మదింపు ప్రభావ అధ్యయనం నిర్వహించడానికి NGOల యొక్క జాబితా చేర్చుకు EOI |

టెండర్ డాక్యుమెంట్‌ను, బిడ్డర్ http://irel.co.in, http://gem.gov.in లేదా https://eprocure.gov.in/eprocure/app. నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పై టెండర్‌లకు ఏవైనా సవరణ/విస్తరణ పై వెబ్‌సైట్‌లో మాత్రమే ఉంచబడును.
CBC 48129/12/0045/2324 సం/- GM & HEAD, MMD, OSCOM



**The Singareni Collieries Company Limited**
**(A Government Company)**
**Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.**
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

**NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s)**

**E0323O0276-** Procurement of Dental Equipment with 2 years warranty and 3 years CMC for use at various SCCL Hospitals - 27.12.2023 - 17:00 Hrs.

**E0823O0277-** Procurement of Coal tub tops for 56.25 and 67.5 cft coal tubs under Rate Contract for a period of 2 years - 28.12.2023 - 17:00 Hrs.

**E1423O0247 -** Loading, Transportation and Delivering of Bottom Ash from STPP Dykes and Transportation and Delivering of Bottom Ash from STPP Hydrobins to stowing bunkers of GDK-1 and 3 incline and GDK-2 and 2A incline for a period of two years- 02.01.2024 - 15:00 Hrs.

**E0723O0281-** Procurement of Vehicle 16.20 T Capacity for use at Mine Rescue Service Points- 02.01.2024 - 17:00 Hrs.

**E1423O0261-** Transportation of Coal from Koyagudem OCP to CHP, Yellandu area on weight basis for a period of 2 years - 03.01.2024 - 15:00 Hrs.

**E1523O0287 -** Procurement of 5.4MM thick 139.7MM and 5.4MM thick 159MM OD HFIW MS Pipes on TRIAL ORDER BASIS - 03.01.2024 - 17:00 Hrs. **GM (MP)**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**CRP/CVL/COR/TN-65/2023-24, Dt. 14.12.2023-** Construction of Dining Hall shed, Trough, Stage, Dias, Kitchen shed etc., at CER Club, Ganeshpuram area, Kothagudem Corporate, Bhadradri Kothagudem District, Telangana State. ("Invited under earmarked works - Contractors belonging to ST community only are eligible") - (2nd Call). Rs.52,55,811/- - 29.12.2023 - 04.30 P.M.

**CRP/CVL/STPP/TN-66/2023-24, Dt: 14.12.2023 -** Construction of CC platform for further parking yard of Flyash vehicles and RCC drains and Rest Hall with toilets at entrance near Material gate for Ash transportation vehicle drivers, helpers at STPP, Jaipur, Mancherial Dist., Telangana State. Rs. 2,85,98,538/- - 29.12.2023-04.30 P.M.

**CRP/CVL/MNG/TN-67/2023-24 Dt: 15.12.2023 -** Construction of compound wall with pre-stressed pre cast concrete posts and panels around Site office and Base work shop at PK OC-II expansion project in Manuguru Area, Bhadradri Kothagudem District, Telangana State - 02.01.2024 - 04.30 P.M.

**CRP/CVL/RG-III/TN-68/2023-24, Dt: 20.12.2023 -** Construction of foundation beds for UG5 and gate belts in underground of Adriyala Longwall Project, Adriyala Projects Area, Godavarikhani, Peddapalli Dist., Telangana State - 05.01.2024 - 04.30 P.M. **GM (Civil)**

**RG2/CVL/ET-76/2023-24 -** Replacement of damaged AC sheet roofing with pre-painted GI sheets for fabrication & Long-wall sheds at Area Workshop, RG-II area, Godavarikhani, Dist. Peddapalli, Telangana State. Rs. 36,39,695/- - 30.12.2023-04.30 P.M. **Dy.GM(Civil)-RG-II**

**PR/2023-24/ADVT/MP/CVL/RGII/68**
**DIPR.No. 8909-PP/CL/Advt/1/2023-24. Dt: 22.12.2023**



RELIANCE Asset Reconstruction
**రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
11వ అంతస్తు, ఉత్తరం వైపు R -టెక్ పార్క్, వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్, హైవే, గోరేగావ్ (తూర్పు) ముంబై-400063
**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) నిబంధన 8(1) చూడండి**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ మరియు చట్టం క్రింద రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి 31వ మార్చి, 2023 తేదీ ఒప్పందం ప్రకారం RARC 081 ట్రస్ట్ యొక్క ట్రస్టీ సామర్థ్యంతో వ్యవహరిస్తూ దిగువ సంతకందారు, రుణగ్రహీత మరియు హామీదారులకు సదరు నోటీస్ అందిన తేదీనుండి 60 రోజులలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ 30-మే-2023 తేదీన డిమాండ్ నోటీస్ జారీ చేసినారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత మరియు హామీదారులు విఫలమైనందున, సదరు చట్టం యొక్క నిబంధన8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద 19.12.2023 సదరు చర్య ప్రకారం అతనిపై సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొని వివరింపబడిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకొన్నారు. మరియు రుణగ్రహీతకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీస్ జారీ చేశారు.

రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రత్యేకంగాను, మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. మరియు సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలైనా ఆ మొత్తానికి అటుపై తదుపరి వడ్డీతో రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఛార్జికిలోబడి ఉండును. ఆస్తులు విడిపించుకోవడానికి లభించు సమయం విషయమై చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురాబడినది.

| రుణగ్రహీతలు/హామీదారులు | తనఖా పెట్టిన ఆస్తుల వివరణ | 1. స్వాధీనతా తేది 2. డిమాండ్ నోటీసు తేది 3. బకాయి మొత్తం రూ.లలో |
|---|---|---|
| ఋణగ్రహీత/సహ ఋణగ్రహీతల పేరు మరియు వారి చిరునామాలు : కె.సునీల్ కుమార్ - నివాసం 12-5-34, దివ్య ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నం.510 విజయపురి, తార్నాకా, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500017. అక్కలి కరుణాకర్‌రెడ్డి, శ్రీమతి అక్కలి శృతి- నివాసం 3-27, శేరిగూడ, ఇబ్రహీంపట్నం, రాగన్నగూడ X రోడ్స్ రంగారెడ్డి తెలంగాణ-501510. శ్రీ వెంకటసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ - సర్వే నం. 1166, 1171, 1172, శేరిగూడ, ఇబ్రహీంపట్నం, తెలంగాణ-501510. ఋణ అకౌంట్ నం.: 101139000001. మంజూరైన ఋణ మొత్తం: 3,22,43,866/- (మూడు కోట్ల ఇరవై రెండు లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల మరియు అరవై ఆరు మాత్రమే) | రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, శేరిగూడ గ్రామం యొక్క గ్రామ పంచాయత్ క్రింద ఖల్సా ఇబ్రహీంపట్నం గ్రామం వద్ద వున్న సర్వే నం॥లు 1166, 1171, 1166, 1171, 1172, 1171, 1172/ꟸA, 1172, 1166, 1171, 1171/ꟸF, 1172/ꟸA, 1171/ꟸE, 1171/ꟸRU, 1171 & 1172 లోని ఎక.5 17 గుంటల విస్తీర్ణం మెట్ట భూములు కవర్ అయిన అది మొత్తం అంతా. సరిహద్దులు ఈ విధంగా :- ఉత్తరం : బగాయత్ ఇబ్రహీంపట్నం గ్రామం యొక్క సర్వే నం. 223లోని భూమి. దక్షిణం : ఖల్సా ఇబ్రహీంపట్నం యొక్క సర్వే నం.1146లోని భూమి. తూర్పు : ఖల్సా ఇబ్రహీంపట్నం యొక్క సర్వే నం.లు 1166, 1171, మరియు 1172 భాగాలులోని భూమి. పడమర : ఖల్సా ఇబ్రహీంపట్నం గ్రామం యొక్క సర్వే నం. 1146 మరియు బగాయత్ ఇబ్రహీంపట్నం గ్రామం యొక్క సర్వే నం.224లోని భూమి తనఖాదారుని పేరు: శ్రీ వెంకటసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ. | 1. 19.12.2023 2. 30.05.2023 3. రూ.2,93,25,561/- (రూపాయలు రెండు కోట్ల తొంభై మూడు లక్షల ఇరవై అయిదు వేల అయిదు వందల మరియు అరవై ఒకటి మాత్రమే) 29.05.2023 నాటికి బకాయి మరియు చెల్లింపవలసినది మరియు 30.05.2023 నుండి పూర్తి చెల్లింపు వరకు వర్తించే వడ్డీతో సహా. |

ప్రదేశం : రంగారెడ్డి, తెలంగాణ సం/- అధీకృత అధికారి
తేదీ : 23.12.2023 రిలయెన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

వార్త


ఉపయోగపడని శాంతి కంటే, ఉపయోగకరమైన సంఘర్షణ మేలు.

-గోర్కీ

# అప్రమత్తతే పరమౌషధం!


జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. నేటికీ దేశానికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా కనుచూపు మేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు పెట్టేఖర్చుల్లో దాదాపు డెబ్బైశాతంపైగా మందుల కొనుగోళ్లకే వ్యయం చేస్తున్నారు. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవీ జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకు పైగా మందులు నమోదు అవుతుంటే అంతకురెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోట్లుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఇలా నకిలీ మందులు వాడడం వల్ల ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. నాసిరకం మందులు వాడటంతో గతంలో ముంబయిలో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంగా పేర్కొన్నారు. కానీ ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనను పాలకులు పట్టించుకున్నట్టు కన్పించదు. నకిలీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా, ఉపయోగించిన మందులు కారణమా అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దానితో రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నాడు. అసలు వైద్య,ఆరోగ్య విషయంలో నిర్దిష్ట ప్రణాళిక ముందుచూపులేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. మొన్న మూడేళ్ల క్రితం కరోనా వ్యాధి విజృంభణ సమయంలో మనదేశంలో వైద్యవ్యవస్థ డొల్లతనం స్పష్టంగా బయటపడింది. మందుల సంగతి దేవుడెరుగు. కనీస మౌలికవసతులు లేక ప్రాణవాయువు అందక, ఎందరో అసువులు బాశారు. ఆ సమయంలో కూడా నకిలీ మందుల విజృంభణ అదుపు లేకుండా పెరిగిపోయింది. ముఖ్యంగా భారత్‌లో ఐదులక్షల మందికిపైగా ప్రాణాలను పొట్టనపెట్టుకున్నది. డెల్టావైరస్ విరుచుకు పడినప్పుడు పడకలు, ఆక్సిజన్ సిలిండర్ల కొరతతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ మూడేళ్లల్లో కూడా నకిలీ మందులు వీరవిహారం చేశాయి. ఇప్పుడు మళ్లీమరో కొత్తరూపం జెఎన్-1 రకం వైరస్ వెలుగుచూడడంతో కేంద్రం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ఇది అంత ప్రమాదకరం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ అభిప్రాయపడుతున్నా రానురాను వ్యాధి విస్తరిస్తుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ వైరస్ విషయంలో ఏమాత్రం జాగ్రత్తలు తీసుకోకపోయినా పరిస్థితులు చేయి దాటిపోయే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. మరొక పక్క డెంగ్యూ, మలేరియా, జ్వరాలు మానవాళిపై పంజా విసురు తున్నాయి. డెంగ్యూ ద్వారానే యేటా ప్రపంచ వ్యాప్తంగా నలభైకోట్లమంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేలమంది అసువులు కోల్పోతున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. ఈ యేడాది కూడా దాదాపు లక్ష కేసులకు పైగా నమోదయ్యాయి. వంద మందికిపైగా మరణించినట్లు చెప్తున్నా అది, కార లెక్కలకు అందని ప్రాణాలెన్నో ఉండవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఇక వైద్యం విషయంలో కూడా ఒక స్పష్టత లేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక వ్యాధితోపాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్టుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరని చెప్పొచ్చు. ఇక దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగు వర్గాల కుటుంబాలకు వైద్యం అందుబాటులో లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో చెలామణి అవుతూ తోచిన మందులు ఇచ్చే వారు తక్కువ సంఖ్యలో లేరు. అర్హతలేని వైద్యుడు చేసే ఇలాంటి చికిత్సలతో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. పరిస్థితి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులను ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి. అంతేకాదు ప్రజారోగ్యాన్ని కాపాడే బాధ్యత ప్రభుత్వం మీదనే వదలకుండా వ్యాధులు సోకకుండా డాక్టర్ల సలహాను పాటించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉంది. సోకిన తర్వాత చికిత్సకు పరుగులిడేకంటే అసలు ఆ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలు పాటించాలి.

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

మేధ పెరిగే కొద్దీ ప్రతి మనిషిలోని ప్రత్యేకతను గుర్తిస్తాం. సగటు మనుషులకు మనుషులంతా ఒక్కటిగానే కన్పిస్తారు.



బ్లెస్ పాస్కల్

# ప్రజలు బాధితులేకాదు భాగస్వాములు కూడా!

**అధికా రుల పరిస్థితి కూడా అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడు ఇలాంటి అధికారులకు చుక్కలు చూపెడుతున్నారు. ఇలాడబ్బు, మద్యం లాంటి ప్రలోభాలతో రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. నేరచరితులు, మోసగాళ్లు, రౌడీలను ఎన్నుకున్న ప్రజలు బాధితులమే కాదు. భాగస్వాములం కూడా అనే వాస్తవాన్ని గుర్తిస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

మరణించిన తర్వాత అందరూ కీర్తిశేషులుకాలేరు. కీర్తించదగిన వారే కీర్తిశేషులు. ఆ కీర్తిని సంపాదించుకోవడం కోసం అహర్నిశలు కృషి చేయడమే కాదు సర్వం త్యాగం చేసిన వారెందరో ఉన్నారు. అలాంటివారు తనువు చాలించి దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అలాంటివారినిమరచిపోలేం. కొందరు రాజకీయ నేతలైతే వారందించిన సేవలతో ప్రజా హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రజా సేవలోనే కాదు వారి వేషభాషల్లోనూ నడవడికలోనూ, వ్యవహారశైలిలోనూ ఎంతోహుందాగా ఉండేందుకు తాపత్రయపడేవారు. ప్రజలకు ఆదర్శనీయంగా, అనుకరణీయంగా, క్రమశిక్షణతో నడుచుకునేందుకు నిరంతరం ప్రయత్నించేవారు. బంధు, మిత్రప్రీతికి పాల్పడేందుకు ఏమాత్రం ఇష్టపడేవారు కాదు. వారి అంతరంగాల్లో స్నేహితులకు, అనుచరులకు, బంధువులకు సహాయపడాలనే కోరిక కొందరి నేతల్లో ఉన్నా బయటకు కన్పించకుండా చట్టనిబంధనలను అతిక్రమించకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. తమను ఎప్పుడూ వెయ్యికళ్లు నిశితంగా పరిశీలిస్తున్నాయనే భయం, జంకు ఆనాటి నేతలకు ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అన్ని రంగాలతోపాటు రాజకీయ రంగం కూడా కలుషితమైంది. రాజకీయాలకు ఒకఅర్హత డబ్బు అనేది తేలిపోయిన తర్వాత ఆడబ్బు సంపాదించేందుకు ఈవ్యాపారం, ఆ వ్యాపారం అనికాదు. ఎక్కడ లాభాలుంటే అక్కడే వాలిపోతున్నారు. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించడమే కాదు ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నది. అందుకే ప్రభువులు వ్యాపారులైతే ప్రజలు బికారులు అవుతారని కచ్చితంగా పాలకులు వ్యాపారాల్లో అడుగులిడరాదని చాణక్యుడు ఆనాడే చంద్రగుప్తుడికి ఉపదేశించారు. వ్యాపారాలు, వ్యాపారస్తులు గీతదాటితే ధరలు పెంచో, కల్తీకి పాల్పడో ప్రజలను దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు వారిని నియంత్రించి గాడిలో పెట్టే సర్వాధికారాలు ఉన్న ప్రభువులే వ్యాపారాల్లో భాగస్వాములు అయితే ప్రజల సంగతి ఏమిటనే ప్రశ్న ఆనాడే ఉదయించింది. ఈ ఆలోచనలతోనే ఆనాటిప్రభువులు వ్యాపారం చేసేవారు కాదు. తమ ఆస్థానంలో కీలకపదవుల్లో ఉన్నవారిని చేయనిచ్చేవారు కాదు. స్వాతంత్ర్యం రాకముందు రాజులు, రాజ్యాల చరిత్ర పరిశీలించినా నేరుగా వ్యాపారాల్లోకి దిగినట్టు అంతగా కన్పించదు. రాజులు పోయారు. రాజ్యాలు పోయాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులు అయిపోయారు. స్వాతంత్ర్యం వచ్చిన మొదటిరోజుల్లో రాజకీయాల్లో విలువ పాటించేవారు. పదవివస్తే అదొక బాధ్యతగా భావించే వారు. ప్రజాసొమ్ముకు తాము కాపలాదారులమనే విషయాన్ని ఎప్పుడూ విస్మరించేవారు కాదు. అందుకే ఎంతో మంది ప్రజాప్రతినిధులు రెండు, మూడుసార్లు కీలకమైన మంత్రిపదవులు, ముఖ్యమంత్రిత్వం నిర్వహించినా జాతీయస్థాయిలో ప్రతిష్టాకరమైన పదవులను అలంకరించినా చివరకు తమకంటూ ఏమీ మిగుల్చుకోకుండా కీర్తిని మాత్రమే మూటకట్టుకొనిపోయారు. అలాంటి నేతలు ఎందరో ఉన్నారు. జాతీయస్థాయిలో సర్దార్‌వల్లభ్ భాయ్‌పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్‌నంద వంటి ఎందరో మహానుభావులు. మన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఎందరో ఉన్నా టంగుటూరి ప్రకాశం పంతులు, సంజీవయ్య లాంటి తదితరులు ముందువరసలో ఉంటారు. ముఖ్యమంత్రిగా పనిచేసినా ఎలాంటి అవినీతి, ఆరోపణలకు అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా నిరాడంబరంగానే జీవనం సాగించిన రాజకీయ నేత ప్రకాశం పంతులు. అలాగే సంజీవయ్య కూడా నిరాడంబరతకు, నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచారు. ఆయనను ముఖ్యమంత్రిగా హస్తినలోని ఆనాటి కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన తర్వాత కొందరు సీనియర్ నేతలు ఢిల్లీ నుండి సంజీవయ్య ఇంటికి వచ్చివెళ్లి ఒక చిన్న పూరిగుడిసెలో ఉన్నఆయన తల్లికి కుమారుడు సంజీవయ్య ముఖ్యమంత్రి అయ్యారని సమాచారం ఇచ్చి శుభాకాంక్షలు


## ఒక్క మాట

తెలిపితే 'మా వాడికి జీతం ఏమైనా పెరుగుతుందా? ఈ కట్టెల పొయ్యి పోయి బొగ్గు పొయ్యి అయినా వస్తుందా' అని ఆ తల్లి అన్నమాటలతో కాంగ్రెస్ పెద్దలు విస్తుపోయారు. అంతటిస్థాయి కాకపోయినా వావిలాలగోపాల కృష్ణయ్య, జువ్వాడి చొక్కారావు లాంటివారిని ఎందరినో ఉదహరించవచ్చు. ఇప్పటికి కూడా ఎందరో నేతలు కటికదరిద్రాన్ని అనుభవిస్తున్నారు. శాసనసభ్యులుగా రెండు, మూడుసార్లు ప్రాతినిధ్యం వహించినా కేవలం పెన్షన్‌తప్ప మరే ఆదాయం లేని వారు కూడా లేకపోలేదు. కానీ రానురాను అలాంటి వారి సంఖ్య తగ్గిపోతున్నది. ఎన్నికలు ఒక వ్యాపారంగా రూపాంతరం చెందాయి. డబ్బు, అంగబలం లేనివారు ఆ వైపు చూసే పరిస్థితే లేకుండాపోయింది. ముందు పెట్టుబడి, ఆ తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా రాజకీయమే ఒక విషవలయంగా మారిపోయింది. రానురాను ఇది పెరిగిపోతున్నది. అసలు వ్యాపారాలను నియంత్రించి అక్రమాలను నిరోధించి ప్రజలు దోపిడీకి గురికాకుండా నిత్యం కాపాడాల్సిన అధికారాలు ఉన్న ప్రజాప్రతినిధులే వ్యాపారాల్లోకి అడుగుపెడితే ప్రజల పరిస్థితి ఎంత భయంకరంగా మారుతుందోనని రాజ్యాంగ నిర్మాతలు ఆనాడే ఊహించి ప్రజాప్రతినిధులకు కొన్ని నియమ, నిబంధనలు చట్టంలో పొందుపరిచారు. 1951 ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం ఆదాయం సమకూర్చే ఏపోస్టులో కానీ ఏ కాంట్రాక్టులో కానీ ప్రజాప్రతినిధులు భాగస్వాములు కారాదని, ఎన్నికల్లో పోటీ చేయకముందే వాటన్నింటిని వదులుకోవాలని నిబంధనలు విధించారు. ఆ నిబంధనలు నేటికీ అమలులో ఉన్నాయి. కానీ ఇప్పుడు జరుగుతున్నది నిబంధనల్లోని లొసుగులను ఆధారంగా తీసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. లాభసాటి వ్యాపారం ఏదైనా ఉందంటే అక్కడ ముందుగా వాలిపోయేది కొందరు రాజకీయ నాయకులే. ఇటీవల కొందరు కీలక పదవుల్లో ఉన్న ఉద్యోగులు కూడా ఈ వ్యాపారాల్లో భాగస్వాములు అవుతున్నారు. ప్రత్యక్షంగాకాకపోయినా మిత్రుల పేరుతోనో, సన్నిహితుల పేరుతోనో వ్యాపారాలు నిరాటంకంగా సాగిస్తున్నారు. లాభాలు అధికంగా ఉన్నవాటినే దక్కించుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు ప్రారంభం కాకపోయినా ఇది రానురాను పెరిగిపోతున్నది. పెట్రోలు పంపులు, గ్యాస్ డీలర్‌షిప్‌లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, చివరకు మద్యం లాంటి వ్యాపారాల్లో కూడా భాగస్వాములైపోతున్నారు. ఇక కన్‌స్ట్రక్షన్ కంపెనీలను చూడండి ఏ నాయకుడిదో ప్రజలందరికి తెలుసు. ప్రభుత్వం కేటాయించే గోదాములు తీసుకోండి అదేకాదు ఏ బడావ్యాపారాన్ని అయినా తీసుకోండి అందులో పరోక్షంగా పెద్దల పాత్ర కన్పించకపోదు. వాటిలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకున్నా కన్నెత్తి చూసే సాహసం అధికారులు చేయలేరు. విద్యాసంస్థలు ఎవరివి? ఎవరి పేరుమీద ఉన్నాయి? ఎవరు నడుపుతున్నారు? ఇదంతా జగమెరిగిన సత్యమే. ఆయా ప్రాంతాల్లో ఎవరైనా చెప్తారు. వాటిలో అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకోగలుగుతారా? ఈధోరణి ఇలాగే పెరిగిపోతే అసలు వ్యాపారస్తులు ఉంటారా? ప్రజల పరిస్థితి ఏమవుతుంది? కొమ్ములు తిరిగిన అపార అనుభవం ఉన్న వ్యాపారసంస్థలు సైతం వీటితో పోటీపడలేకపోతున్నాయి. రాజకీయ నేతల అండదండలు లేకుండా వ్యాపారాలు నడవని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పోని అధికారంలో ఉన్నవారికి దక్షిణతాంబూలాలు సమర్పించుకొని వారి దయను సంపాదించుకుంటే ఎన్నికల్లో ఆ పార్టీ పరాజయం అయితే మరోపార్టీ అధికారంలోకి వస్తే అలాంటి వ్యాపారులు చుక్కలు చూడాల్సివస్తుంది. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ఇడిలు, ఇన్‌కమ్‌టాక్స్ దాడులంటూ వేధింపులు మొదలవుతాయి. ఈ పరిస్థితుల్లో కొందరు సంపన్నులు భారత పౌరసత్వాన్ని వదులుకొని ఐరోపా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాలకు వెళ్లిపోతున్నారు. ఆయా దేశాల నిబంధనల మేరకు డబ్బు చెల్లించి మరీ ఆదేశ పౌరసత్వాలను తీసుకుంటున్నారు. అక్కడ ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ స్థిరపడిపోవాలన్నవారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. 2015-19లో ఏకంగా ఆరులక్షల డెబ్బైఆరు వేల మంది మన భారతీయులు దేశపౌరసత్వాన్ని వదులుకొని విదేశాలకు వెళ్లినట్లు ఇటీవల పార్లమెంటులో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి ప్రకటించారు. రెండు దేశాల్లో ఏకకాలంలో కలిగి ఉండేందుకు మన రాజ్యాంగం అనుమతించదు. అందుకే మన సంపన్నులు విదేశీ పౌరసత్వం కోసం మన పౌరసత్వాలను వదులుకుంటున్నారు. అధికారుల పరిస్థితి కూడా అడకత్తెరలో పోకచెక్కలా ఉంది. అక్రమాలను ఆపలేరు. నిరోధించి ఉద్యోగాల్లో కొనసాగలేరు. అందుకే కొందరు సర్దుకుపోవడమే సౌఖ్యం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు మారినప్పుడు ఇలాంటి అధికారులకు చుక్కలు చూపెడుతున్నారు. ఇలాడబ్బు, మద్యం లాంటి ప్రలోభాలతో రాజకీయాలు పతనావస్థకు చేరేకొద్దీ ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. నేరచరితులు, మోసగాళ్లు, రౌడీలను ఎన్నుకున్న ప్రజలు బాధితులమే కాదు. భాగస్వాములం కూడా అనే వాస్తవాన్ని గుర్తిస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు.

# కలకలం సృష్టిస్తున్న కరోనా వైరస్!

బుగ్గన మధుసూదనరెడ్డి

సరిగ్గా మూడేళ్లక్రితం మొదలైన కరోనా ఇప్పటికి ఏదో ఒక రూపంలో మానవాళిని కాటు వేస్తూనే ఉన్నది అనే మాట అక్షర సత్యం. అందుకు నిదర్శనమే ఈ మధ్య దేశవ్యాప్తంగా కరోనా వైరస్ కొత్త వేరియంట్ జెఎన్.1 రూపంలో మరో సరికొత్త వైరస్ గండం ప్రజలు కాస్తంత ఆందోళనకు గురిచేస్తున్నది. ముఖ్యంగా ఇప్పటికే కేరళలో ఈ కొత్త వేరియంట్ జెఎన్.1 బారినపడి నలుగురు బలి అయ్యారు. అంతేకాదు దేశవ్యాప్తంగా 341 కొత్త కొవిడ్ ఇన్ఫెక్షన్ కేసులు నమోదు కావడం అందులో ఒక్క కేరళ నుంచి 292 కేసులు రావడాన్ని బట్టి దేశంలోని ప్రజలందరికి మరోసారి అప్రమత్తత అత్యవసరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ కొత్త వేరియంట్ మరీ ప్రాణాంతకమైనదేమీ కాదని ఆరోగ్య నిపుణులు సెలవు ఇవ్వడం దేశంలోని ప్రజలకు ఎంతైనా కాస్తంత ఊరట కలిగించే విషయమే అనడంలో ఏమాత్రం అవాస్తవం లేదు. అదేవిధంగా ఈ కరోనా వైరస్ అనేది ఏ రూపంలో ఉన్న అది మన ఆరోగ్యం, ప్రాణరక్షణకు సంబంధించినది కాబట్టి మన జాగ్రత్తలో మనం ఉండటం ఎంతైనా అత్యంత అవశ్యకం. అందులో భాగంగా ఎప్పటి మాదిరే మాస్కుధారణ, చేతుల పరిశుభ్రత, సామాజిక దూరం పాటించడం లాంటి కనీస జాగ్రత్తలు పాటిస్తే అది మన ఇంటికి, ఒంటికి మంచిది. ఎందుకంటే గత మూడేళ్లలో ఈ కరోనా వైరస్ అనే మహమ్మారి మూలాన దేశంలో 4.5 కోట్ల మంది కరోనాబారిన పడటమే కాదు, ఏకంగా ఈ మాయదారి మహమ్మారి ధాటికి 5.33 లక్షల మంది అసువులు బాయడం ఎంతైన మనందరికి కూడా కడు బాధాకరమైన, విషాదకరమైన విషయమే. అంతేకాదు కేరళ రాష్ట్రంలోని పరిస్థితులు, ఈ కొత్త జెఎన్.1 వేరియంట్ కేసుల భయంతో కర్ణాటక సర్కార్ 60



యేళ్ల పైబడిన వారికి, అనారోగ్య సమస్యలు ఉన్న వారికి మాస్కు ధరించడం తప్పనిసరి అని హుకుం జారీ చేయడాన్ని బట్టి ఆ రాష్ట్రం ఈ కొత్త వేరియంట్ విషయంలో ఎంతటి ముందు జాగ్రత్తలు అవలంబిస్తున్నదో అత్యంత స్పష్టంగా మనకు అవగతమవుతున్నది. ఏదిఏమైన దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు ఏకతాటిపైకి వచ్చి, కరోనాపై నిరంతర నిఘాపెట్టి ఎప్పటికప్పుడు అన్ని రాష్ట్రాల ప్రజలకు సమాచారం చేరవేస్తూ, పొంచిఉన్న ముప్పుపై యుద్ధ ప్రాతిపదికన తక్షణమే అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టాల్సిన గురుతర బాధ్యత ఆయా రాష్ట్ర పాలకులపై, ఆరోగ్యశాఖవారిపై, అందుకు సంబంధించిన సిబ్బందిపై ఎంతైనాఉంది. ముఖ్యంగా కరోనా టెస్టులు చేయడాన్ని మరోసారి ఉధృతం చేస్తేనే కరోనా వ్యాప్తిని అంత త్వరగా పసిగట్టి తదనుగుణంగా దానికి అడ్డుకట్టవేసే చర్యలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత త్వరితగతిన చేపట్టడానికి అవకాశం ఉంటుంది. ఏమైనా అసలే వ్యాధి నిరోధకశక్తి తగ్గే చలికాలం. దానికితోడు శబరిమల యాత్ర, క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి సెలవులతో ప్రయాణాల సీజన్, పైగా వచ్చేది సార్వత్రిక ఎన్నికల సీజన్, ర్యాలీలు, బహిరంగ సభల హంగామా కాబట్టి ఇవన్నీ కూడా కరోనా వ్యాప్తికి ఇబ్బడిముబ్బడిగా దోహదపడే, పెంచి పోషించే అంశాలే కాబట్టి వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అన్ని రాష్ట్రాల ప్రజలు అప్రమత్తత అనే ఆరోగ్య మంత్రాన్ని మరోసారి తు.చ తప్పకుండా పాటించి తమతోపాటు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని, ప్రాణాలను మరోపది కాలాల పాటు కాపాడుకోవాల్సిన తక్షణ కర్తవ్యం. బాధ్యత ప్రతి ఒక్క ప్రజానీకంపై ఎంతైనాఉంది. ఈ కరోనా వైరస్ కొత్త వేరియంట్ జెఎన్.1ఎలాంటి పరిస్థితుల్లో ప్రజలపాలిట ఓ మరణ గండంగా, ఓ పెనుశాపంగా మారకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఎంతైనా ఈ కొత్త వేరియంట్ జెఎన్.1 పుణ్యమా అని ఈ దేశంలోని ప్రజలందరూ మరోమారు బహుపరాక్. పారా హుషార్‌గా ఉండక తప్పని పరిస్థితి. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు.

# ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

**తెలంగాణలో** రాష్ట్రంలో సమ్మక్క, సారక్క మహా జాతర రెండుసంవత్సరాలకుఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మరో రెండు నెలల్లో ఈ జాతర ప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మనరాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతరమేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడంలేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచి నీటి వసతులు, ఇంకా చాలా పనులు పూర్తి కావాల్సి ఉంది. కావునా అధికారులు వీలైనంత త్వరగా అన్ని పనులు పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామ జిల్లా

### రైతు భరోసా

**రైతు భరోసా** (రైతుబంధు) పథకం పేరుతో ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయాన్ని అందిస్తుంది. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఐదు ఎకరాల వరకు మాత్రమే ఇవ్వాలి లేదా ఎకరాలతో సంబంధం లేకుండా ప్రతి రైతుకి ఒక నిర్ణీత మొత్తాన్ని అందించాలి. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ పదవి అనుభవిస్తున్న వారికి, ట్యాక్స్ చెల్లించే వారికి రైతు భరోసా అందించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా చేయరాదు.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట

### ప్రజల్లో మార్పు రావాలి

**కాలం** వేగంగా విస్తరిస్తోంది. కాలంతోపాటు సమాజమూ మారుతోంది. అలాగే అన్ని రంగాల్లో మార్పులు, చేర్పులు వస్తాయి. ఇంగ్లీషు మీడియం చదువులు, కులాంతర, మతాంతర వివాహాలు, దేశీయ, విదేశీ వివాహాలు, ఇతర దేశాలకు వలసవెళ్లడం, మనుషులు మిగతావారి గురించిపట్టించుకోకపోవడం ఇలాంటివి సహజం. అయితే జీవితం యాంత్రికం అవ్వకుండా చూసుకోవాలి. ప్రజల్లో మార్పు రావాలి. అందరు కలిసి చేసుకునే పండుగల్లో పాల్గొనడం ద్వారా ప్రజల్లో ప్రేమాభిమానాలు పెరుగుతాయి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### గల్లీ నుండి ఢిల్లీ వరకు

**పంచాయతీ** నుండి పార్లమెంటు వరకు ఎన్నికైన ప్రజాప్రతినిధులను, వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడపిటిసి, జిల్లాపరిషత్ ఛైర్మన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటుసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో పాటుగా ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో కొనసాగుతున్న ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను వినతి పత్రాల ద్వారా స్వీకరించడానికి వారు చెప్పే సమస్యలను వినడానికి ప్రతిరోజు, ప్రతివారం, ప్రతినెల నిర్ణీత సమయంలో ప్రభుత్వ అధికార గృహంలేదా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి సమయపాలన కేటాయించాలి. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వాటి పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి, ప్రజల మధ్య సహాయకారిగా సేవా దృక్పథంతో కృషి చేయాలి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### వైద్యుడిని సంప్రదించండి

**కొద్దిపాటి** జ్వరం, జలుబుకే చాలా మంది మందుల దుకాణాల్లో యాంటీ బయాటిక్స్ కొని వాడేస్తుంటారు. కొందరైతే ఇంటర్‌నెట్‌లో తెలుసుకొని మందులు వినియోగిస్తుంటారు. ఇలా వాడటం అనేక రుగ్మతలకు దారి తీస్తుంది. వైద్యుల సూచనలు లేకుండా యాంటి బయాటిక్స్ వాడితే ప్రాణాల మీదకే ప్రమాదంవచ్చిపడుతుంది. వైద్యుడ్నికలిసి వైద్యుడు రాసినవే వాడాలి.

మా.శ్రీ.రాజు, పాల్వంచ

### నిరాటంకంగా కొనసాగించాలి

**విద్యావ్యవస్థలో** విప్లవాత్మక మార్పుకు నాందిపలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం వల్ల సర్కారు బడుల్లో చదువుతున్న వారందరికీ లబ్ధి చేకూరుతుంది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దునే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరిక ఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

# భారత్‌లో మసకబారుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్

మన నూతన పార్లమెంటుకు ఐదుఅంచెల పటిష్టమైన భద్రతా వలయానికి బీటలు పడ్డాయి. ఆ రక్షణ వలయాలను ఛేదించుకొని ఇద్దరు గుర్తు తెలియని దుండగులు పార్లమెంటులోనూ, మరో ఇద్దరు పార్లమెంటు వెలుపల ప్రవేశించడం విస్మయాన్ని కలిగించింది. ఆ ఆగంతకుల ఉద్దేశం ఏమైనప్పటికీ మన పార్లమెంటు సభ్యులకు, మంత్రులకు, సభాపతికి రక్షణ కల్పించడంలో భద్రతా వైఫల్యం అనేది మరోసారి కొట్టొచ్చినట్లు కనపడింది. ఈ సభలోకి అధికారికంగా బిజెపి ఎంపి నుండి పాసులు సంపాదించి సజావుగా ప్రవేశించి విజిటర్స్ గ్యాలరీ నుండి సభలోకి దూకి, ఒక బెంచీ నుంచి మరో బెంచీపైకి లంఘించి గెంతుతూ పసుపు రంగు క్యాన్లతో పొగబెట్టి, అధికార ప్రతిపక్ష, ఎంపిలను గడగడలాడించి వీరంగం వేయడాన్ని మీడియాలో చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయింది. ఆ సమయంలో పార్లమెంటు లోపల మార్షల్స్, ఇతర రక్షణ సిబ్బంది ఏమైనరో తెలియదు. పార్లమెంటు సభ్యులలో అధికభాగం 60 యేళ్లు పైబడిన వృద్ధులే. చివరకు వారే ఆపసోపాలు పడి ఎలాగోలాగా ఆ దుండగులను పట్టుకున్నారు. ఇంతపెద్ద దుర్ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ కానీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాకానీ, పార్లమెంటు వెలుపల టివీ ఛానల్‌లో యధాలాపంగా మాట్లాడారు తప్పితే. సభా వేదికపై నోరు విప్పలేకపోవడం ఏమిటి? అన్నది ఇక్కడో పెద్ద ప్రశ్న. పైగా ఈ సంఘటన పెద్ద విషయం కాదన్నట్టుగా బిజెపి నేతలు ప్రకటనలు చేయడం మరీ విచిత్రం. రంగు క్యాన్లకు బదులుగా ఆ దుండగులు ప్రాణాంతక విషవాయువులను వెదజల్లి ఉంటే మారణ ఆయుధాలు తెచ్చి ఉంటే, మొత్తం పార్లమెంటు సభ్యుల, మంత్రుల ప్రాణాలకు ఎంత ముప్పు దాపురించేది? ఇంత సీరియస్ విషయంలో కూడా బాధ్యత గల దేశ ప్రధాని, హోంమంత్రి సభలో నిజానిజాలను ప్రకటించి, చర్చనుచేపట్టి ఉంటే బాగుండేది. ప్రతిపక్షాల ఆందోళనపై ప్రధానమంత్రి మోడీ చాలా ఆలస్యంగా సంప్రదిస్తూ ఈ సంఘటన తీవ్రమైన ఉల్లంఘనే అని అంగీకరిస్తూనే, ఈ విషయంలో ప్రతిపక్షాల ఆందోళన అనవసర రాద్ధాంతం అని ఈసడించడం విపక్షాలపై విమర్శలతో ఎదురుదాడికి దిగటం చిత్రంగా ఉంది. ఈ అంశంపై ప్రభుత్వం సభలో ప్రకటన చేయాల్సిందిగా విపక్షాలు పట్టుపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందుకు ససేమిరా అంటున్నది. దాంతో విపక్షాలు సభలో ఆందోళనకు దిగుతున్నాయి. దీనివల్ల పార్లమెంటులో నిత్యం గలాభా జరిగి, సభా కార్యక్రమాలకు ప్రతిష్ఠంభన ఏర్పడుతుంది. వాయిదాల మీద వాయిదాలతో విలువైన సభా సమయం వృధా అయింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి విపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం రివాజైపోయింది. ఇప్పటివరకు ఉభయసభల్లో ఈ అంశంపై సస్పెండ్ అయిన సభ్యుల సంఖ్య 141 చేరుకొని రికార్డును సృష్టించడం ఆందోళన కలిగిస్తుంది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశం ఎదుర్కొంటున్న అత్యంత కీలక విషయాల్లో ముఖ్యమైనవి రైతు సమస్యలు, కాశ్మీర్ సమస్య, మణిపూర్ సమస్య రాజ్యాంగ చట్ట సంస్కరణలు. ఏదైనా సరే పార్లమెంటులో చర్చలు జరపకుండానే బిల్లులు పాస్ చేసుకుంటూ తనకున్న సంపూర్ణ మెజార్టీతో నిరంకుశ పోకడలతో ప్రజాస్వామ్య విలువలను హత్య చేస్తున్నదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా విపక్షాలు క్రమశిక్షణరాహిత్యంతో వ్యవహరిస్తున్నాయని కేంద్రమంత్రులు ప్రతివిమర్శ చేస్తున్నారు. అసలు ఈ దుండగులకు పాసులు ఇచ్చిన బిజెపి ఎంపిని ఇంతవరకు పోలీసులు విచారించలేదు. ఆ బిజెపి ఎంపి స్థానంలో కాంగ్రెస్ ఎంపి గానీ, మరో విపక్ష పార్టీ ఎంపి కానీ పాసులు ఇచ్చి ఉంటే కనుక ఈపాటికి పార్లమెంటులో భూకంపం వచ్చి, దుమ్ము రేగేది. ప్రధానీ హోంమంత్రి వీరావేశంతో, తమదైన హవా, విన్యాసాలతో చెలరేగిపోయేవారు. వీరంతా దేశద్రోహులు. ప్రజాస్వామ్య హంతకులు. అర్బన్ నక్సలైట్లు, పాకిస్థాన్ ఆల్‌ఖైదా, లేదా ఖలిస్థాన్ తీవ్రవాద ఏజెంట్లు అంటూ గంటల తరబడి ఉపన్యాసాలు దంచేవారు. వారి పార్టీ శ్రేణులు, ఇతర ఉపశాఖల వంది మాగాధులు నిరసన ర్యాలీలు, రాస్తా రోకోలు చేసి బీభత్సం సృష్టించేవారు. వారి మీడియా సంస్థలు 24 గంటలు పీకలు తెగిన మెకల్లా టీవీ చర్చల్లో అరచి, గీపెట్టి ఉండేవారు. దేశభక్తి గురించి శ్రోతల చెవులు చిల్లులు పడేట్లు మొత్తుకొని, నానాయాగి చేసేవారు. ఇక వారి సంస్థాగత సోషల్ మీడియా గ్రూపులవారి, కారుకూతలకు అడ్డూ అదుపు ఉండేదికాదు. దేశం అంతా రచ్చరచ్చ జరిగి ఉండేది. ఏదిఏమైనా పార్లమెంట్‌లో అగంతుకులు జరిపిన దాడిని నివారించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. పార్లమెంటులో ఎంపిలు మాట్లాడే స్వేచ్ఛను పూర్తిగా కోల్పోయారు. ఈ విధమైన విషమ పరిస్థితులు దాపురించడం ప్రజాస్వామ్యానికి, దేశ ప్రతిష్టకు ఎంతమాత్రం క్షేమకరం కాదు.

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com



## తమిళనాట భారీ వర్షాలకు 31 మంది మృతి

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** తమిళనాడులో ఇటీవల కురిసిన భారీవర్షాలు, వరదలకు 31 మంది మృతి చెందినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో చెప్పారు. ఇప్పటికే కేంద్రం 900 కోట్లు వరదసాయం రెండు విడతలుగా విడుదల చేసిందన్నారు. ప్రాంతీయ వాతావరణశాఖకు మరింతగా అధునాతన వాతావరణ అధ్యయన సామగ్రిని ఏర్పాటు చేసామని, మూడు డాప్లర్లు కూడా వీటిలో ఉన్నాయన్నారు. ఈనెల 12వ తేదీనుంచే అవి పనిచేస్తున్నాయన్నారు. టెన్‌కాసి, కన్యాకుమారి, తిరునల్వేలి, టూనయటికోరిన్ జిల్లాల్లో మరింతగా భారీ వర్షపాతం నమోదవుతుందన్న హెచ్చరికలు ఇప్పటికే అందుతున్నాయని, 12నుంచి 17వరకూ ఈ జిల్లాల్లోనే అత్యధిక వర్షపాతం నమోదయిందని మంత్రి తెలిపారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రంలో సంభవిస్తుంటే ముఖ్య మంత్రి స్టాలిన్ మాత్రం ఇండియా కూటమి సమావేశాల్లో తలమునకలవుతున్నారని ఎద్దేవా చేసారు.

## మంచుదుప్పట్లో ఉత్తరభారతం

**చండీఘర్, డిసెంబరు 22:** దేశంలోనిమూడు ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పూర్తిగాపడిపోయాయి. పంజాబ్‌లోని లూధియానా నగరంలో అయితే కనీస ఉష్ణోగ్రతలు 3.4 డిగ్రీ సెల్సియస్‌వద్ద నమోదయ్యాయి. పంజాబ్, హర్యానాల్లో కూడా భారీ ఎత్తున ఉష్ణోగ్రతలుపడిపోయాయి. పంజాబ్‌లో మంచు వాతావరణం అమృతసర్‌లో కూడా ఎకునకవగా ఉంది. ఆ మహానగరంలో 4.8 డిగ్రీలు, పాటియాలాలో ఐదు డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. భటిండాలో కూడా ఆరుడిగ్రీలసెల్సియస్



నమోదయింది. ఫరీద్‌కోట్, గురుదాస్‌పూర్, ఫిరోజ్‌పూర్‌లలో కూడా భారీ ఎత్తున మంచు కురిసింది. కనీస ఉష్ణోగ్రతలు 5.4 డి4గ్రీలు, 5.5 డిగ్రీలు, 5.9 డిగ్రీలుగా నమోదయ్యాయి. హర్యానాలో హిసార్ నగరం మంచుదుప్పట్లోనే కొనసాగుతోంది. 3.8 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రత నమోదయింది. కర్నాల్‌లోఓ 5.1 డిగ్రీలు, అంబాలా, నర్నౌల్, రోహ్‌తక్ నగరాల్లో భారీ మంచుకురుస్తోంది. ఎదురెదురుగా వస్తున్న వాహనాల రాకపోకలకు సైతం ఇబ్బందులు తలెత్తాయి. అంబాలాలో 5.9 డిగ్రీలు, రోహ్‌తక్ 4.8 డిగ్రీలు చొప్పున నమోదయ్యాయి. రెండురాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా కొనసాగుతున్న చండీఘర్‌లో కూడా 6.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## 'సస్పెన్షన్' కోసం విపక్ష ఎంపీలే విజ్ఞప్తి చేశారు :కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి



**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** కొంతమంది ఎంపీలను సస్పెండ్ చేసిన తర్వాత.. వారి సహచర సభ్యులు కోరుతూ తమని అభ్యర్థించారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో సభా కార్యకలాపాలు సజావుగా సాగకుండా విపక్ష పార్టీలు అడ్డుకున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి విమర్శించారు. ఎంపీలను సస్పెండ్ చేయడం తమ ప్రభుత్వానికి ఇష్టం లేదని.. కానీ, పలువురు ఎంపీల సస్పెన్షన్ తర్వాత తమపైనా చర్యలు తీసుకోవాలని మరికొందరు విపక్ష సభ్యులు అభ్యర్థించారని పేర్కొన్నారు. పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొందిన మూడు బిల్లులపై ఏమైనా అభ్యంతరాలుంటే న్యాయస్థానం ఆశ్రయించే స్వేచ్ఛవిపక్ష పార్టీలకు ఉందన్నారు.ఎంపీలను సస్పెండ్ చేయాలని మేము కోరుకోలేదు. కానీ కొంతమంది ఎంపీలు సస్పెండ్ చేసిన తర్వాత వారి సహచర సభ్యులు తమను కూడా సస్పెండ్ చేయాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ ఈ స్థాయికి దిగజారిందని అని ప్రహ్లాద్ జోషి విమర్శించారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన సభలోకి ప్లకార్డులను తీసుకొచ్చేవారిపై చర్యలుంటాయని ఎంపీలకు ముందే చెప్పామన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీపై ప్రహ్లాద్ జోషి విరుచుకుపడ్డారు.రాజ్యాంగ బద్ధ వ్యవస్థలు అపహాస్యం చేస్తుంటే అటువంటి చర్యలను తన ఫోన్లో బంధిస్తూ ఎంజాయ్ చేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బాధ్యత ఉండదని ప్రతిపక్షంగా ఉన్నప్పుడు అదే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పార్లమెంటు భద్రతా వైఫల్యంపై దర్యాప్తు కొనసాగుతోందని, నివేదిక వచ్చిన తర్వాత చట్టం తన పని చేసుకుపోతుందన్నారు. దర్యాప్తులో భాగంగా బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహ వాంగ్మూలాన్నీ రికార్డు చేశామన్నారు.

## ఉత్తర అమెరికా ఆలయాల్లో 'రామమందిరం' వేడుకలు




**వాషింగ్టన్, డిసెంబరు 22:** అమెరికా మొత్తంగా ఉన్న దేవాలయాల్లో అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సప్తాహ వేడుకగా నిర్వహించాలని నిర్ణయించారు. ఉత్తర అమెరికాలో ఈ వేడుకలు జరగనున్నాయి. అయోధ్యలోని కొత్తగా నిర్మించిన రామమందిరం వచ్చే ఏడాది జనవరి 22న ప్రారంభం అవుతున్నందున అదే రోజును పురస్కరించుకుని వారంరోజులపాటు ఈ వేడుకలు నిర్వహించాలని ఉత్తర అమెరికా దేవాలయాల నిర్వాహకులు ప్రకటించారు. అమెరికా, కెనడాల్లో ఈ భక్తిభావనలు మరింత మెండుగా ఉన్నాయి. అయోధ్యలో రామమదిరంలో రాముని ప్రతిష్టాపనను అత్యంత సత్వరమే చూడాలన్న ఆసక్తి వారిలోపెరిగింది. అమెరికాలోని హిందూ దేవాలయాల సాధికారత మండలి అక్కడ సుమారు 1100 దేవాలయాలను పర్యవేక్షిస్తోంది. ఈ వేడుకలను ఉత్తర అమెరికాలో ఉన్న పెద్దచిన్న దేవాలయాలన్నింటిలోను నిర్వహించేందుకు నిర్ణయించింది. వేలాదిగా భక్తులు ఈ వేడుకలు చూసేందుకు వస్తున్నట్లు తేజల్‌షా చెప్పారు. వేడుకల ముగింపులోనే తాము ప్రతిజ్ఞను తీసుకుంటామన్నారు.జనవరి 21వ తేదీ రాత్రి 11 గంటలకు ఈస్ట్రన్ టైమ్ అని ఆన్‌లైన్‌లోనే మేమంతా భగవాన్ శ్రీరామ్ ప్రాణప్రతిష్ట వేడుకల్లో పాల్గొంటామని చెప్పారు. ప్రారంభానికి ముందు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక డజన్ల మందిర కమిటీలు రిజిస్టరు చేసుకున్నాయని చెప్పారు. జనవరి 15న రామనాఇమ సంకీర్తన్ ప్రవచనాన్ని ఉత్తర అమెరికా మొత్తం అర్చకులు నిర్వహిస్తారు. జనవరి 21-22 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాలను ఆన్‌లైన్‌లో ప్రసారం చేయాలని అనేక వందల దేవాలయాలు ముందుకు వచ్చాయన్నారు. వాల్మీకి రామాయణంలోని 108 మంత్రాలను అర్చకులు ప్రవచిస్తారని ఆమె చెప్పారు. ఆ తర్వాతభజన కార్యక్రమాలు ఉంటాయని, ప్రముఖ కళాకారుడు వినోద్ కృష్ణన్ ఈ భజనలు ఆలపిస్తారని అన్నారు. ఆరోజు అన్ని దేవాలయాల్లోను గంటలు మోగుతాయని, ప్రసాదాలు పంపిణీచేస్తారని అన్నారు. వేడుకల్లో పాల్గొన్న ప్రతి దేవాలయానికి సర్టిఫికేట్‌తో పాటు శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టునుంచి ప్రసాదం అందుతుందన్నారు. అంతేకాకుండా పోస్టర్లతో ప్రదర్శనను కూడా నిర్వహిస్తున్నామని, ప్రపంచ వ్యాప్తంగా రామాయణ అన్న నినాదంతో ప్రాణ ప్రతిష్ట ప్రారంభోత్సవ వేడుకలు ప్రసారం అవుతాయన్నారు.

## కొండల్లో నక్కి..నక్కి సైనికులపై కాల్పులు

### పూంఛ్‌సెక్టార్ ఉగ్రదాడిపై ఆర్మీ అధికారులు వెల్లడి

**జమ్ము,డిసెంబరు 22:** మాటువేసి కొండల్లో నక్కి ఆర్మీసిబ్బంది వాహనాలే లక్ష్యంగాచేసుకని దాడికి



పాల్పడిన ముష్కరులకోసం భారీ ఎత్తున గాలింపు చర్యలుచేపట్టారు. హెలికాప్టర్లు కూడా గగనతలం మీదినుంచి గాలింపు జరుపుతునానయి. జనరల్ కమాండిగ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ సందీప్‌జైన్ తెలిపారు. ఉగ్రదాడిలో ఐదుగురు ఆర్మీసిబ్బంది చనిపోగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయిన సంగతి తెలిసిందే. వైట్‌నైట్ కార్ప్స్, భారత సైన్యం అమరవీరులకు ఘననివాళి అర్పించింది. ముష్కరులు కొండలపైనుంచి కాల్పులు జరిపారని, అంతకు ముందు ఈప్రాంతంలో రెక్కీ నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. పూంఛ్ జిల్లాలోని ధేరాకి గాలి, బుఫ్లియాజ్‌లమధ్య ఉన్న ధత్యార్‌మోర్ వద్ద గురువారంమధ్యాహ్నం 3.45 గంటలప్రాంతంలో ఈదాడిజరిగిందని జిఒసి తెలిపారు. ఈ మార్గంలో ఒకప్రమాదకరమైన మూల మలుపు ఉంది. దీనితో ఈప్రాంతాన్నే టార్గెట్‌గా ఉగ్రవాదులు ఎంచుకున్నారు. అంతకుముందే కొండలపై నక్కి ఉన్నారు. ఆ మలుపువద్ద సైనిక వాహనాలు స్లో కాగానే కొండలపైనుంచి ముష్కరులు కాల్పులకు తెగబడ్డారు. భద్రతా బలగాలు అప్రమత్తం అయి ఎదురుకాల్పులు జరపడంతో అప్పటికే ఉగ్రమూకలు అక్కడినుంచి పారిపోయాయి. హెలికాప్టర్ల సాయంతో గాలింపుతోపాటు జాగిలాలనుకూడా రంగంలోకి దించారు. అలాగేడ్రోన్లుకూడామరోపక్క అటవీప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. అదనపు భద్రతా సిబ్బందినిసైతం మోహరించి ముష్కరలను పట్టుకుంటామన్నారు. లష్కరే తాయిబా అనుబంధ సంస్థ పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ ఈ దాడికి తమదే బాధ్యత అని ప్రకటించింది. ఈప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకున్న ఆర్మీ సమగ్ర గాలింపు చర్యలుచేపడుతున్నాయి. భారీ ఎత్తున ఆయుధ సామగ్రితో ఈప్రాంతంల నక్కిన ఉగ్రవాదులు నలుగురికి మించి ఉడకపోవచ్చని చెపుతున్నారు. దాడి తర్వాత ఇద్దరు సైనికుల మృతదేహాలను తగులబెట్టాలని చూసారని, వారినుంచి ఆయుధాలను లాక్కున్నా రని చెప్పారు. సంఘటన ప్రాంతంలో స్టీల్ కోర్ బుల్లెట్లు లభించాయని, ఎలాంటి ఆయుధాలు వాడారన్నది కూడా అన్వేషిస్తున్నట్లు జిఒసి తెలిపారు. గడచిన రెండునెలల్లో ఇది రెండో సంఘటన అని ఇటీవలికాలంవరకూఈ ప్రాంతం ప్రశాంతంగా ఉందని, గడచిన రెండేళ్లలో 35 మంది సైనికులు ఇక్కడ చనిపోయారని ఎందుకు లా జరుగుతోందని, ఉగ్రవాదులు ప్రాబల్యం మళ్లీ ఎందుకు పెరిగిందని రక్షణరంగ నిపుణుడు కల్నల్ ఎస్ఎస్ పఠానియా అన్నారు. సెక్యూరిటీ నిపుణులు రిటైర్డ్ కెప్టెన్ అనిల్‌గౌర్ మాట్లాడుతూ పాకిస్థాన్ మళ్లీ ఉగ్రవాదాన్ని పునఃప్రారంభిస్తోందని ఆరోపించారు. ఉగ్రవాదం అణిచివేతలో కొంత లోపం ఉన్నట్లుగా తెలుస్తోందని, నిఘా వ్యవస్థను ముందు పటిష్టంచేయాలని ఆయన సూచించారు. కొన్ని చోట్ల గుహలు కూడా ఉన్నాయని,అ లాంటిప్రాంతాల్లో ముందు ముష్కరులను ఏరివేయాలని కోరారు. జమ్ములో అనేక సంఘాలు ఈ దాడిని వ్యతిరేకిస్తు నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. జమ్ము రాష్ట్రహోదా పోరాట సంస్థతోపాటు అనేక సంఘాలు పాకిస్తాన్ దిష్టిబొమ్మను దగ్ధంచేసి నిరసన నినాదాలు చేసారు.

## చైనా ప్రజాస్వామ్య దేశం కాదు.. ఆ దేశంతో భారత్‌ను పోల్చొద్దు : ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక వృద్ధి సహా వివిధ అంశాల్లో భారత్‌ను చైనాతో పోల్చుతూ చేస్తున్న విమర్శలపై ప్రధాని నరేంద్ర మోడీ గట్టిగా బదులిచ్చారు. ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాలతో భారత్‌ను పోల్చాలి గానీ పొరుగుదేశం చైనాతో కాదని ప్రధాని మోడీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగానే చైనా ప్రజాస్వామ్య దేశం కాదని అక్కడ నియంతృత్వ పాలన కొనసాగుతోందని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. ఇక ఆర్థిక వృద్ధికి సంబంధించి కూడా చైనాతో పదే పదే భారత్‌ను పోల్చడాన్ని ప్రధాని మోడీ తీవ్రంగా వ్యతిరేకించారు. తాజాగా ఓ ఇంగ్లీష్ పేపర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ ఈ ప్రస్తావన తెచ్చారు. ఈ ఇంటర్వ్యూలో



నే దేశానికి సంబంధించిన పలు కీలక విషయాలను ప్రస్తావించారు. భారత్‌కు పొరుగున్న ఉన్న చైనాలో ప్రజాస్వామ్యం లేదని, ఆ దేశంలో నియంతృత్వం కొనసాగుతోందని తీవ్ర విమర్శలు చేశారు. ఇక మనదేశంలో నిరుద్యోగం, అవినీతి, పాలనాపరమైన అడ్డంకులు, నైపుణ్యాల అంతరం ఉందంటూ వ్యక్తమవుతున్న కొన్ని ఆందోళనలను కూడా ప్రధాని నరేంద్ర మోడీ కొట్టిపారేశారు. ఆర్థిక వృద్ధికి సంబంధించి మాట్లాడేటప్పుడు భారత్‌ను చైనాతో పోల్చడం సరికాదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. భారత్‌ను చైనాతో కాకుండా వేరే ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే మరింత బాగుంటుందని సూచించారు. మరోవైపు దేశంలో అవినీతి, నిరుద్యోగం వంటి అతి ముఖ్యమైన సవాళ్లు ఉంటే ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ ఉండేది కాదని వెల్లడించారు.

## భర్త ఉండగా భార్య వితంతుగా ప్రవర్తిస్తే అంతకంటే క్రూరత్వం ఉందా?:ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** భర్త బతికుండగానే భార్య వితంతువు వేషధారణను కొనసాగించడం అత్యంత దారుణమని అది తీవ్రమైన క్రూరత్వం కిందకు వస్తుందని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. జీవిత భాగస్వామి వివాహ బంధాన్ని దూరం చేస్తే వివాహం మనుగడ సాగించదని, అలా చేయడం కూడా క్రూరత్వమేనని ఓ విడాకుల కేసు విచారణ సందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి గురై గాయాలతో ఉన్న భర్త పట్ల కనీసం జాలి,దయ చూపాల్సింది పోయి మరింత మానసిక క్షోభకు గురిచేసేలా భార్య ప్రవర్తించడం అత్యంత బాధాకరమని తెలిపింది. తాను ప్రమాదానికి గురై ఇంట్లో ఉన్నప్పుడు భార్య నుదుటిబొట్టు, చేతికి గాజులు తీసేసి, తెల్ల చీర ధరించిందని ఇది తనకు తీవ్ర మనోవేదన కలిగించిందని భర్త ఆవేదన వ్యక్తం చేశాడు. కుటుంబ న్యాయస్థానం విడాకులు మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ భార్య వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన కోర్టు ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. తాను జీవించి ఉండగా భార్య వితంతువుగా నటించడం ఏ భర్తకైనా భరింపరాని అనుభవం. అదీ తాను ప్రమాదంలో తీవ్రంగా గాయపడినప్పుడు అలా జరిగితే ఇంకా మానసిక క్షోభను కలిగిస్తుంది. గాయపడి ఇబ్బందులు పడుతున్నప్పుడు భార్య నుంచి ఏ భర్తకైనా కాస్త శ్రద్ధ, దయ, జాలి ఆశిస్తాడు. ఇందుకు విరుద్ధంగా పిటిషనర్ భార్య ప్రవర్తించడం తీవ్రమైన క్రూరత్వమే అని జస్టిస్ సురేష్‌కుమార్, జస్టిస్ నీనా బన్సల్ కృష్ణల ధర్మాసనం పేర్కొంది. ఈ మేరకు భర్తకు అనుకూలంగా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేయడాన్ని సమర్థించింది. భర్తపట్ల ఆమె క్రూరంగా ప్రవర్తించిందని న్యాయస్థానం అభిప్రాయపడింది. వైవాహిక బంధం విశ్వాసం, నమ్మకం, అవగాహన, ప్రేమ, ఆప్యాతలను పూర్తిగా కోల్పోయింది. విశ్వాసం కోల్పోయిన సంబంధం క్రూరత్వం, సరిదిద్దలేని విభేదాలు, సుదీర్ఘమైన వ్యాజ్యాలతో నిండిపోయిందని. ఈ సంబంధాన్ని కొనసాగించాలని పట్టుబట్టడం మరింత క్రూరత్వాన్ని కొనసాగించడమే అవుతుంది అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కాగా అక్టోబర్ 2011లో వారికి ఒక కుమార్తె జన్మించింది. బిడ్డను ప్రసవించడానికి కొన్ని రోజుల ముందు పుట్టింటికి వెళ్లింది. అప్పటినుంచి భార్య తన పట్ల ఉదాసీనంగా ఉందని, ఆమె వివాహ బాధ్యతలను నిర్వర్తించడంలో ఆసక్తి లేదని ఆ వ్యక్తి ఫ్యామిలీ కోర్టులో విడాకుల పిటిషన్‌ను దాఖలు చేశాడు. ఇంటి పనులు చేయడానికి నిరాకరించడంతో తన తండ్రికి వంట చేయడం సహా సాధారణ పనులను తాను చూసుకోవలసి వచ్చిందని తెలిపాడు. అదే సమయంలో తాను ప్రమాదవశాత్తు గాయపడిన పరిస్థితుల్లోనూ కనీసం దయ, ప్రేమ చూపలేదని ఆరోపించారు.

## మానవ అక్రమరవాణాకేసులో సౌదీ దేశస్తుడి అరెస్టు




**తిరువనంతపురం, డిసెంబరు 22:** దేశం దాటించి మహిళల అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠాలో కీలకంగా భావించిన 11వ నిందితుడు సౌదీ దేశవస్తుడు జకీర్ అనే వ్యక్తిని అరెస్టు చేసారు. ఈ కేసు విచారణచేస్తున్న ఎన్ఐఎ అధికారులు కేరళలో జకీర్‌ను అరెస్టుచేసారు. ఈ కేసులో అరెస్టు అయిన 11వ విదేశీయుడుగా జకీర్ నిలిచాడు. బంగ్లాదేశ్ మీదుగా భారత్‌నుంచి మానవ అక్రమరవాణాకు పాల్పడుతున్నట్లుఎన్ఐఎ అభియోగాలునమోదుచేసింది. దేశవ్యాప్తంగా ఏకకాలంలో నిర్వహించిన సోదాల్లో బెంగలూరులో ఉంటున్న జకీర్ నివాసంలో కూడాఎన్ఐఎ ఆకస్మిక తనిఖీలునిర్వహించింది. అప్పటినుంచి జకీర్ పరారీలో ఉన్నాడు. అయితేకేరళలోని కోచిలో ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇండో బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని బేనాపోల్ ప్రాంతంనుంచి అక్రమంగా దేశంలోకి వచ్చాడని, బెంగలూరు నగరంలోని బెలందూర్ ప్రాంతానికి వచ్చాడని, అక్కడ చెత్త సేకరణ, వేరుచేసే యూనిట్‌ఋ ఏర్పాటుచేసి ఇతర విదేశీయులను కూడా చేర్చుకున్నాడని, వీరంతా కూడా అక్రమంగా భారత్‌లోకి వచ్చినవారేనన్నారు. ఈ ఏడాది నవంబరులో ఎన్ఐఎ మానవ అక్రమరవాణాకేసును నమోదుచేసింది. అస్సాం, త్రిపుర ప్రాంతాల్లో ఉన్న ఈ ముఠాలోని సభునయలద్వారా వీరు విదేశాలకు మానవ అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎన్ఐఎకు కీలక సమాచారం అందడంతో దాడులునిర్వహించారు. అధికారులు కూడా వీరికి బోగస్ ఆధార్‌కార్డులు మంజూరుచేస్తున్నారని అన్నారు. అంతకుముందు ఎన్ఐఎ ఈ కేసులో పదిమంది విదేశీయులను అరెస్టులు చేసింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరో ధక చట్టం, ఐపిసి లోని వివిధ సెక్షన్లకింద వీరిపై కేసులునమోదుచేసింది.



## ఛత్తీస్‌గఢ్ కేబినెట్‌లో 9 మంది సీనియర్ల ప్రమాణ స్వీకారం

### మొత్తం 12కి పెరిగిన రాష్ట్ర మంత్రివర్గం

**రాయ్‌పూర్, డిసెంబరు 22:** ఛత్తీస్‌గఢ్‌లోని విష్ణుదేవ్‌సాయి ఆధ్వర్యంలోని ప్రభుత్వంలో తొమ్మిది మంది కేబినెట్‌మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు. దీనితో మొత్తం మంత్రివర్గం 12కు పెరిగింది.గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తొమ్మిది మంది ఎమ్మెల్యేల చేత ప్రమాణాలు చేయించారు. వీరిలో ఒక మహిళా ఎమ్మెల్యే కూడా ఉంది. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో మంత్రులందరూ ప్రమాణం చేసారు. ఇద్దరు డిప్యూటి ముఖ్యమంత్రులు అరుణ్‌సావో, విజయ్ శర్మలు కూడా అంతకుముందే ప్రమాణాలు చేసారు. విష్ణుదేవ్‌సాయి మొదటగా ప్రమాణం చేయడంతో ఇపుడు కేబినెట్ మొత్తం 12కు పెరిగింది. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బ్రిజ్ మోహన్ అగర్వాల్, సీనియర్ పార్టీ నాయకులు మాజీ మంత్రులు రామ్‌విచార్ నేతమ్, కేదార్ కశ్యప్, దయాల్‌దాస్ భాగెల్, ఐఎఎస్‌గా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చిన ఒపి చౌదరి, టానయంక్‌రామ్ వర్మ, లక్ష్మీరాజ్‌వాఢే వంటివారున్నారు. వీరంతా మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచినవారే. రెండోసారి ఎమ్మెల్యేలుగా గడెలిచిన శ్యామ్ బిహారిజైస్వాల్, లఖన్‌లాల్ దేవాంగన్‌లు కూడా మంత్రులుగా ఎంపికయ్యారు. సీఎం సాయితోపాటు ఆయన ముందు పనిచేసిన భూపేష్ భాగెల్,అ సెంబ్లీ స్పీకర్ రామణ్‌సింగ్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం కేబినెట్‌లో ఇపుడు ఆరుగురు ఒబిసి కేగిరికి చెందినవారు కాగా ముగ్గురు ఎస్టీ , ఒకరు ఎస్సీ కేటగిరికి చెందినవారున్నారు. మరో ఇద్దరు జనరల్ కోటాలో ఎంపికయ్యారు. కేబినెట్‌లో రాజ్‌వాడే ఒక్కరే మహిళా మంత్రి కాగా వీరికి పోర్టుఫోలియోలు కూడా సత్వరమే కేటాయిస్తామని సీఎం తెలిపారు. ఛత్తీస్‌ఘర్ కేబినెట్‌కు 13 మంది మంత్రులు ఉండవచ్చు. రాష్ట్ర అసెంబ్లీలో 90 స్థానాలున్నాయి. బిజెపి 54 స్థానాలు, కాంగ్రెస్ 35 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో 68 స్థానాలు వస్తే ఈసారి 35కి పడిపోయింది.

## మాజీ ఎమ్మెల్యే సహా తొమ్మిదిమందిపై లైంగిక దాడి కేసు నమోదు

**జోధ్‌పూర్, డిసెంబరు 22:** ఒక మాజీ ఎమ్మెల్యే సహా తొమినమది మంది తనపై లైంగిక దాడి చేసారని ఒకమహిళ ఫిర్యాదులు చేసింది.వీరిలో బార్మర్ మాజీ ఎమ్మెల్యే మేవారామ్‌జైన్, ఆర్‌పిఎస్ అధికారి ఆనంద్‌సింగ్ రాజ్‌పురోహిత్‌లు తనపై అత్యాచారం చేయడంతోపాటు తన కుమార్తెపైనా లైంగికదాడికి పాల్పడ్డారని ఆరోపించింది. ఈ సంఘటనలు రెండేళ్లక్రితం జరిగాయి. ఇందుకు సంబంధించి జోధ్‌పూర్‌లోని రాజీవ్‌గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసారు. ఎఫ్ఐఆర్‌లో బాధితురాలు తన వివరాలు ఇస్తూ నిందితులు తనకు స్నేహితురాలయిన ఒక పిన్న వయస్కురాలిని రేప్‌చేయడంతోపాటు మరికొంత మంది యువతులను తీసుకురావాలని తమను వేధించారని ఆరోపించింది. బాధితురాలు మరో ఇద్దరుపోలీస్ అధికారులపేర్లను కూడా చెప్పింది. బార్మర్ ఎస్‌హెచ్ఒ గంగారామ్ ఖావా, ఎస్ఐ దౌద్‌ఖాన్, ప్రధాన్ గిరద్దారిసింగ్‌సోధాలు కూడా వీరిలో ఉన్నారని అన్నారు. ఎస్‌హెచ్ఒ షకిల్ అహ్మద్ ఫిర్యాదు రిజిస్టరుచేసిన మాట వాస్తవమేనని జైన్‌తోపాటు మరో ఎనిమిది మందిపై సామూహిక అత్యాచారం భయభ్రాంతులకు గురిచేయడం వంటి సెక్షన్లతో కేసులునమోదు చేసారు. 2021 నుంచి తనపై వారు ఈ అకృత్యానికి పాల్పడు తున్నారని, రామ్‌స్వరూప్ అనే వ్యక్తి తనను జైన్‌కు పరిచయం చేసారని ఆయన కూడా ఐదే ళ్లనుంచి తనపై అత్యాచారం చేస్తూనే ఉన్నాడని వివరించింది. తన తండ్రి అనారోగ్యం కారణంగా తాను రామ్‌స్వరూప్‌కు చేరవగా వచ్చానని ఐదేళ్లక్రితం పరిచయం అయిన రామ్‌స్వరూప్ తనకు సాయం చేస్తానని హామీ ఇచ్చాడని తెలిపింది. ఇదే సాకుగా తీసుకుని తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమె చెప్పింది. ఆ తర్వాత ఆమెను అప్పటి బార్మర్ ఎమ్మెల్యే జైన్‌కు పరిచయం చేసాడని ఇద్దరూ కలిసి తనపై అత్యాచారంచేసారని తెలిపింది. అప్పటినుంచీ తనపై లైంగిక దాడులు కొనసాగిస్తున్నారని ఆమె తన ఫిర్యాదులో వివరించింది. అంతేకాకుండా యుక్త వయసుకు వచ్చిన తన కుమార్తెతోపాటు, తన స్నేహితులను కూడా రేప్ చేసారని ఆరోపించింది. పోలీస్ అధికారులు, ఇతర నిందితులు ఎవ్వరికైనా సంతకం చెపితే జైలుకుపోతావని చెపుతూ ఖాళీ కాగితాలపై తమతో సంతకాలు చేసుకున్నారన్నారు.

రామ్‌స్వరూప్‌కూడా గత ఏడాది నవంబరులో ఐదుగురిపై ఫిర్యాదులు చేసారు. లైంగిక దోపిడీ చేస్తానని తనను బెదిరి స్తూ 50 లక్షలు డిమాండ్ చేసారని తెలిపారు. పోలీసులు ఈకేసులో ఐదుగురిని అరెస్టు చేసారు. జైన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లోకూడా కేసులు నమోదు అయ్యాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం పరిధి లో కేసులున్నట్లు తేలింది. ఈ కేసులో ఐదు కోట్లు అక్రమంగా చేతులు మారాయన్న ఆరోపణలు పెరిగాయి.

## పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యంపై కొనసాగుతున్న దర్యాప్తు

### మైసూరు బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా స్టేట్‌మెంట్ నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన కేసు దర్యాప్తులో భాగంగా బిజెపి లోక్‌సభ సభ్యుడు ప్రతాప్‌సింహా వాంగ్మూలాన్ని రికార్డు చేశామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి శుక్రవారం తెలిపారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 13న పార్లమెంట్‌లో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై దర్యాప్తు కొనసాగుతున్నదని అన్నారు. నివేదిక సమర్పించిన తర్వాత చట్టం తన పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ నెల 13న లోక్‌సభలో సందర్శకుల గ్యాలరీ నుంచి సభ్యుల టేబుళ్లపైకి దూకిన ఇద్దరు ఆందోళనకారులు పసుపుపచ్చని గ్యాస్‌తో ఉన్న డబ్బాల మూత తెరిచిన విషయం విదితమే. అయితే వీరు



పార్లమెంట్‌లో ప్రవేశించడానికి పాసులను బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా కార్యాలయం సిఫారసు మేరకు జారీ చేసిన సంగతి కూడా తెలిసిందే. కాగా, ప్రతాప్‌సింహా కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు నుంచి రెండోసారి లోక్‌సభ సభ్యుడుగా వ్యవహరిస్తున్నారు.

## ఇమ్రాన్‌కు బెయిలు..అయినా జైలులోనే..



**ఇస్లామాబాద్, డిసెంబరు 22:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు బెయిల్‌మంజూరు అయినా మరిన్ని కేసులు నమోదయి ఉండటంతో ఆయన జైలులోనే ఉండాల్సివస్తోంది. ఇమ్రాన్‌తోపాటు మాజీ విదేశాంగమంత్రి షా మహమూద్ ఖురేషిని సైఫర్‌కేసులో అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. పిటిఐ నాయకులు పూచీకత్తు బాండ్లను పాకిస్థాన్ రూపాయలు పదిలక్షలుచొప్పున చూపించాలని ఆదేశించింది. ముగ్గురుసభ్యుల ధర్మాసనం జస్టిస్ సర్దార్ తారిక్ మషూద్, జస్టిస్ అథర్ మినల్లా, సయ్యద్‌మన్సూర్ ఆలీషాలు సంయుక్తంగా ఈ ఉత్తర్వులను జారీచేసారు. అంతకుముందు ఆగస్టులో మాజీ ప్రధానికి మూడేళ్ల జైలుశిక్ష లక్షరూపాయల జరిమానాను విధిస్తూ అదనపు జిల్లా సెషన్స్‌జడ్జి హుమాయూన్ దిలావర్ తీర్పుచెప్పారు. ప్రభుత్వ అధిపతిగా వచ్చిన బహుమతులను 4,90 లక్షల డార్లకు అమ్ముకున్నారన్న అభియోగాలపై విచారణజరిపిన కోర్టు జైలుశిక్ష విధించింది. సుప్రీంకోర్టు ఇమ్రాన్‌కు బెయిల్‌మంజూరు చేసిన తర్వాత ఈబెయిల్‌ను శిక్షగా భావించ కూడదని అన్నారు. వచ్చేఎన్నికల్లో పోటీచేసే లక్ష్యంతో ఉన్న ఇమ్రాన్‌కు వివిధ కేసులు ప్రతిబంధకంగా మారు తున్నాయి. అనేక కేసులు ఎదుర్కొంటున్నందున బెయిల్ వచ్చినా ఆయన జైలులోనే కొనసాగాల్సి వస్తోంది. పాకిస్థాన్‌లో రాజకీయాలు రోజురోజుకూ మారిపోతున్నాయి. మాజీ ప్రధానమంత్రి నవాజ్‌షరీఫ్‌ను మళ్లీ పాక్‌లోకి వచ్చేందుకు అనుమతించారు. ఆయనపై నమోదయిన అవినీతి ముడుపుల కేసులన్నీ హటాత్తుగా కొట్టివేయ బడ్డాయి. ఖాన్స్ తీర్పును ఉన్నతస్థాయి న్యాయ స్థానాలు కొట్టివేస్తే ఆయన వచ్చే ఎన్నికల్లో నవా జ్‌షరీఫ్‌పై పోటీకి సిద్ధపడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి.

## ప్రధాని అభ్యర్థిగా ఖర్గేనే..నితీశ్‌కు రాహుల్ ఫోన్

**న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** ఇండియా కూటమి ప్రధానంగా అభ్యర్థిగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ఎంపిక చేసే అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టత నిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ కూడా మద్దతునిస్తుందని వెల్లడించారు. ఈ మేరకు బీహార్ సీఎం నితీశ్‌కుమార్‌కు ఫోన్ చేశారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌లు ఖర్గే పేరును ప్రధాని అభ్యర్థిగా ప్రకటించారు. దేశానికి తొలి దళిత వ్యక్తిగా పీఎంగా ప్రకటించిన ఘనత కూడా దక్కుతుందని అభిప్రాయ పడ్డారు.ఈ ఘటనను ఎమ్‌డీఎమ్ నేత వైకోతో సహా పలు ఇండియా కూటమి నేతలు మద్దతు పలికారు. ఫోన్ కాల్ సందర్భంగా ఇండియా కూటమి బలాబలాలపై రాహుల్, నితీశ్ చర్చించుకున్నారు. ప్రధాని అభ్యర్థిగా ఖర్గే పేరు ప్రస్తావన తనకు తెలియదని నితీశ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఇదే క్రమంలో బీహార్ కేబినెట్‌లో కాంగ్రెస్ సభ్యుల



సంఖ్యను పెంచుతానని నితీశ్ హామీ ఇచ్చారు. కాగా 2024 లోక్‌సభ ఎన్నిలకు తమ అభ్యర్థులను నిర్ణయిస్తామని కాంగ్రెస్ తెలిపింది.ఢిల్లీలో ఇటీవల కాంగ్రెస్‌సీడబ్ల్యూసీ మీటింగ్ నిర్వహించింది. 2024 సార్వత్రిక ఎన్నికల సమ రానికి సిద్ధం కావాలని నేతలకు పిలుపు నిచ్చింది.

# మనం పాలకులం కాదు.. సేవకులం



వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో వివేక్ వెంకటస్వామి, వినోద్ తదితరులు

## ఎంత సంపాదించామన్నది కాదు.. సమాజానికి ఏం పంచామన్నదే ముఖ్యం: సిఎం రేవంత్‌రెడ్డి

### వెంకటస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 22, ప్రభాతవార్త:** మనం పాలకులం కాదని, ప్రజా సేవకులమని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతి నిధులమైన మనపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జి.వెంకటస్వామి (కాకా) వర్ధంతి సందర్భంగా బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కళాశాలలో గ్రాడ్యుయేషన్‌డే, పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్‌రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్ధిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, రాజ్‌ఠాకూర్ లతో కలసి కాకా విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళుల ర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ నిర్మాణంలో, తెలంగాణ ఉద్యమంలో సైతం కాకా కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. దేశానికి గాంధీ కుటుంబం వంటిదే తెలంగాణకు కాకా కుటుంబమని, ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయం సైతం కాకా పేరు మీదనే ఉందని అన్నారు. ధనార్జనే లక్ష్యంగా కార్పోరేటర్ సంస్థలు పనిచేస్తున్న ఈ తరుణంలో సరోజ వివేక్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించటం అభినందనీయమని కొనియాడారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆశీర్వాదం, 30 లక్షల మంది నిరుద్యోగ యువకుల పోరాటమే ఈరోజు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చాయని అన్నారు. ఎంతో మంది అనుభవజ్ఞులు ఉన్నా తనకు సోనియాగాంధీ అవకాశం ఇచ్చారని, కఠోరదీక్షతో మా మంత్రులు, ఎమ్మెల్యేలు అందరం తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా రోజుకు 18 గంటలు కష్టపడాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, సమాజానికి ఏం పంచామనేది ముఖ్యమని అన్నారు. డబ్బులుంటేనే రాజకీయాలలో రాణిస్తామనే అపోహలను వీడి, ప్రజల మధ్యకు వెళ్లాలని, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, నీల ఉండాలని ఆలోచించిన మహనీయుడు కాకా వెంకట స్వామి అని కొనియాడారు. విద్యతోనే సమగ్రాభివృద్ధి జరుగుతుందనే ఆలోచనతో పేద విద్యార్థుల కోసం విద్యా సంస్థలు స్థాపించారని గుర్తుచేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిర్వీర్యమైన విద్యా వ్యవస్థను తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తామని, విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విద్యా సంస్థల కరస్పాండెంట్ సరోజ వివేక్, మాజీ మంత్రి శంకర్‌రావు, ఎమ్మెల్యేలు విజయరమణారావు, వంశీకృష్ణ, నాగరాజు, గాయని విమలక్క, కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




నిరసన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## అరాచక పాలనకు నిదర్శనమే విపక్ష ఎంపిల సస్పెన్షన్

### పార్లమెంటుపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి

### సేవ్ డెమోక్రసీ పేరుతో తెలంగాణ కాంగ్రెస్, ఇండియా కూటమి పక్షాల నేతల ధర్నా


**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 22, ప్రభాతవార్త:** మన దేశంలో అరాచక పాలన కొనసాగుతోందని, దానికి నిదర్శనమే పార్ల మెంటు దాడిపై ప్రశ్నించిన విపక్ష ఎంపీల సస్పెన్షన్ అని తెలంగాణ డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో పార్లమెంటులో విపక్ష ఎంపీల సస్పెన్షన్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా నుద్దేసించి భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతోందనే బాధతో, ఆవేదనతో ఈ నిరసన చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌పై దాడి అంటే ప్రజాస్వామ్యంపైన దాడేనని, దాడిపై సభలో చర్చ జరగాలి, వివరణ ఇవ్వాలి అని అడిగిన 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయటం సిగ్గుచేటని, ఇటువంటి ఘటన దేశచరిత్రలోనే ఎప్పుడూ జరగలేదని గుర్తుచేశారు. దేశంలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కు లేదని, ప్రశ్నిస్తే జైళ్లు పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పార్లమెంటునే రక్షించలేని ప్రభుత్వం దేశాన్ని ఏం రక్షించగలదని ప్రశ్నించారు.

దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీలు ప్రజాలకు బాసటగా నిలిచారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నరేంద్రమోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ధర్నా చేస్తోందని తెలిపారు. పార్లమెంటులో పొగ బాంబులు వేస్తే ప్రధాని ఇంత వరకు సమాధానం చెప్పలేదని, అదేమని ప్రశ్నిస్తే 146 మంది ఎంపీలను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఈడీ, ఐటీ దాడులు చేస్తున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీజేపీ పునాదులు కదులుతాయని హెచ్చరించారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పార్లమెంటు ఘటనపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం సమాధాన చెప్పలేక విపక్ష సభ్యులను బయటకు పంపించిందని ధ్వజమెత్తారు. ముఖ్యమైన బిల్లులపై చర్చ జరుగుతూ ఉంటే అందరినీ బయటకు పంపించి, బలవంతంగా బిల్లులు ఆమోదింపచేసుకుం టున్నారని ఆరోపించారు. తక్షణమే విపక్ష సభ్యులను సభలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. మాజీ పీసీసీ అధ్యక్షులు వి.హనుమంత రావు మాట్లాడుతూ మణిపూర్ లా అండ్ ఆర్డరళ్ దెబ్బతిన్న ఇంత వరకు ప్రకటన చేయలేదన్నారు. పార్లమెంటుపై దాడి చేసిన ఆగంతకులకు పాస్ ఇచ్చింది బీజేపీ ఎంపీనే అని గుర్తు చేశారు.

పార్లమెంటుకే రక్షణ లేకుంటే ప్రజలకు రక్షణ ఎవరు అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న వారు విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. 146 మంది ఎంపీలు లేకుండా బిల్ పాస్ చేసుకుంటారా అని నిలదీశారు. వచ్చే ఎన్నికలలో నరేంద్రమోడీ ఔట్ ఇండియా కూటమి ఇన్ అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ కో ఆర్డినేటర్ డిడ్డి సుధాకర్, ఏఐసీసీ కార్యదర్శి విజ్జు, కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 2023లో శుక్రవారం తక్కువ పగలు.. సుదీర్ఘ రాత్రి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ప్రతీ ఏడాది ఎండా కాలంలో ఒకరోజు సుధీర్ఘ పగలు, అతి తక్కువ రాత్రి వేళ వుండడం తెలిసిందే. ఇదే సమయంలో చలి కాలంలో తక్కువ పగటి వేళ, సుధీర్ఘ రాత్రి వుండడం విదితమే. ఈ ఏడాది అంటే 2023లో శుక్రవారం నాడు తక్కువ పగటి వేళ, సుధీర్ఘ రాత్రి సమయంగా ఏర్ప డింది. చలికాలంలో వచ్చే మార్పులతో పాటు భూమి ఉత్తరార్థగోళం వైపు సూర్యుడికి దూరంగా వంగినపుడు శీతాకాలపు ఆయనాంతయి ఏర్పడడం గమనార్హం. ఈ స మయంలో భూమి తన అక్షం మీద 23.4 డిగ్రీలు వంగుతుంది. ఈ కారణంగా భూమి ధృవం పగటిపూట సూర్యుడికి దూరంగా వుంటుంది. ఈ సమయంలోనే చలి కాలంలో అతి తక్కువ పగలు, సుధీర్ఘ రాత్రి ఏర్పడుతాయి. ఇది ఈ ఏడాది శుక్రవారం నాడు ఆవిష్కృతమయ్యింది. భారత కాలమానం ప్రకారం ఉదయం 8.57 గ ంటలకు శీతాకాలపు అయనాంతం సంభవించింది. దీని ఫలితంగా




శీతాకాలపు అయనాంతం, ఉత్తరార్థగోళంలో అతి తక్కువ పగటి పూటకు సంబంధించి నాసా విడుదల చేసిన ఫొటో

ఉత్తర్ధా గోళంలో అతి తక్కువ పగటిపూట సంభవించింది. శుక్రవారం నాడు తెలుగు రాష్ట్రాలతో పా టు దక్షిణాది రాష్ట్రాల్లో కాస్త అటుఇటుగా ఉదయం ఆరు గంటల 42 నిమిషాల సమయంలో సూర్యోదయం కాగా సాయంత్రం ఐదు గంటల 47 నిమిషాల సమయం లో సూర్యుడు అస్తమించాడు. ఈ లెక్కన శుక్రవారం నాడు 11 గంటల ఐదు నిమిషాలు పగటి పూట, 12 గంటల 55 నిమిషాలు రాత్రి వేళ వున్నట్లు లెక్క. అయితే అయనాంతం కారణంగా సూర్యోదయానికి తక్కువ సమయం అంటే సుమారు 20 నిమిషాల నుంచి అరగంట ముందు మాత్రమే వెలుతురు వుండడం, ఇదే సమయ ంలో సూర్యాస్తమయం అయిన పావు గంటకే చీకటి ఏర్పడడం జరిగింది.

ఉత్తరాది రాష్ట్రాలలో సూర్యోదయం, సూర్యాస్తమయ వేళలు దక్షిణాది రాష్ట్రాల కంటే మరింత తక్కువగా వున్నాయి. అక్కడ పగటి పూట మరింత తక్కువగా రాత్రి వేళ ఎక్కువగా వుంది. ఈశాన్య రాష్ట్రాలలో పగటిపూట ఇంకా తక్కువగానూ, రాత్రి వేళ మరింత ఎక్కువగానూ వుంది.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌పై గవర్నర్‌కు మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఉంటూ బక్కి వెంకటయ్య బిఆర్ఎస్ కండువా వేసుకొని ఎన్ని కల ప్రచారం చేశాడని ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని భారతీయజనతా పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రఘునందరన్‌రావు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాజ్‌భవన్ వెళ్లి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను భారతీయ జనతాపార్టీ నాయకుడు రఘునందన్‌రావు కలిశారు. రాజ్‌భవన్ వెలుపల మీడియాతో రఘునందన్ రావు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ ఎన్నికల ప్రచారం వెంకటయ్య చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లం ఘించడమే అని ఆయన ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి కండువా వేసుకొని ప్రచారం నిర్వహిస్తున్న ఋజువులను కూడా గవర్నర్‌కు అందజేశామని తెలిపారు. దుబ్బాక నియోజక వర్గంలో ఆయన ప్రచారం చేసిన తీరును గవర్నర్ దృష్టికి తీసుకెళ్ళానని గవర్నర్ స్పందించి విచారణ జరిపి వాస్తవమని తేలితే తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారని ఆయన తెలిపారు.

## మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి

### మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి తొలగించిన హోంగార్డుల వినతి

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో భాగస్వాముల మయ్యా మని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు హోంగార్డు ఉద్యోగాల నుంచి మమ్మల్ని తొలగించారని మా ఉద్యోగాలు మాకు మళ్లీ ఇప్పించాలని తొలగింపబడిన హోంగార్డులు మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డికి వినితి పత్రం ఇచ్చారు. శనివారం తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఇంటిలో వారు కలుసుకొని వినతి పత్రం ఇచ్చారు. హోంగార్డులను 250 మందిని అప్పటి ప్రభుత్వం తొలగించింది. 2014లో తెలంగాణ ఏర్పాటైన ఉద్యమపార్టీ టిఆర్ఎస్ అధికారంలో 10 ఏళ్లు వున్నా మా మొర ఆలకించలేదని మా కుటుంబాలు గడవడం కూడా ఇబ్బంది పడుతున్నామని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అయినా తమ గోడును పట్టించుకొని న్యాయం చేయాలని వారు కోరారు. తెలంగాణ ఏర్పాటై పదేళ్లు గడుస్తున్నా ఉన్న ఉపాధి పునరుద్దరించ కపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతు న్నామని వారు ఆవేదన చెందారు. తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేసిన రేవంత్‌రెడ్డి సర్కార్ మాకు జీవనోపాధి కూడా కల్పించేందుకు చొరవ చూపేలా తూర్పు జయప్రకాశ్ రెడ్డి ప్రయత్నించాలని వారు కోరారు.

## నకిలీ కరెన్సీను సరఫరా చేస్తున్న ముగ్గురి అరెస్టు

### రూ. 60 లక్షల నకిలీ కరెన్సీ, కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం

### రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ కరెన్సీ

**హైదరాబాద్ (నేరెడ్‌మెట్) డిసెంబరు 22, ప్రభాతవార్త:** నకిలీ కరెన్సీని సరఫరా చేస్తున్న ముగ్గురు ముఠా సభ్యులను ఎల్బీనగర్ ఎస్వోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం నేరెడ్‌మెట్ వాయుపురిలోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. అదిలాబాద్ జిల్లా భుక్తాపూర్ ఉట్నూరుకు చెందిన మహ్మద్ బహోద్దీన్ అలియస్ జావెద్ (53) గతంలో ఫారెస్ట్‌రేంజ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి బహిష్క రణకు గురయ్యాడు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారానికి చెందిన జంపని ఆడ్రూసన్ (37)పై పలు కేసులు ఉన్నట్టు తెలిపారు. నిర్మల్ జిల్లా దస్తూ రాబాద్ మండలం బుత్తా పూర్‌కు చెందిన మగ్గిడి కిషన్(27), ఎయిర్‌పోర్టులో టాక్సీ స్టాండ్‌లో స్నేహితులు. కాగా, మహ్మద్ బహోద్దీన్ రియల్‌ఎస్టేట్ బ్రోకర్‌గా పని చేసేవాడు. వారికి సాల్మాన్ అనే వ్యక్తితో పరిచయం కాగా అతడు వారికి నకిలీనోట్ల తయారీ విధానాన్ని తెలిపాడు. తర్వాత ఆండ్రూసన్‌తో కూడా పరిచయం చేయించాడు. 1:3తో నకిలీ నోట్లను ఇస్తే దానికి మూడింతలు ఒరిజినల్ నోట్లు ఇస్తామని పలువురికి తెలిపి నకిలీ నోట్లను సరఫరా చేసేవారు. ఈ నెల 21న నగరానికి మహ్మద్ బహోద్దీన్, మగ్గిడి కిషన్ వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసు కున్నట్లు తెలిపారు. వారినుండి రూ. 500 నకిలీనోట్లు 60లక్షలు, కారుతోపాటు, నకిలీ నెంబర్ ప్లేటు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# శాస్త్రోక్తంగా రామయ్య తెప్పోత్సవం

### గౌతమీ నదిలో హంసవాహనంపై స్వామివారి విహారం

### తన్మయత్వంతో పులకించిన భక్తజనం



తెప్పలో విహరిస్తున్న స్వామివారి వద్ద పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల తదితరులు

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రా చలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 12 నుండి ప్రారంభమైన వైకుంఠఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెప్పోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గౌతమీ నదిలో శ్రీసీతారామ చంద్రస్వామి వారు విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహనంపై విహరించిన సన్నివేశం భక్తులను తన్మయత్వంతో పులకింపజేసింది. ముందుగా అర్చకస్వాములు దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి గర్భగుడిలోని స్వామివారిని ఉత్సవమూర్తుల్లోకి ఆవాహనంచేసి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పల్లకీలో కూర్చొబెట్టి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేలాదిమంది భక్తులతో మేళతాళాలతో, కోలాట నృత్యాలతో, డప్పు వాయిద్యాలు వేదమంత్రాల నడుమ, జైశ్రీరాం జైజైశ్రీరాం నామ జపాల నడుమ పల్లకీపై ఊరేగింపుగా హంసవాహనం (తెప్ప) వద్దకు తీసుకునివెళ్లి పూజా కార్యక్రమాల అనంతరం హంసవాహనంపై ఆశీనులను చేశారు. అర్చకస్వాములు శాస్త్రయుక్తంగా నదిలో స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదమంత్రోచ్ఛరణాలు చదువుతుండగా బాణసంచా, మేళతాళాల నడుమ మూడు పర్యాయాలు నదిలో విహరింపజేశారు. గోదావరి నదిలో విహరిస్తున్న శ్రీసీతారామలక్ష్మణులను చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకించిపోయారు. ఈ తెప్పోత్సవాన్ని సమర్ధవంతంగా నిర్వహిం చడానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలయ అధికారులకు భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. స్వామివారికి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్, ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఆర్‌డీవో మంగీలాల్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**నేడు ఉత్తరద్వార దర్శనం**

శ్రీసీతారామచంద్రస్వామి వారి ఏకాదశి అధ్యయ నోత్సవాల్లో భాగంగా 11వ రోజు అయిన శని వారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వారదర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమివ్వ నున్నా రు. ముక్కోటి ద్వారదర్శనం కొరకు అధికా రులు భారీ స్థాయిలో పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత నడుమ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంతవాతావరణంలో స్వామి వారి దర్శనభాగ్యం కలిగేవిధంగా సకల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## 24న కలెక్టర్లతో సిఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం

### భూ రికార్డుల సమస్యలు, కొత్త రేషన్‌కార్డులు, మహాలక్ష్మి అజెండా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ పరిపాలనను గాడిలో పెట్టేందుకు యత్నాలు ప్రారంభించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 24న కీలక సమావేశం నిర్వహించనున్నారు.

భూ రికార్డులతో ముడిపడిన సమస్యలు,కౌలు రైతుల గుర్తింపు,కొత్త రేషన్‌కార్డుల జారీ,మహాలక్ష్మీ తదితర పథకాల ఇతర అంశాలపై కలెక్టర్లతో సిఎం చర్చించే అవకాశం ఉంది. అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారమే సిఎం సమీక్ష నిర్వహించాల్సి ఉన్నప్పటికీ శాసనసభ సమావేశాల వల్ల వాయిదా పడింది. అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై తగిన సమాచారం సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి.

ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రాలు,పట్టణాలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టర్లు, అధికారులు ప్రజావాణిని ఏయే వారాల్లో నిర్వహించాలనే దానిపై కలెక్టర్ల సదస్సులో నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యంగా గృహలక్ష్మీ పతకాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఉండి ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో రూ.5లక్షల ఆర్థిక సాయం చేసే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇళ్ల స్థలాల గుర్తింపు,ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల పంపిణీ కోసం మార్గదర్శకాల ఖరారుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

# అక్రమంగా మాదకద్రవ్యాలు తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

- 30 గ్రాములు డ్రగ్స్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

**హైదరాబాద్ (నేరెడ్‌మెట్) డిసెంబరు 22, ప్రభాతవార్త:** డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు వ్యకు్తలను ఎల్బీనగర్ ఎస్వోటి పోలీసులు అరెస్టు చేస నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం నేరెడ్‌మెట్ వాయుపురి లోని రాచకొండ పోలిస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన నిందితుల వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం ప్రాంతానికి చెందిన వీరమ్ నాగేశ్వర్(24) ప్రస్తుతం కూకట్‌పల్లిలోని జైహింద్‌నగర్‌లో నివాసముంటు న్నాడు. సూర్య పేట జిల్లా కోదాడకు చెందిన కాలాతిరిపి జితేంద్ర (25) ప్రస్తుతం ఫిల్మ్‌నగర్‌లో ఉంటున్నాడు. వీరు ఫిల్మ్‌నగర్‌లో డబ్బింగ్ సౌండ్స్ అందిస్తుంటారు. ఈ క్రమంలో వీరమ్ నాగేశ్వర్ బెంగళూరులో ఉంటున్న నైజీరియా వ్యక్తితో పరిచయం పెంచుకుని డ్రగ్స్‌ను విక్రయించాలని నిర్ణయిం చుకున్నారు. నాగేశ్వర్ బెంగళూరు నుండి ఎండిఎంఏ డ్రగ్స్‌ను గ్రాముకు రూ. 2వేల నుండి 4వేల మధ్య కొనుగోలు చేసి నగరంలోని యువతీ యువకులకు రూ. 8వేల నుండి రూ. 10వేల మధ్య విక్రయిం చారన్నారు. ఈ నెల 21న విశ్వసనీయ సమా చారం అందు కున్న ఎల్బీనగర్ ఎస్వోటి పోలీసులు వనస్థలి పురంలో డ్రగ్స్‌ను విక్రయించేందుకు రావడంతో వారిని అదుపులోకి తీసుకుని 30 గ్రాముల బంగారం, 2 సెల్‌ఫోన్లతోపాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు.



మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

**డ్రగ్స్, మాదకద్రవ్యాలకు బానిస కావద్దు: సిపి సుధీర్‌బాబు**

నేటి తరం యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా తమ జీవితాలను కాపాడుకోవాలని సీపి సుధీర్ బాబు పేర్కొన్నారు. మంచి స్నేహితులతో స్నేహం చేసి జీవితాన్ని మంచి మార్గంలో పయనించేలా చూసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసై తమ జీవితాలు అంధకారంలోకి వెళ్లకుండా కాపా డుకోవాలన్నారు. అక్రమంగా మాదకదవ్ర్యాలను సరఫరా చేసే వారిపై కేసులు పెట్టడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు.

# విద్యుత్ ఒప్పందాలు పొడిగింపు

**దీర్ఘకాలిక అగ్రిమెంట్‌లకు సవరణలు**

**3 నెలలు బదులుగా 11 నెలలకు పొడిగిస్తూ నిర్ణయం**

**త్వరలో అమలు చేయనున్న ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** దేశంలో అతిపెద్ద విద్యుత్ అమ్మకాల ప్లాట్‌ఫామ్ అయిన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ 11 నెల వ్యవధి కలిగిన దీర్ఘకాలిక వ్యవధి కలిగిన కాంట్రాక్టులను (ఎల్‌డిసి) త్వరలో ప్రారంభించాలని యోచిస్తోంది. కొత్త ఉత్పత్తి ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లో ఉన్న ప్రస్తుత 3 నెలల దీర్ఘకాలిక వ్యవధి కాంట్రాక్టులను పొడిగింపుగా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా చేసే సంస్థలకు ఈ దీర్ఘకాలిక ఒప్పందాలు 3 నెలల నుండి 11 నెలల వరకూ పొడిగించడంతో సంబంధిత జెన్కోలకు గణనీయమైన పెరుగుదల, విస్తరణకు అవకాశం ఉంటుందని భావిస్తోంది. ఈ ఏడాది అక్టోబరు నుండి అమల్లోకి వచ్చిన జనరల్ నెట్ వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ) నిబంధనల అమలు ఫలితంగా కాంట్రాక్టు గడువు పొడిగింపు సాధ్యమైందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ఇప్పటికే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు 11 నెలల దీర్ఘ కాలిక ఒప్పందాలకు సంబంధించి దరఖాస్తు చేసింది. దీనికి త్వరలో ఆమోదం లభిస్తుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న జెన్‌కోల నుండి కరెంట్ కొనుగోలు కోసం దీర్ఘకాలిక ఒప్పందాలపైనే రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలు దృష్టిసారించాయి. వీటి వల్ల పంపిణీ సంస్థలకు మరింత ప్రయోజకరంగా ఉంటుందని భావిస్తున్నాయి. ప్రధానంగా వ్యవసాయ సాగు సీజన్ ఆధారంగా విద్యుత్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుందనే నేపథ్యంలో పలు రాష్ట్రాల డిస్కంలు అందుకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా వరి పంట పండించే ఖరీఫ్ సీజనులో సాధారణంగా జూన్ నుండి అక్టోబరు వరకూ విద్యుత్ అత్యవసరం కానుంది. ఈ సమయంలో పంపిణీ సంస్థలకు విద్యుత్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ విధమైన డిమాండ్‌ను అధిగమించేందుకు ద్వైపాక్షిక లావాదేవీలకు సంప్రదాయ వేదిక అయిన ఈ ప్లాట్ ఫామ్‌కు సంబంధించి స్వల్పకాలిక, మధ్య కాలిక (మూడు సంవత్సరాలు), దీర్ఘకాలిక (7 ఏళ్ల కంటే మించి) ఒప్పందాల ద్వారా విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. అయితే ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఇఎక్స్) నుండి ప్రస్తుతమున్న గరిష్టంగా 3 నెలలకు పరిమితం చేయబడింది. దీని వల్ల వరి పండించే రాష్ట్రాలు రాబోయే సంవత్సరానికి విద్యుత్ సేకరించడం కష్టతరంగా మారుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పవర్ ఎక్స్ఛేంజ్ నుండి కాలానుగుణంగా దీర్ఘకాలిక ఒప్పందాల ద్వారా విద్యుత్ సేకరణపైనే వివిధ రాష్ట్రాల పంపిణీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. అంతేకాకుండా విద్యుత్ కొనుగోలుకు సంబంధించి అనుకూలమైన చెల్లింపులు, పోటీ ధరల కారణంగా ఇండియన్ పవర్ ఎక్స్ఛేంజ్ అన్ని రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలకు అవకాశాన్ని అందిస్తోంది. ఈ నేపథ్యంలో లక్ష్యం చేయని, 30 నుండి 40 బిలియన్ యూనిట్ల మధ్య విద్యుత్‌కు డిమాండ్ అదనంగా ఉండే అవకాశం కలుగుతుందని అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో దాదాపు 1,374 బిలియన్ యూనిట్ల విద్యుత్‌కు సంబంధించి లావాదేవీలు జరిగినట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో సుమారు 202.10 బిలియన్ యూనిట్లు స్వల్పకాలిక పద్ధతిలో కొనుగోలు చేశాయి. ఈ విధంగా ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్, పవర్ ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్ (పిఎక్స్ఐఎల్) రెండు పవర్ ఎక్స్ఛేంజీలలోను విద్యుత్ పంపిణీ సంస్థలు మొత్తం యూనిట్లలో 7.38 శాతం మేర 101.46 బిలియన్ యూనిట్లు కొనుగోలు చేశాయి. ఈ పరిస్థితుల్లో త్వరలో 11 నెలల దీర్ఘకాలిక ఒప్పందాలను ప్రారంభించడం ద్వారా మరింత విద్యుత్ కొనుగోళ్లు పెరుగుతాయని అంచనా వేస్తోంది.

## రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** వచ్చే ఏడాది జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ హాజరుకానున్నట్లు కేంద్ర అధికారిక వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. అంతకు ముందు ఈ వేడుకలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను ఆహ్వానించినట్లు భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి వెల్లడించారు. అయితే, వివిధ కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరు కాలేనని బైడెన్ చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడ్ని ఆహ్వానించినట్లు తెలుస్తుంది. మెక్రాన్ మాట్లాడుతూ.. భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిగాయని తెలిపారు.

## వణికిస్తున్న చలి తీవ్రత

**భారీగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు .. 6.6 డిగ్రీల కన్నా తక్కువ నమోదు**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** తెలంగాణలో చలి తీవ్రత వణికిస్తోంది. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పలు జిల్లాల్లో రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు తగ్గిపోతుండటంతో ఏకంగా 6.6 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువగా నమోదవుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు, తెలంగాణలోని ఇతర జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే దిగువకు పడిపోయాయి. దీనికి తోడు ఉదయం, సాయంత్రం వేళల్లో మంచు కురవడం సాధారణం అయినప్పటికీ శీతల గాలులు ఈశాన్యం నుండి బలంగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత మరింత పెరిగిపోయింది. ఇళ్ల నుండి బయటకు రావాలంటేనే చలికి జనం వణికి పోతున్నారు. దీనికి తోడు ఉదయం మంచు కారణంగా రహదార్లు కనపించే పరిస్థితి లేకుండా పోయింది. తొమ్మిది గంటల తర్వాతనే వాహనాలు రోడ్ల మీదకు వస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్ లోనూ చలి తీవ్రత పెరుగుతోంది. గత వారం రోజులుగా నగరంలో రాత్రి వేళలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. రానున్న రోజుల్లోనూ రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ నివేదిక వెల్లడించింది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా రికార్డవుతున్నాయని వెల్లడించింది. హైదరాబాద్‌లో 11.9 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఎక్కువ శాతం మంది రాత్రి పూట, తెల్లవారు జామున స్వెట్టర్లు, దుప్పట్లు, రగ్గులు తదితర వెచ్చని దుస్తులను ఉపయోగిస్తున్నారు. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో కనిష్టంగా 9.5 డిగ్రీలు, గరిష్టంగా 28.3 డిగ్రీలు నమోదయ్యాయి.



## మేలు చేసే బ్యాక్టీరియాకు రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు

**కోల్‌కతా, డిసెంబరు 22:** కోల్‌కతాలోని విశ్వభారతి యూనివర్సిటీకి చెందిన ఆరుగురు పరిశోధకుల బృందం కొత్తరకం బ్యాక్టీరియాను కనుగొంది. ఈ బ్యాక్టీరియాలో మొక్కలు వేగంగా ఎదిగేందుకు ఉపయోగపడే పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. ఇది వృక్షజాతులకు ఎంతో మేలు చేస్తుందని పరిశోధనల్లో వెల్లడైంది. ఈ మంచి బ్యాక్టీరియాకు నోబెల్ విజేత, 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు మీదుగా 'ప్లాంటోయా ఠాగూరై' అని నామకరణం చేశారు. ఈ పరిశోధనలో పాలు పంచుకున్న మైక్రోబయోలజీ ప్రొఫెసర్ బొంబాధామ్ మాట్లాడుతూ, రవీంద్ర నాథ్ ఠాగూర్ వ్యవసాయాన్ని ఎంతగానో ఇష్టపడేవారని, వ్యవసాయం గొప్పగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారని వెల్లడించారు.

## పంట ఉత్పత్తులు సకాలంలో సేకరణ

**వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** వ్యవసాయ ఉత్పత్తులను సకాలంలో సేకరించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో మార్క్‌ఫెడ్‌లు నిర్వహిస్తునన కార్యకలాపాలను అధ్యయనం చేసి వాటి కంటే మెరుగైన విధానాలు తెలంగాణలో అమలు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సహ కార సంఘాల ద్వారా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. యూరియా వినియోగం తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మద్దతు ధర అందించేందుకు సకాలంలో కొనుగోళ్లు చేయాలన్నారు. ఇక గిడ్డంగులను పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు.

# తిరుమలలో భారీ 'వైకుంఠ' రద్దీ

**ఏర్పాట్లపై భక్తుల నిరసన..ధర్నా**



తిరుమలకొండపై శుక్రవారం నిరసన వ్యక్తం చేస్తున్న భక్తులు

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీటవేస్తామని చిన్న పాటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తా మని శుక్రవారం సాధారణ సర్వదర్శనంలో భక్తులకు దేవదేవుని దర్శనం కల్పిస్తామని చెప్పిన ప్రకటనలు నీరుగారిపోయాయి. తిరుమల తిరు పతిదేవస్థానం అధికారుల అవగాహన లోపం ఉన్న ఫళంగా గురువారం రాత్రి నుండి పెరిగిన సామాన్యభక్తుల తాకిడితో వైకుంఠం -2 క్యూ కాంప్లెక్స్‌లోనికి శుక్రవారం ఉదయం నుండి భక్తులను అనుమతించకపోవడంతో వైకుంఠం-2 క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఎంబిసి ప్రాం తాల్లో భక్తులు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. ప్రశాంతమైన వాతావరణంలో గోవింద నామస్మరణలతో మారుమోగాల్సి న తిరుమల కొండపై శుక్రవారం ఉదయం పెద్దసంఖ్యలో భక్తుల నిరసన నినాదాలతో హోరెత్తింది. ఉదయం కొండపైకి చేరుకున్న గోవిందమాల భక్తులు, కాలినడక భక్తులు, సామాన్యభక్తులను దర్శనానికి అనుమతిం చక పోవడంతో తమకు దర్శనం కల్పించాలని టిటిడికి వ్యతిరేకంగా నిరసనలు చేశారు. వైకుంఠ ఏకాదశి ఘడియలకు కొన్నిగంటల ముందు కొండపై భక్తులు ఆందోళనకు దిగడంతో అటు పోలీసులు ఇటు టిటిడి విజిలెన్స్‌సిబ్బంది తల లుపట్టుకోవాల్సి వచ్చింది. శనివారం నుండి వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియలతో బాటు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీచేస్తామని, శుక్రవారం టోకెన్లు ఇవ్వబోమని టిటిడి అధికారులు అత్యుత్సాహంతో లక్షలాదిరూపాయలు వెచ్చించి ప్రకటనలు గుప్పించారు.

**భారీగా చేరుకున్న భక్తులతో కొండపై తంటాలు:** వైకుంఠద్వార దర్శనంలో భాగంగా శనివారం వైకుంఠ ఏకాదశి, ఆదివారం వైకుంఠ ద్వాదశి పర్వదినాలు కావడంతో శనివారం వేకువజామున 1.35గంటలకు ఆలయంలోని వైకుంఠ ద్వారా లను తెరుస్తారు. ఇందుకు సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేసిన 45వేల సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకున్న భక్తులు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు భక్తులు 20వేలమందితో బాటు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు భక్తులు శుక్రవారం సాయంత్రానికి తిరుమలకు చేరుకోవడంతో విపరీతంగా రద్దీ కనిపించింది.

**కొండపై విఐపిలు తాకిడి:** శనివారం వేకువ జామున వైకుంఠద్వార దర్శనం కోసం రాజ్యాం గపరిధిలోని విఐపిలు కూడా పెద్దసంఖ్యలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలకు క్యూకట్టారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు,తెలుగురాష్ట్రాల హైకోర్టుల న్యాయమూర్తులతో బాటు తమిళనాడు,కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రు లు, డిప్యూటీ స్పీకర్లు, ఇతర రాష్ట్రాల గవర్నర్లు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, టిటిడి బోర్డు సభ్యులు, వారి కుటుంబసభ్యులు, ఎంఎల్‌సిలు భారీసం ఖ్యలో తిరుమలకు రావడంతో టిటిడి వసతికల్పన విభాగం అధికారులు తలలు పట్టుకొంటున్నారు.

## సింగరేణి ఆర్కే బొగ్గు గనికి బెస్ట్ అవార్డు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** దేశ వ్యాప్త బొగ్గు గనుల్లో సింగరేణి కాలరీస్‌కు చెందిన ఆర్కే బొగ్గు గనికి బెస్ అవార్డు లభించింది. మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని ఆర్కే-1 సింగరేణి బొగ్గు గని ఫైవ్ స్టార్ రేటింగ్ పొంది నెంబర్ వన్ స్థానానికి చేరుకుంది. దీనికి సంబంధించి బెస్ట్ అవార్డును న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చేతుల మీదుగా మంద్రమర్రి ఏరియా సింగరేణి జీఎం మనోహర్ ఈ అవార్డును అందుకున్నారు.

## బిసి మహిళలకు కేంద్రం కొత్తగా స్వర్ణిమ పథకం

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తాజాగా మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. వెనుకబడిన తరగతులకు చెందిన మహిళల కోసం స్వర్ణిమ అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌బీసీఎఫ్‌డీసీ) ద్వారా మహిళలకు ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఈ పథకం కింద వెనుకబడిన తరగతులకు చెందిన మహిళా వ్యాపార యజమానులు, రైతులు, వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం టర్మ్ రుణాను అందిస్తుంది. ఈ మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకూ రుణాలు ఇవ్వనుంది.

## విద్యతోనే ముందడుగు

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** విద్యతోనే సమాజంలో గౌవరం, ముందడుగు సాధ్యమని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. శుక్రవారం సచివాలయంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంధ సంస్త అధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలలపాటు నిర్వహించే రాష్ట్ర వ్యాప్త ప్రేరణ కార్యక్రమాన్ని వెంకటేశం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ ప్రణాళిక-పునస్సరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చని విద్యార్థులు చదుకునే వయస్సులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చని విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా విద్యాధికారి అన్ని యాజమాన్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆదేశించారు.

## ప్రజావాణికి 2,202 దరఖాస్తులు

**హైదరాబాద్, డిసెంబరు 22 , ప్రభాతవార్త :** మహాత్మాజ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజవాణి కార్యక్ర మంలో 2202 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో 40శాతం మేర డబుల్‌బెడ్‌రూం, 30శాతం పెన్షన్‌లకు సంబంధించినవి కాగా..మిగిలినవి ఉద్యోగాలు, రెవెన్యూ సమస్యలు పరిష్కారం కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ప్రజాభవన్ అధికారులు తెలిపారు.

## అద్దె బస్సులకు టిఎస్‌ఆర్టీసి నోటిఫికేషన్

**హైదరాబాద్, డిసెంబరు 22 , ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్‌ఆర్టీసి) ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అద్దె బస్సులను తీసుకోవడానికి నిర్ణయించింది. అందులో భాగంగా అద్దె బస్సులు కార్పోరేషన్‌కు ఇవ్వాలని కోరతూ శుక్రవారం నోటిఫికేషన్ జారి చేసింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల్లో విపరీతంగా రద్దీ పెరిగింది. ప్రయాణీకులు , ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఇప్పటికిప్పుడు బస్సుల కొనుగోలు చేయడం సాధ్యం కాదని భావించి హైర్ బస్సులకు నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గుర్తింపు పొందిన మార్గాల్లో హైర్ స్కీం కింద మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటి సబర్బన్ బస్సుల కోసం ఔత్సాహిక ఎంటర్‌ప్రెన్యూయర్స్ నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది.

## టెన్త్ విద్యార్థులకు 6 పరీక్షలు.. 7 రోజులు నిర్వహణ

**సామాన్యశాస్త్రం ఒకరోజు.. జీవశాస్త్రం మరోరోజు**

**విద్యార్థులపై తగ్గనున్న ఒత్తిడి**

**పాఠశాల విద్య ప్రతిపాదనలకు సర్కార్ అనుకూలం!**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులపై పరీక్షల భారం తగ్గించడానికి ప్రభుత్వం సిద్ధపడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికీ ఎస్ఎస్‌సీ విద్యార్థులకు బోర్డు పరీక్షలను 11 నుంచి 6 తగ్గించిన విషయం తెలిసిందే. అయితే గత ఏడాది నుంచి 10వ తరగతి విద్యార్థులకు 11 పరీక్షలు కాకుండా 6 పరీక్షలనే నిర్వహిస్తున్నారు. అయితే అందులో కూడా సామాన్య శాస్త్రం(ఫిజిక్స్, కెమిస్ట్రీ), బయాలజీ(జీవశాస్త్రం) పరీక్షలను ఒకేరోజు వేరువేరుగా నిర్వహిస్తున్నారు. సామాన్య శాస్త్రం సైన్స్ పరీక్ష ముగిసిన తరువాత 15 నిమిషాల పాటు సమయం ఇచ్చి తరువాత బయాలజీ ప్రశ్నాపత్రంను ఇస్తారు. ఒకటే రోజు పరీక్షను నిర్వహించారు. అయితే గత ఏడాది జరిగిన పరీక్షల తీరును చూసిన తరువాత ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత వచ్చింది. సైన్స్‌ను ఒకరోజు, బయాలజీని ఒక రోజు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అలా నిర్వహిస్తే విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని.. విద్యార్థులు కూడా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీంతో ఈ ఏడాది పరీక్షల నిర్వహణకు సంబంధించి పాఠశాల విద్య ప్రభుత్వానికి ఎస్ఎస్‌సీ పరీక్షల నిర్వహణలో భాగంగా ఎస్ఎస్‌సీ పరీక్షలను 7 రోజులపాటు నిర్వహించాలని.. సైన్స్ పరీక్షను ఒక రోజు అలాగే బయాలజీని ఒకరోజు నిర్వహించాలని పేర్కొంటూ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించారు.

# లక్ష్మీనారాయణ కొత్త పార్టీ

**ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ పెట్టానన్న సిబిఐ మాజీ జెడి**



**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ సంచలన నిర్ణయం తీసుకున్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ. మానవహక్కుల సాధ, ఏపీ ప్రత్యేక హోదా లక్ష్యంగా ఒక రాజకీయ పార్టీని ఆయన స్థాపించారు. విజయవాడలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లక్ష్మీనారాయణ నూతన పార్టీ ఏర్పాటును ప్రకటించారు. సమస్య పరిష్కారం కావాలంటే పరిపాలన అవసరమని రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ అంబేద్కర్ అన్నారన్నారు. ఆయన స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 2019లో విశాఖలో లోక్‌సభకు పోటీ చేసామ న్నారు. మూడు లక్షలమంది తనకు అండగా నిలిచారన్నారు.ఆ తరువాత తాను రాష్ట్రమంతటా పర్యటించానన్నారు.అన్ని వర్గాల ఆకాంక్షలను తెలుసుకున్నానన్నారు.వారి ఆకాంక్షలకు అనుగుణంగా జైభారత్ నేషనల్ పార్టీ ఏర్పాటు అయిందన్నారు. ఇది పెట్టిన పార్టీ కాదు,పుట్టిందన్నారు.రాజకీయాలంటే ప్రజలను మోసగించడమనే పరిస్థితుల్లో సుపరిపాలన అని నిరూపించడానికి ఈ పార్టీ వచ్చిందన్నారు.శ్రమతో అద్భుతాలను సృష్టించాలనే ఆలోచన పార్టీలకు లేనందున రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హదా కోసం తమ పార్టీ కృషి చేస్తోందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాని తీసుకుని వస్తామన్నారు.రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో మన ప్రత్యేక హోదాను తెచ్చుకునే అవకాశం వచ్చినా ఎవ్వరు ఆ దిశలో ఎవ్వరు స్పందించలేదన్నారు.ఒకప్పుడు డాలరుతో మన రుపాయి ఉందన్నారు.ఇప్పుడు రుపాయిపై డాలర్ పెత్తనం చేస్తుందన్నారు.ఒకరు ఒకే నగరం అభివృద్ధి పేరిట డబ్బును దుర్వినియోగం చేసింది.రాష్ట్రంలో మానవ హక్కులు సరిగ్గా లేవన్నారు.ఉంటే తాము పార్టీ పెట్టామన్నారు.మన రాష్ట్రంలో నిరుద్యోగ కల్పన కోసం ప్రయత్నిస్తామన్నారు.గ్రామాల్లో ఆహర ఆధారిత పరిశ్రమలు పెడతామనా న్నరు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి తమ పార్టీ చర్యలు చేసుకుంటామన్నారు. పాలసీల సరిగ్గా లేనందునే తాము నూతన విధానంతో యువతకు ఉపాధి కల్పిస్తామ న్నారు. వారసత్వ పార్టీలను వ్యతిరేకిస్తామన్నారు. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలకు సురక్ష కల్పిస్తామన్నారు.ప్రజలకు భద్రత లేని పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు.ప్రజలు సురక్షితంగా ఉండటానిక తాము అండగా కల్పిస్తామన్నారు.ప్రజల్లో రేపటిపై ఆశ కల్పిస్తామన్నారు,మన పొరుగున ఉన్న భూటాన్ రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. అర్థబలం, అంగబలం లేనందున తాము నైతిక బలంతో ముందుకు వెళ్తామన్నారు.తాము ఎవ్వరికి గత పాలకులు అప్పులు చేసారన్నారు. తాము అప్పు, తప్పు చేయమన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో కారును ఢీకొన్న లారీ

**నలుగురు దుర్మరణం**

**దైవదర్శనానికి వెళ్తుండగా ఘటన**



శంకర్



భరత్



కాంతయ్య



చందన

**ఏటూర్‌నాగారం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఘోర రోడ్డు ప్రమాద ఘటనలో చూపరులను కంట తడిపెట్టించిన హృదయ విధారక సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన మంతెన శంకర్, మంతెన కాంతయ్య కుటుంబ సభ్యులతో వేములవాడ దైవ దర్శనానికి గురువారం రాత్రి బయలుదేరి వెళ్తుండగా, హన్మకొండ జిల్లాలోని ఎలుకతుర్తి మండలం, పెంచికల పేట గ్రామ శివారులో అర్ధరాత్రి కరీంనగర్ నుండి వస్తున్న లారీ కారును ఎదురుగా బలంగా ఢీ కొట్టడంతో కారు నుజ్జు నుజ్జై నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారిలో మం తెన శంకర్ (60), మం తెన భరత్ (26), మం తెన కాంతయ్య (68), మంతెన చందన (14)లు మృతి చెందారు. మిగత వారికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. వారిలో మంతెన రేణుక పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మృతదేహాలను ఏటూర్ నాగారం చేరుకోవడంతో కుటుంబీకులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. ఈ సంఘటనతో గ్రామంలో విషాదాఛాయలు నెలకొన్నాయి.

**రోడ్డు ప్రమాదంపై మంత్రి సీతక్క దిగ్భ్రాంతి**

రోడ్డు ప్రమాదంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు నలుగురు దైవ దర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వీరి మృతి పట్ల పంచాయతీ రాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎంజిఎంలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని వైద్యులనుమంత్రి సీతక్క ఆదేశించారు.

## ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ' నిరసన



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** పార్లమెంటులో ఒకేసారి మూకుమ్మడిగా ఎంపిలను సస్పెండ్‌చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపిలందరూ సేవ్‌డెమొక్రసీ పేరిట జంతర్‌మంతర్‌లో శుక్రవారం నిరసన ప్రదర్శన చేసారు. ఎన్సీపీ అధినేత శరద్‌పవార్, కాంగ్రెస్‌నుంచి మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి ఇతర ముఖ్య ప్రతిపక్ష నాయకులందరూ ఈ నిరసనలో పాల్గొన్నారు. 146 మంది విపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడంపై వీరంతా తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. సస్పెండ్‌చేసినరోజునే శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. కాంగ్రెస్ ఎంపిశశిథరూర్‌మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్నరాజకీయాల తీరును ప్రజలకు వివరించేందుకే ఈనిరసన అని పేరొనకన్నారు. ఇలాంటిప్రభుత్వాలు ప్రజాస్వామ్యంలో మనుగడ ప్రమాదకరమని వెంటనే ఈప్రభుత్వాన్ని గద్దెదించి ఇండియా కూటమికి అవకాశం ఇవ్వాలని థరూర్ పేర్కొన్నారు. నిరసనలో పాల్గొన్న ఎంపి కార్తీ చిదంబరం మాట్లాడుతూ ఈప్రభుత్వానికి తాము చేసిన చట్టాలకు ఎలాంటి నిరసన ఉండకూడదని, ఎలాంటిచర్చ ఉండకూడదన్న లక్ష్యంతోనే ఎంపిలను సస్పెండ్ చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారి మాట్లాడుతూ దేశంలోప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు వీలుగా దేశవ్యాప్తంగా అన్ని జాతీయవాద సంస్థలు సంఘాలు సమష్టిగా కృషిచేయాలన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమైతే మోడీప్రభుత్వానికి పతనం ఖాయమని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. 150 మంది ఎంపిలనుసస్పెండ్‌చేయడంద్వారా దేశంలో 60శాతం జనాభా వాణిని ప్రస్తుత ప్రభుత్వం అణిచివేసిందని ఎంపి రాహుల్ గాంధీ ఆరోపించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్ మాట్లాడుతూ సుమారు 22 గంటల ఎగువసభ సమయం వృధా అయిందని తరచూ అంతరాయాల కారణంగానే ఇలా జరిగిందని పేర్కొన్నారు.

# మరో అరుదైన రికార్డు!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టాయిలో ఇమేజ్ సొంతం చేసుకున్నారు.. హాలీవుడ్ దిగ్గజాల మెప్పును కూడ అందుకున్నారు. అంతేకాదు ఆస్కార్ కమిటీలో స్థానం సంపా దించిన నటుడిగా పేరొందారు. ఇంటర్నేషనల్ మ్యాగజైన్స్‌లో కూడ ఆయ న కన్పించారు.. తెలుగు సినిమాకు ఆస్కార్ రావటంలోనూ కీలకంగా నిలి చారు. ఈనేపథ్యంలో తాజాగా మరో ఘనత సాధించారు.. ప్రఖ్యాత ఏషియన్ వీక్లీ మ్యాగజైన్ ఈస్టర్న్‌ఐ 2023 పేరిట ప్రకటించిన టాప్ 50 ఏషియన్ స్టార్లలో ఎన్టీఆర్ స్థానం దక్కించుకున్నారు. ఈ జాబితాలో యంగ్ టైగర్‌కు 26వ స్థానం దక్కింది. ఏషియన్ వీక్లీ న్యూస్ మ్యాగజైన్ బ్రిటల్‌లో పాపులారిటీ కలిగి ఉంది... టాలీవుడ్ నుంచి ఈ ఘనత సాధించిన ఏకైక తెలుగు నటుడిగా, భారతీయుడుగా ఎన్టీఆర్ రికార్డు సృష్టించారు.

# తొలిరోజే మైండ్ బ్లాక్

షారూఖ్‌ఖాన్ ఈ ఏడాది కంబ్యాక్ ఇచ్చారు.. దాదాపు అయిదేళ్ల అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన ఈ ఏడాది పఠాన్, జవాన్ సినిమాలతో బాక్సా ఫీసుని షేక్ చేశారు. పఠాన్ వెయ్యికోట్ల కలెక్ట్ చేస్తే జవాన్‌న అంతకుమించి 1150 కోట్ల వసూళ్ల రాబట్టి ఇండియన్ బాక్సాఫీసు హిస్టరీలోనే ఒకే



ఏడాది రెండు వెయ్యి కోట్ల కలెక్షన్స్ అందుకున్న హీరోగా క్రేజ్‌ను సంతరించుకున్నారు. కాగా గురు వారం ప్రేక్షకులు ముందుకు వచ్చిన డంకీ మూవీ కొన్నిచోట్ల నెగిటివ్ టాక్‌ని మరికొన్ని చోట్ల డివైడ్ టాక్‌ను సొంతం చేసుకుంది... ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో రిలీజ్ అయిన డంకీ మూవీ తొలిరోజున రూ.30 కోట్ల కలెక్షన్లు ఉంటుందని ట్రేడ్ వర్గాల సమాచారం..

# 'ప్రేమకు జై' టీజర్ లాంచ్

ఈశ్వర పరమేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై అనసూర్య నిర్మించినచిత్రం ప్రేమకు జై... గ్రామీణ నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నూతన నటీనటులతో శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో ఈచిత్రం రూపొందింది.. యంగ్ టాలెంటెడ్ అనిల్ బురగాని, ఆర్ జ్వలిత హీరో హీరో యిన్లుగా, ప్రతినాయకుడిగా దుబ్బాక భాస్కర్ నటించారు. పోస్ట్‌ప్రొడక్షన్ పూర్తిచేసుకున్న ఈ



చిత్రంనూతన సంవత్సరంలో విడుదల కానుంది.. తాజాగా ప్రఖ్యాత లిరిక్ రైటర్ శివశక్తి దత్త చేతులమీదుగా పోస్టర్, టీజర్‌ను రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు..యంగ్ టాలెంట్ బాగా చేశారన్నారు. నూతన నటీనటులు చాలా అద్భుతంగా నటించారని, డైరెక్షన్ చాలాబాగుందని అన్నారు. టీ జర్ చాలా బాగుందన్నారు. చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అనితెలిపారు. ఈచిత్రం లో అవకాశం ఇచ్చిన దర్శక,నిర్మాతలకు హీరోయిన్లు తమ కృతజ్ఞతలుతెలిపారు.

# స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ లాక్

ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో విడుదలైన తాజా చిత్రం సలార్ సీజ్ ఫైర్.. ఇండియాస్ బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చి సాలిడ్ టాక్ అందు కుంది.. ఈచిత్రం పోస్ట్ థియేట్రికల్ రిలీజ్ ఓటిటికి సంబంధించిన డిటెయిల్స్ ఇపుడు కన్ఫర్మ్ అయ్యింది అయితే ఈసినిమా ఓటిటి హక్కులను దిగ్గజ స్ట్రీమింగ్‌సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం



చేసుకుందని తెలిసింది. దీంతో సలార్ థియేటర్ల తర్వాత ఇందులో వీక్షించే అవకాశం వచ్చింది.. రవి బస్కర్ సంగీతం అందించిన ఈచిత్రాన్ని హోంబలే ఫిల్మ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సంగతి విదితమే.

# 'సైంధవ్' ముచ్చట్లు...



విక్టరీ వెంకటేష్ హీరరోగా యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా పాన్‌ఇండియన్ యాక్షన్ థ్రిల్లింగ్ ఎంటర్ టైనర్ సైంధవ్... ఈచిత్రంలో శ్రద్ధా శ్రీనాధ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై బోయినపల్లి వెంకట్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్‌లుక్ టీజర్, రెండు పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి... మూవీ నుంచి థియేట్రికల్ ట్రైలర్ ను జనవరి మొదటివారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని టాక్. నవాజుద్దీ సిద్ధిఖీ ఇందులో విలన్‌గా కన్పించను న్నారు.. సైంధవ్ మూవీ అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జనవరి 13న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




స్టార్ హీరోయిన్లలోమంచి ఇమేజ్ తెచ్చుకున్నభామ తాప్సీ పన్ను.. ఈ పంజాబీ బ్యూటీ తెలుగులో ఝుమ్మంది నాదం చిత్రంలో నటించింది.. ఆపై గ్లామర్ క్వీన్‌గా స్టార్ హీరోలతో కలసి పలు చిత్రాల్లో మెప్పించింది.. బాలీవుడ్‌లో బేబీ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.. మొదటి సినిమా సక్సెస్‌తో వెనక్కి తిరిగి చూసుకోలేదు.. అదే సమయంలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలు కూడ చేసింది.. ఇక డంకీ చిత్రంలో ఏకంగా షారూక్ సరసన నటించి బాలీవుడ్‌లోట్రేడ్

# స్కూల్ డేస్‌లోనే ప్రేమ కష్టాలు..



మార్క్‌ను క్రియేట్ చేసింది.. కాగా డంకీ ప్రమోషన్లలో ఆమె తన జీవితంలో జరిగిన ఆసక్తికర విషయాలను వెల్లడించింది.. తాను స్కూల్‌డేస్ లో తొమ్మిదో తరగతిలో ఉన్నపుడు తనకంటే సినీయర్‌ను ప్రేమించానని తెలిపింది.. మొదట్లో అతను కూడ నాపై ఇష్టం చూపించేవాడని, తర్వాత చదువు డిస్టర్బ్ అవుతుందని దూరం పెట్టాడని తెలిపింది. అంతటితో ఆగకుండా బాగా చదవుకోమని నాకు సలహా ఇచ్చాడని చెప్పుకొచ్చింది.. అలా ఫస్ట్‌లవ్‌లో ఫెయిల్ అయ్యాక ఆ బాధ నుంచి బయటకు రావటానికి చాలా సమయం పట్టిందని తాప్సీ పేర్కొంది. ఈ ముద్దుగుమ్మచెప్పిన సంగతులు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

# 'ఆస్కార్' రేస్ నుంచి అవుట్!

తాజాగా '2018' మూవీ అందరినీ ఎంతో ఆకట్టుకుని గ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా నిలిచింది. ఈచిత్రం మేనెలలో రిలీజ్ అయిన సంగతి విదితమే.. ప్రేక్షకులను ఆకట్టుకోవటమే కాకుండా బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్ల కూడ రాబట్టుకుంది..అంతేకాదు పలు జాతీయ అవార్డులను కూడ సొంతం చేసుకుంది.. ఈచిత్రం 96వ అకాడమీ అవార్డుల కోసం పంపిన విషయం తెలిసిందే.. బెస్ట్‌ఫిల్మ్



కేటగిరీలో ఈసినిమా షార్ట్‌లిస్ట్ కాలేదు.. 2018 అంతర్జాతీయ ఫీచర్‌ఫిల్మ్ కేటగిరీలోచోటు దక్కించు కోలేక అభిమానులను ఒకింత నిరుత్సాహపరిచింది.. ఈ థ్రిల్లర్ మూవీలో లాల్, నరేన్, అపర్ణ బాలమురళి,కళాయిరసన్, అజు వర్గీస్ తదితరులు నటించారు. ఈచిత్రానికి జేడ్ ఆంథనీ జోసఫ్ దర్శకత్వం వహించారు.. వేణు కున్నప్పిల్లి,సికె పద్మకుమార్, అంటో జోపఫ్ నిర్మించారు.

# అది నా అదృష్టం...

బాలీవుడ్ స్టార్‌భామ రాణీముఖర్జీ గురించి పరిచయం చేయాల్సిన అక్కర్లేదు.. సెకండ్ ఇన్నింగ్స్ లో కూడ ఈ సీనియర్ నటి దూసుకుపోతుంది.. వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తుంది. ఎక్కువగా లేడీ ఓరియెంటెడ్ కథల్లోనూ కన్పిస్తోంది... అపుడప్పుడు ఆమె అనుభవం తాజా పరిస్థితుల్ని ఉద్దేశించి హీరోయన్లకు కొన్ని విలువైన సలహాలు ఇస్తోంది.. కాగా ఆమె కెరీర్ భారీ విజయంసాధించిన 'బ్లాక్' మూవీ గురించి గుర్తుచేస్తోంది.. ఈసినిమా ఆమె కెరీర్‌లో ఓ



మైలురాయిగా నిలిచింది.. అందులో నటనకు ప్రశంసలు దక్కాయి...సంజయ్‌లీలా భన్సాలీ డైరెక్షన్‌లో తెరకెక్కిన మూవీలో నాటి సంగతులు గుర్తుచేసుకుంది..బ్లాక్‌లో అమితాబ్ సార్‌తో తెరను పంచుకోవటం నా అదృష్టం అని పేర్కొంది.. ఆ సినిమా నన్ను ఓ మంచి నటిగానే కాదు.. ఒక దృఢమైన వ్యక్తిగా మలిచిందని, షూటింగ్ సమయంలోఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానని పేర్కొంది.

# ఆకృతి ఆధ్వర్యంలో 24న కృష్ణవేణి శతవసంతం మహోత్సవం

కృష్ణవేణి అపురూపమైన అందమైన నటి, గాయని, నిర్మాత, స్టూడియో అధినేత్రిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తింబడ్డారు.. నటిగా, గాయనిగా, పలు బాధ్యలు చేపట్టిన ఆమె ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు గర్వించే సినీ విధషీమణి అని ప్రముఖ నిర్మాత తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ కార్యదర్శి టి.ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం ఫిల్మ్‌నగర్‌లోని ఫిల్మ్‌ఛాంబర్‌లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి అధ్యక్షుడు సుధాకర్, నిర్మాత అనురాధా దేవి,సీనియర్ పాత్రకేయుడు భగీరథతో కలిసి మీడియాతో మాట్లాడారు.. ఆకృతి ఆధ్వర్యంలో సాంస్కృతిక బంధు సారపల్లి



కొండలరావు సౌజన్యంతో డిసెంబర్ 24న నిర్వహించే కృష్ణవేణి శత వసంత మహోత్సవానికి సంబంధించిన ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు.. ఎన్టీఆర్ లాంటి మహానటుడికి మన దేశం మొదటి అవకాశంగా వేషం ఇచ్చారన్నారు.. అంతేకాదు మహానటుడు ఎన్టీఆర్ అన్నారు. ఏఎన్నార్‌తో కలసి మొదటిసారిగా పల్లెటూరి పిల్ల నిర్మించారని అన్నారు.ఎస్వీరంగారావు, సూర్యకాంతం, అంజలీ దేవితో పాటు సంగీత దర్శకుడు ఘంటసాలను మొదటిసారి పరిచయం చేసిన ఘనత కృష్ణవేణిదే అని అన్నారు. ఆకృతిసుధాకర్ మాట్లాడుతూ, ఈనెల 24న ప్రసాద్ లాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో ఆకృతి నిర్వహించే ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరుకానున్నారని తెలిపారు. ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్‌తోపాటు సినీ ప్రమఖులు మురళీమోహన్, బ్రహ్మానందం, జయ సుధ, రోజారమణి, నగరిగారి ప్రీతమ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి బరిలో లేనట్టే?!



సౌత్ ఇండియా సూపర్‌స్టార్ రజనీకాంత్ ముఖ్యపాత్రలో నటించిన చిత్రం లాల్ సలాం.... ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో నటులు విష్ణు, విశాల్, విక్రాంత్ సంతోష్ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈసినిమాను మేకర్స్ సంక్రాంతి బరిలో లాక్ చేశారు. అయితే డేట్‌ను ఇంకా కన్ఫర్మ్‌చేయలేదు.. కానీ సంక్రాంతి రేస్‌కు ఫిక్స్‌చేశారు.. కానీ ఇపుడు ఈ బరిలో నుంచి లాల్ సలాం తప్పుకుందనే బజ్ విన్పిస్తోంది.. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.. ఇప్పటికే సంక్రాంతి బరిలో చాలా సినిమాలు రాబోతున్నాయి. అన్ని సినిమాలకు కూడ టైట్ పరిస్థితి ఏర్పడిందనే టాక్స్ వస్తోంది..

# సుమన్‌చే 'విక్టర్' టైటిల్ లోగో లాంచ్

అమేజింగ్ గ్లోబల్ మూవీ మేకర్స్ పతాకంపై విక్టర్ ది నెక్స్ గాడ్.. టైటిల్‌లోగో లాంచ్ ఈవెంట్‌ను ఫిల్మ్‌ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నటుడు సుమన్ విచ్చేసి మూవీ టైటిల్‌ను లాంచ్ చేశారు. దర్శకుడు ప్రీతమ్ మాట్లాడుతూ, ఇదొక మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ అని, ప్రపంచంలోనే మొటిస్థానంలో తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఉందన్నారు..4కోట్ల బడ్జెట్‌తో ఈసినిమా రానుందని తెలిపారు. మరిన్ని వివరాలు




త్వరలో తెలియజేస్తామన్నారు. ప్రొడ్యూసర్ వడ్లపట్ల చౌదరి మాట్లాడుతూ, ప్రీతమ్‌ను తానే ఇంట్రడ్యూస్ చేశానని, సింగిల్ లైన్ స్టోరీ నచ్చి చాలా మంది రియల్టర్స్ సపోర్టుగా వచ్చి సినిమా చేయటం జరిగిందన్నారు.. ఈసినిమాతో ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంటాడని అన్నారు. కార్యక్రమంలో లయన్ వెంకట్‌మాట్లాడుతూ, ఎంతో సీనియర్ నటుడైనా ఇలా ప్రమోషన్స్‌లో పాల్గొనటం ఆయన గొప్పతనానికి నిదర్శనం అన్నారు. యంగ్‌స్టర్స్ ఇండస్ట్రీకి రావాల్సిన అవస రం ఉందన్నారు. కొత్తదనంతో కలిపిన మంచి సబ్జెక్టు ఉంటే డిఫనెట్‌గా ఆదరిస్తారని అన్నారు. కారక్రమంలో చిగోటి ప్రవీణ్,వేణుగోపాలాచారి, నటుడు సుమన్ తదితరులు యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ తెలిపారు.

# స్వర్గలోక ప్రాప్తిని ప్రసాదించే వైకుంఠ ఏకాదశి



మనకు ఏడాది సమయం దేవతలకు ఒక్క రోజుతో సమానం. మనకు 6 నెలలు దేవతలకు పగలు, మరో ఆరు నెలలు రాత్రి, అంటే దక్షిణాయనం అంతా దేవతలకు ఉత్తరాయణం అంతా పగలుగా చెబుతుంటారు. ఈ విధంగా వైకుంఠ ఏకాదశి రోజున దేవతలకు రాత్రి సమయం ముగుస్తుంది. మహావిష్ణువు నిద్ర నుంచి లేచి వైకుంఠ ద్వారం, స్వర్గ ద్వారాలు కూడా తెరుచుకున్న రోజు కూడా ఇదే. అలాగే ఇలాంటి ఏకాదశిలు సంవత్సరానికి 24 వస్తాయి. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే సుద్ధ ఏకాదశిని వైకుంఠ ఏకాదశి కోటి ఏకాదశి మోక్ష ఏకాదశి, స్వర్గ ఏకాదశి, ఉత్తరద్వార దర్శన ఏకాదశి అని అనేక పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సులోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ఈ ముక్కోటి ఏకాదశి వస్తుంది. ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనం మీద మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తాడు. అందుకే దీనికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చింది. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రతను సంతరించుకున్నందువల్ల కూడా దీనిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ముక్కోటి ఏకాదశి నాడే హాలాహలం, అమృతం రెండూ పుట్టాయి. ఈ రోజున శివుడు హాలాహలం మింగాడు. మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు భగవద్గీతను అర్జునుడికి ఇదే రోజున ఉపదేశించాడని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున ప్రతి దేవాలయంలో ఉత్తరం వైపున ఉన్న ద్వారం నుంచి ప్రవేశం కల్పిస్తారు. కాబట్టి ' ఉత్తర దర్శన ఏకాదశి' అని కూడా పిలుస్తారు. ఇంకా ఇలా దర్శించుకున్న వారికి పునర్జన్మ ఉండదని మోక్షదాయకమే అని వేదవాక్కు. అందుకే దీనికి 'మోక్షద ఏకాదశి' అని కూడా పేరు వచ్చింది. అలాగే ఈ రోజున భక్తి ప్రపత్తులతో స్వామిని దర్శించుకున్న వారికి నేరుగా స్వర్గలోక ప్రాప్తి లభిస్తుంది. కాబట్టి దీనిని స్వర్గఏకాదశి అని కూడా పిలుస్తారు.

పురాణాల ప్రకారం పూర్వకాలం 'మురా' అనే రాక్షసుడు ఉండేవాడు. శ్రీ మహావిష్ణువు నుంచి రూపాన్ని సంతరించుకున్న ఈ రాక్షసుడు దేవతలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తుండేవాడు. ఈ రాక్షసుడు దురాగతాలను భరించలేక దేవతలందరూ కలిసి శ్రీమహావిష్ణువు వద్దకు వెళ్లి 'స్వామి మేము ఆ రాక్షసుడి అకృత్యాలను భరించలేకపోతున్నాము. అలాగని మీరు ప్రసాదించిన రూపం సంతరించుకున్న వాడు కావడంతో మేము ఆ రాక్షసుడిని ఏమీ చేయలేకపోతున్నాం. అని తమ బాధని విష్ణువుకు విన్నవించుకున్నారు. ఇలా దేవతామూర్తులు పడుతున్న బాధలు విని కించిత్ బాధపడ్డాడు. విష్ణు భగవానుడు ఎలాగైనా మురుడిని సంహరించాలని అనుకుంటాడు. తాను మురుడికి ప్రసాదించిన శక్తులు కారణంగా మురిడిని సంహరించడం అంత తేలిక కాదు అని గ్రహించాడు. విష్ణువు ప్రత్యేక అస్త్రంతో అతని సంహరించాలని అనుకొని బదరిక శ్రమంలోని హైమావతి గుహలోకి వెడతాడు. ఆ గుహలో ఆస్త్రాన్ని పొందేందుకు తగిన పథకం సిద్ధం చేస్తుంటాడు. ఈ విషయం తెలుసుకున్న రాక్షసుడు విష్ణువును సంహరించాలని హైమావతి గుహలోకి ప్రవేశిస్తాడు. లోపలికి వచ్చి దాడి చేయబోయే సమయానికి శ్రీ మహావిష్ణువు శరీరం నుంచి ఒక స్త్రీ శక్తి ప్రత్యేక్షమై తన కంటి చూపుతోనే మురుడిని సంహరిస్తుంది.



ఈ దృశ్యం మొత్తాన్ని తన అంతరంగంతో గమనించిన విష్ణువు నీకు ఏం వరం కావాలో కోరుకోమని స్త్రీని అడుగుతాడు. 'స్వామి నాకు ఏకాదశి అనే పేరుతో పాటు, సంవత్సరంలోని 24 ఏకాదశుల్లో ఈ రోజుని అత్యంత శక్తివంతమైన సుదినంగా చేసి అనుగ్రహించమని వేడుకుంటుంది ఆ స్త్రీ. ' నీ కోరిక నెరవేరే విధంగా ధనుర్మాస శుక్ల ఏకాదశి నాడు నేనే స్వయంగా వెళ్లి భక్తజన కోటిని సందర్శించి నియమ నిష్టలతో ఉపవాసం చేసి నన్ను పూజించిన వారికి వైకుంఠ ప్రాప్తి తప్పక కలుగుతుందని అభయమిస్తాను అంటాడు అందుకు ఎంతో సంతోషించి ఆ స్త్రీ శక్తి స్వామిలో ఐక్యమైపోతుంది. శనివారం మహా విష్ణువుకు ఎంతో ప్రీతికరమైన రోజు. ఈ సంవత్సరం ముక్కోటి ఏకాదశి ఈ రోజు అంటే శనివారం రోజున వచ్చింది. ఇలాంటి రోజున ముక్కోటి ఏకాదశి రావడం వల్ల సర్వ శుభాలను ఇస్తుంది. ఈ రోజున నియమనిష్ఠలతో పూజలు చేసే వారికి పుణ్యఫలాలతోపాటు కార్యసిద్ధి చేకూరుతుంది. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో 21 రోజుల పాటు జరుగుతాయి. దీనిలో మొదటి భాగాన్ని ఉదయం పూజ అంటే 'పాగల్‌పట్టు' అని, రెండవ భాగాన్ని రాత్రిపూజ అంటే 'ఇరపట్టు' అని పిలుస్తారు. విష్ణుమూర్తి అవతారమైన రంగనాథ స్వామిని ఈ రోజు వజ్రాలతో చేసిన వస్త్రాలతో అలంకరించి వెయ్యి స్తంభాల ప్రాంగణంలోని వైకుంఠ ద్వారం నుంచి తీసుకువచ్చి అక్కడ భక్తుల దర్శనార్థం ఉంచుతారు. ఆలయానికి అనుకొని ఉన్న వైకుంఠ ద్వారాన్ని తెరచి ఉంచుతారు. ఈ ద్వారం గుండా వెడితే వైకుంఠ ప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. అలాగే తిరుపతిలని వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కూడా వైకుంఠ ద్వార దర్శనం ఉంటుంది. ఏకాదశి ముందు రోజు అంటే దశమినాటి రాత్రి ఏకాంత సేవ అనంతరం బంగారు వాకిలి మూసివేస్తారు. ఏకాదశి తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుపెట్టి మరుసటి రోజు ద్వాదశి రాత్రి ఏకాంత సేవ వరకు శ్రీవారి గర్భాలయానికి ఆనుకుని వైకుంఠ ద్వారాన్ని తెరచి ఉంచుతారు. భక్తులు విశేషంగా వచ్చి ఈ ద్వారాన్ని దర్శించుకుని పుణ్య ఫలాలు పొందుతారు. వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసముండి నియమ నిష్ఠలతో వ్రతమాచరించిన వారికి సర్వ శుభాలు కలిగి వైకుంఠ ప్రాప్తి లభిస్తుంది. ఈ రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నానమాచరించాలి. తెలుపు పట్టు వస్త్రాలు ధరించాలి. పూజా మందిరాన్ని ఇంటిని శుభ్రం చేసుకోవాలి. పూజా మందిరం దగ్గర రంగవల్లులతో అలంకరించాలి. పూజా మందిరంలో విష్ణుమూర్తిని, వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమలను ఉంచి అలంకరిస్తారు. పసుపు అక్షితలు, తులసి దళాలు, తామర పువ్వులు, నైవేద్యానికి పాయసం, రవ్వ లడ్డు, పండ్లు సిద్ధం చేసుకుంటారు. జాజిపూలతో పూజ చేస్తే చాలా మంచిది. గోవింద నామాలు చదువుతూ తులసి దళాలతో పూజించాలి. మట్టి ప్రవిదలో కానీ పిండి ప్రమిదలో కానీ దీపారాధన చేయాలి. ఈ రోజు ఉపవాసం ఉన్నవారు బియ్యంతో చేసిన పదార్థాలు తినకూడదు. ఈ ముక్కోటి లేదా వైకుంఠ ఏకాదశి రోజున ఉపవాసం ఉంటే 23 ఏకాదశలు ఉపవాసం ఉన్నట్లే. ఈ రోజు 'ముర' అనే రాక్షసుడు బియ్యంలో నివాసం ఉంటాడు. అందువల్ల బియ్యంతో చేసిన పదార్థాలు కాకుండా పళ్ళు, పాలు, గోధుమ రవ్వతో చేసిన పదార్థాలు తీసుకుంటే మంచిది. అలాగే దేవాలయానికి వెళ్లి వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే అన్నింట శుభపరిణామాలే ఉంటాయి. ఈ రోజు రాత్రికి జాగారణ చేస్తూ 'ఓం నమో నారాయణాయ' అని జపిస్తుంటే విష్ణుమూర్తి అనుగ్రహం తప్పక లభిస్తుంది. ఇలా ఏకాదశి రోజు వ్రతమాచరించి మరుసటి రోజు ఉదయం తలస్నానం చేసి పూజాధి కార్యక్రమాలు పూర్తిచేసి పిండి వంటలతో నివేదన చేయాలి. దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకుని వచ్చి ద్వాదశ తిథి వచ్చాక భోజన కార్యక్రమంతో వ్రత దీక్షని విరమించాలి. ఇలా ముక్కోటి ఏకాదశి రోజున పూజా, జపం ధ్యానం , ఉపవాసం మొదలైన సాధనల ద్వారా మనసు మాధవునిపై లగ్నం చేస్తూ వ్రతమాచరిస్తే ప్రతి ఒక్కరు జ్ఞానవంతులు అవుతారు. ఫ్రెండ్స్ అందరికీ ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు.

**- పింగళి భాగ్యలక్ష్మి**

# 7వ పాశురం

కీశుకీశెన్టెంగుమ్ ఆనై చ్చాత్తన్, కలన్దు
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో పేయ్‌ప్పెణ్ణే !
కాశుమ్ పిఱప్పుమ్ కలకలప్ప కైపేర్తు,
వాశనఱుంగుళల్ అయ్‌చ్చియర్, మత్తినాల్
ఓశైప్పడుత్త త్తయిరరవమ్ కేట్టిలైయో !
నాయగప్పెణ్ పిళ్లాయ్! నారాయణన్ మూర్తి,
కేశవనైప్పాడవుమ్ నీకేట్టే కిడత్తియో,
తేశముడైయాయ్! తిఱవేలో రెమ్బావాయ్

**భావం:** 'పేయ్‌ప్పెణ్ణే' అంటే పిచ్చి పిల్లా! అని అర్థం మిగిలిన భగవద్భక్తులతో కలువకుండా ఒంటరిగా భగవంతుని

## తిరుప్పావై

అనుభవించుటయే పిచ్చితనం. గోపిక అట్టి పరిస్థితిలో ఉన్నది. కనుక అది తగదు. అందరితో కలుపుమని పిలుస్తుంది ఆండాళ్. చాలామందిని చూస్తుంటాం. భగవంతుని అనుగ్రహమంతా తమపైనే పడిపోవాలని తమకొక్కరికే బోలెడంత భక్తి ఉన్నట్లు, పక్కనున్న వారందరినీ తోసేస్తుంటారు. అది తప్పు. ఇంకా కొందరు ఆచార్యుల వద్ద అందరి గురించి ఏదో ఒక విధంగా చెడు మాటలు చెప్పి వారు మనకొక్కరికే సొంతం అయిపోవాలనీ ఆలోచిస్తుంటారు. ఇలా చేసే వాళ్లంతా పిచ్చివాళ్లే. ఇంకా పైగా బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే అండాళ్‌కు బుద్ధి పూర్వకంగా కావాలని తెలిసే ఇలా ప్రవర్తిస్తే ఆండాళ్‌కు ఇష్టముంటుందా!

**ఫలం:** జ్ఞానంతో కూడిన భక్తి ❑



## చెలి చిట్కా



నోటిపూతతో బాధపడుతున్నప్పుడు.. దానిమ్మ గింజలకు కాస్త చక్కెర కలుపుకొని తింటూ, నోట్లో చప్పరిస్తూ ఉంటే ఆ సమస్య తగ్గుతుంది. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో రికెట్స్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల్లో రికెట్స్ దీన్నే దొడ్డి కాళ్ల వ్యాధి, రాచైటిస్, ఇంగ్లీష్ డిసీజ్ అని అంటారు. రికెట్స్ రికెన్ అనే ఆంగ్ల పదం నుండి, రాచైటిస్ రాచిటస్ అనే గ్రీకు పదం నుండి వచ్చింది. దీన్ని ఒకటవ శతాబ్దంలో సోరనియస్ ఆఫ్ ఎఫెసస్ అనే గ్రీకు ఫిజిషియన్ మొదట గుర్తించడమైంది. 1857లో జాన్ స్నో ఈ వ్యాధికి రికెట్స్ అని పేరు పెట్టడమైంది.

ఇది పిల్లల్లో వచ్చే ఎముకలు, కీళ్ళ వ్యాధి, ముఖ్యంగా 6-36 నెలల పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. ఇది ఆసియా ఆఫ్రికా దేశాల్లో ఎక్కువగా, అభివృద్ధి చెందిన యూరోప్ దేశాల్లో తక్కువగా కనిపిస్తుంది. ఇండియాలో ప్రతి సంవత్సరం 5వేల కేసుల్ని గుర్తించడమైంది. ఇది విటమిన్ డి లోపం వల్ల, ఎముకల ఎదుగుదలకు అవసరమైన కాల్షియం., ఫాస్పరస్ మినరల్స్ లోపం వల్ల వస్తుంది. ఇది పిల్లల్లో పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధిగా పరిగణిస్తారు.

**కారణాలు :** పిల్లల చర్మానికి సూర్యకాంతి సరిగా అందకపోవడం, ఊబకాయం, పగలు ఇంట్లో ఎక్కువగా ఉండేవారు, తల్లిపాలు ఎక్కువ రోజులు త్రాగే పిల్లలు పాలలో విటమిన్ డి ఉండదు. కిడ్నీ, కాలేయం, ఫిట్స్ హెచ్ఐవికి వాడే మందుల వల్ల నెలలు నిండకుండా పుట్టేవారిలో, పొగమంచు, శీతల ప్రాంతాల్లో నివశించే పిల్లల్లో విటమిన్ డి లోపం వల్ల రికెట్స్ వస్తుంది. ఆహారంలో కాల్షియం, ఫాస్పరస్ లేకపోవడం ముఖ్యంగా శాఖాహారుల్లో, సీలియాక్ డిసీజ్, ఐబిఎస్ సిస్టిర్ ఫైబ్రోసిస్, కిడ్నీ ప్రాబ్లమ్స్, లాక్టోజ్ ఇంటాలరెన్స్ అల్సరేటివ్ కలైటిస్ వంటి జీర్ణకోశ వ్యాధులున్నప్పుడు మెటబాలిజమ్ లోపం, అరుగుదల లోపం ఉన్నప్పుడు ఈ వ్యాధి రావడాన్ని అక్వైర్డ్ లేదా న్యూట్రిషనల్ రికెట్స్ (89%) అంటారు. కాల్షియం లోపం వల్ల వచ్చే ఈ వ్యాధిని కాల్సిఫినిక్ రికెట్స్ అంటారు. ఫాస్పరస్ లోపం వల్ల వచ్చే ఈ వ్యాధిని ఫాస్ఫోపెనిక్ రికెట్స్ అని అంటారు. అరుదుగా జెనిటిక్ కారణాల వల్ల , వంశపారం పర్యంగా తల్లి గర్భిణీగా ఉన్నప్పుడు కాల్షియం లోపం వున్నప్పుడు పుట్టుకతో రికెట్స్ రావడాన్ని ఇన్‌హెరిటెడ్ లేదా కంజెనిటల్ రికెట్స్ అని అంటారు.

**వ్యాధి లక్షణాలు :** పిల్లలు ఎదుగుదల తక్కువగా ఉండడం వల్ల పొట్టిగా ఉంటారు. దంతాలు, నడక రావడం అలస్యంగా ఉంటుంది. దంతాలు వచ్చిన ఎనామిల్ లేకపోవడం, పుచ్చిపోవడం ఉంటుంది. కాళ్ళు వంగిపోయి ఉండడం వల్ల నడకలో తేడా ఉంటుంది. కాళ్ళు వంగిపోయి ఉండడం వల్ల నడకలో తేడా ఉంటుంది. వెన్నెముక, పెల్విస్, కాళ్లల్లో నొప్పులు, ముట్టుకరన్న బాధగా ఉండి తిమ్మిర్లు ఉంటాయి. మోటార్ నర్వ్ స్కిల్స్ తక్కువగా ఉంటాయి. కండరాలు బలహీనత వల్ల పటుత్వం లేక పడిపోతుంటారు. దొడ్డి కాళ్ళు, మడిమలు, మణికట్టు పెద్దగా మందంగా ఉంటాయి. ఛాతీ ముందుకు పొడుచుకొని రావడం వల్ల దీన్ని పిజియన్ చెస్ట్ అంటారు. ప్రక్క టెముకల్లో వాపు, నొప్పి, ఉంటుంది . నిద్రా సమస్యలు అజీర్తి, విరేచనాలు లేదా మలబద్ధకంతో కాలేయ సమస్యలు, పొట్ట ఉబ్బరం, తలనొప్పి, నరాల సమస్యలు వంటి వ్యాధి లక్షణాలుంటాయి.



**రిస్క్ :** నల్లజాతి పిల్లలు, గర్భిణీ స్త్రీల, శాఖాహారులు, మంచు ప్రాంతాలవారు, తల్లిపాలు ఎక్కువ రోజులు త్రాగే వారు దీర్ఘకాలిక వ్యాధులకి మందులు వాడేవారు, పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** పెరుగుదల లోపించి, తూని, వెన్నెముక వంపు వంటి వెన్నెముకలోపాలు, ఎముకలు పెళుసుగా, మెత్తగా ఉండి విరగడం, బోలు వారడం వంటి ఎముక సమ్యలు దంతాలు సకాలంలో రాకపోవడం, పుచ్చిపోవడం వంటి దంత సమస్యలు, ఫిట్స్, కండరాల స్పాజిమ్స్, పెల్విక్ డిఫార్మీటిస్ బట్టతల, హైడ్రోసెఫలిస్, ఇంట్రా క్రేనియల్ హైపర్ టెన్షన్, న్యూమోనియా వంటి శ్వాసకోశ ఇబ్బందులు కిడ్నీ స్టోన్స్, గుండె డామేజ్ కావడం, మరణం వంటి అనేక కింపికేషన్స్ ఏర్పడతాయి. ❑







# అందమైన జిలేబీ నగ !

ఒకప్పుడు ప్రాచుర్యంలో ఉన్న లింక్ చైన్ల నగలు ఇప్పుడు సరికొత్త సొగసులద్దుకొని మార్కెట్‌లోకి వస్తున్నాయి. కుందన్లు, కెంపులు, పచ్చలు వంటి వాగితో ఇప్పటి తరం మెచ్చేట్టుగా మరింత ఆకర్షణీయంగా సిద్ధం చేస్తున్నారు తయారీదారులు. గుండ్రంగా చుట్టినట్టుగా ఉండి మగువల మనసు దోచేస్తున్న ఈ జిలేబి నగ ఒక్కటి పెట్టుకుంటే చాలు ప్రత్యేక సందర్భాలు, శుభకార్యాల్లో నిండుగా కనిపిస్తారు.











# ఆవాలతో నొప్పులు మాయం!

ఆవాలను, ఆవ పిండిని రకరకాల వంటకాల్లో వేసుకుని తినడం అందరికీ తెలిసిందే. అయితే ఇవి శరీర లోపలి ఆరోగ్యానికి ఎంత మంచివో, శరీరం పైభాగంలో తలెత్తే రకరకాల నొప్పులు, అలసిన కండరాలకు మంచి మందులా పని చేస్తాయంటున్నారు భారత సంప్రదాయ వైద్య నిపుణులు. స్నానం చేసే ముందు నీళ్లల్లో రెండు టేబుల్‌స్పూన్ల ఆవ పొడితో పాటు కొద్దిగా ఎప్సమ్ సాల్ట్‌ను నీళ్లలో వేసి ఆ నీళ్లతో స్నానం చేస్తే నొప్పులు పోతాయి. ఆవాల్లో ఉండే సల్ఫర్ శరీరంపై చర్మ ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. నొప్పి, వాపును తగ్గిస్తుంది. చర్మంలో రక్తప్రసరణ బాగా జరిగేలా చూస్తుంది. కీళ్ల నొప్పులు, కండరాల అలసట నుంచి సాంత్వన పొందుతారు. ❑



# ముత్యాల ముగ్గు


15 చుక్కలు
8 వచ్చే వరకు
మధ్య చుక్కలు





కాసర సింధు
జంగారెడ్డి గూడెం, తూ. గో

15 చుక్కలు
3 వరుసలు
3 వచ్చేవరకు సరి






యర్ర, పద్మావతి
బుచ్చిరెడ్డి పాళెం , నెల్లూరు

# బనానాతో బర్ఫీ..

**తయారీకి కావల్సినవి :**
అరటిపండ్లు-2 (చిన్న చిన్న ముక్కలుగా తరిగి మిక్సీ పట్టుకోవాలి)
కొబ్బరికోరు - ఒకటిన్నర కప్పులు, నెయ్యి - 3 టేబుల్ స్పూన్లు,
మిల్క్ పౌడర్-1 కప్పు, బెల్లం తురుము (జాంరగీ)-ముప్పావు కప్పు,
ఏలకుల పొడి- అరటీస్పూన్ (అభిరుచిని బట్టి),చిక్కటిపాలు - పావు కప్పు (కాచినవి),
జీడిపప్పు, బాదం ముక్కలు-గార్నిష్‌కి సరిపడా

**తయారీ విధానమిలా :** ఒక పాత్రలో కొబ్బరికోరు, బెల్లం తురుము, పాలు పోసుకుని.. సిమ్ ఫ్లేమ్‌లో స్టవ్ మీద పెట్టుకుని గరిటెతో కలుపుతూండాలి. కాస్త దగ్గర పడుతున్న సమయంలో నెయ్యి, అరటిపండు గుజ్జు, మిల్క్ పౌడర్, ఏలకుల పొడి వేసి గరిటెతో తిప్పుతూండాలి. మిశ్రమం మొత్తం దగ్గర పడగానే.. ఒక బౌల్లోకి తీసుకుని జీడిపప్పు, బాదం ముక్కలతో గార్నిష్ చేసి మూడు నాలుగు గంటల పాటు ఫ్రిజ్‌లో పెట్టు కోవాలి. అనంతరం కావలసిన షేప్‌లో ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑



**ముగ్గులకు ఆహ్వానం....** మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# ఆసీస్‌పై పట్టుబిగించిన ఉమన్ ఇండియా



## 157 పరుగులు వెనుకబడిన ఆసీస్ ఉమన్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా మహిళలక్రికెట్ జట్టుతో జరుగుతున్న ఏకైక టెస్టులో భారత మహిళల జట్టు పట్టుకొనసాగిస్తోంది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆసీస్ మహిళలను భారత బౌలర్లు 219 పరుగులకే ఆలౌట్‌చేసారు. తర్వాత బ్యాటింగ్‌చేసిన భారత మహిళలు మంచి ఆటతీరునుప్రదర్శించారు. తొలిరోజు ఓవర్‌నైట్ స్కోరు 98/1తో బ్యాటింగ్ కొనసాగించిన భారత్ రెండోరోజు ఆటముగిసేసరికి ఏడు వికెట్ల నష్టానికి 376 పరుగులుచేసింది. ఆధిక్యాన్ని 157 పరుగులకు పెంచుకుంది. భారత బ్యాటర్లలో నలుగురు అర్థసెంచరీలు సాధించారు. తొలిరోజు ఆట చివరిలో షెఫాలీ వర్మ 40 పరుగులకే ఔట్ అయింది.

అయితే రెండోరోజు స్నేహ్‌రాణాతొమ్మిది రూపంలో రెండో వికెట్‌నష్టపోయింది. తర్వాత ఓపె నర్ స్మృతి మంధాన 74 పరుగులతో రనౌట్ రూపంలో క్రీజును వదిలింది. దీనితో 147 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో రిచాఘోష్ 52, జెమీమా రోడ్రిగ్స్ 73 పరుగులతో జట్టును ఆదుకు న్నారు. 113 పరుగు లకుపైగా భాగస్వామ్యం నమోదుచేసారు. అయితే జట్టుస్కోరు 260 వదనద రిచాఘోష్; 271 వద్ద షెఫాలి వర్మ ఔట్ అయానయరు. తర్వాత వచ్చిన హర్మన్‌ప్రీత్‌కౌర్, యస్తికా భాటియాలుకూడా ఎక్కువసేపు నిలవ లేదు. 274 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోవడంతో భారత్ స్వల్ప ఆధిక్యతకే పరిమితం అవుతుందని పించింది. ఈ తరుణంలో దీప్తిశర్మ 70, పూజా వస్త్రాకర్ 33 పరుగులతో నిలిచారు. ఆసీస్ బౌలర్లను ఎదుర్కొంటూ అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 102 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసారు. దీనితో రెండోరోజుఆటను భారత్ 376/7తో ముగించింది. ప్రస్తుతం భారత్ 157 పరుగు లాధిక్యంలోఉంది. ఆసీస్‌బౌలర్లలో గార్డ్‌నర్ నాలుగు వికెట్లు తీయగా జెస్ జోనాసెన్ కిమ్‌గెర్‌నత చెరోవికెట్ తీసారు. ఇటీవలే టీమిండియా మహిళల క్రికెట్ జట్టు టెస్టుక్రికెట్‌లో సత్తా చాటుతోంది.

ఆసీస్‌తో టెస్టుకు ముందు ఇంగ్లండ్‌తోజరిగిన ఏకైక టెస్టుతో సత్తాచాటి 347 పరుగులతేడాతో గెలిచింది. ఇపుడు ఆసీస్‌పైనా గెలిస్తేవరుసగా రెండో టెస్టు సిరీస్ గెలిచినట్లవుతుంది. ఇప్పటికే భారత్ 157 పరుగుల ఆధిక్యంలో ఉంది. మరో వంద పరుగులుచేస్తే మరో సారి బ్యాటింగ్‌చేసే అవకాశం లేకుండానే ఇన్నింగ్స్ తేడాతో గెలిచే అవకాశం ఉంది.



## టెస్టుబౌలర్‌కు అంత ధర అవసరమా?

### ప్యాట్‌కమిన్స్ కొనుగోలుపై విమర్శలు

**ముంబయి:** ఐపిఎల్ 2024 మినీ వేలంలో ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ భారీ ధర పలకడంపై ఆజట్టు మాజీక్రికెటర్ జాసన్ గిల్లెస్పీ విస్తుపోయాడు. ఓ టెస్టు బౌలర్‌ను అంతధరపెట్టికొనడం అంతుబట్టడం లేదన్నాడు. దుబాయి వేదికగాజరిగిన మెగా వేలంలో కమిన్స్‌కోసం ఫ్రాంచైజీలు ఎగబడానడయి. దానితో ఆతనిధర అమాంతం పెరిగింది. చివరకు సన్‌రైజర్స్ 20.50 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసింది. ప్యాట్‌కమిన్స్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలనే ఉద్దేశ్యంతోసన్‌రైజర్స్ హైదరాబాద్ ఆతనికోసం భారీ ధరను వెచ్చించినట్లు తెలుస్తోంది. వరల్డ్‌క్లాస్ బౌలర్ అయినా మంచి కెప్టెన్‌కూడా కానీ టి20లకు ఆతడు ఏమాత్రం సరిపోడని జాసన్ గిల్లెస్పీ అన్నాడు. సన్‌రైజర్స్ ఆతనికోసం భారీ ధర వెచ్చించి పెద్ద తప్పు చేసిందని అన్నాడు. ఐపిఎల్‌లో కమిన్స్ ఇప్పటివరకూ 42 మ్యాచ్‌లు ఆడి 45 వికెట్లుతీసాడు. ఐపిఎల్ 2020 వేలంలో కెకెఆర్ కమిన్స్‌ను రూ.15.50 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేసింది. అంతర్జాతీయ షెడ్యూలు నేపథ్యంలో కమిన్స్ ఈ ఏడాది జరిగిన ఐపిఎల్‌కు దూరంగా ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌తో పాటు వన్డేప్రపంచకప్‌కోసం ఈ నిర్ణయం ప్రకటించాడు. ప్రపంచకప్‌లో ఆసీస్‌ను విజేతగా నిలబెట్టడంతో ఆతనికోసంఫ్రాంచైజీలు ఎగబడ్డాయి. ఆసీస్‌కు చెందిన మిచెల్‌స్టార్క్ కూడా 24.75 కోట్లుభారీ ధర పలికాడు. ఆతనికి కెకెఆర్ రికార్డుధర పెట్టికొనుగోలుచేసింది.

## సంజూ కెరీర్ మార్చి వేస్తున్న సెంచరీ

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ:** నిర్ణయాత్మక మూడో వన్డేలో 78 పరుగుల తేడాతో భారత్ దక్షిణాఫ్రికాను చిత్తుచేసిన సంగతి తెలిసిందే. చివరి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా ఎనిమిది వికెట్లు నష్టానికి 296 పరుగులుచేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో సంజుశాంసన్ 114 బంతుల్లో 108 పరుగులుచేసి ఆటకు హైలైట్‌గా నిలిచాడు. తక్కువఛాన్స్‌లు, ఎక్కువ అంచనాలతో వస్తున్న సంజు ఈసారి సెంచరీతో చెలరేగాడు. తన కెరీర్‌లో సంజుశాంసన్ తొలిసెంచరీ సాధించాడు. ఈసెంచరీతో సంజూ కెరీర్ మారిపోతుందని దిగ్గజ క్రికెటర్‌సునీల్ గవాస్కర్ అన్నాడు. ఈ సెంచరీ సంజు కెరీర్‌ను మార్చేస్తుంది. ఆతడికి ఎంతోప్రతిభ ఉంది. ఇప్పటివరకూ తన సత్తా నిరూపించుకునే అవకాశం రాలేదు. ఈ ఇన్నింగ్స్‌తో ఆతడికిమరిన్ని అవకాశాలు వస్తాయనే భావిస్తున్నట్లు గవాస్కర్ అన్నాడు.

## వాళ్లిద్దరికీ అంత రేట్ అవసరంలేదు: ఎబి డివిలియర్స్



**ముంబయి:** ఐపిఎల్ వేలంలో ఆఈసీస్ స్టార్ ఆల్ రౌండర్స్ ప్యాట్‌కమిన్స్, మిచెల్‌స్టార్క్ భారీ ధరపలకడంపై దక్షిణాఫ్రికా దిగ్గజం ఆర్సీబీ మాజీ ప్లేయర్ ఎబి డివిలియర్స్ విస్మయం వ్యక్తం చేసాడు. మంచి ఆటగాళ్లే అయినా అంత ధరపెట్టి కొనాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించాడు. దుబాయ్‌లో జరిగిన మినీవేలంలో ఆసీస్ పేస్ ఆల్‌రౌండర్లపై ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించాయి. మిచెల్‌స్టార్క్‌ను రూ.24.75 కోట్ల రికార్డుధరకు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ కొనుగోలుచేయగా ప్యాట్‌కమిన్స్‌ను రూ.20.50 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలుచేసింది. 17 ఏళ్ల ఐపిఎల్‌చరిత్రలో ఇంతభారీ ధర పలికిన ఆటగాళ్లు లేరు.

ఈ వేలం తీరుపై స్పందించిన ఏబీడీ ఐపిఎల్2024 వేలంలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ తోపాటు మరికొన్ని చాలా తెలివిగా ఉన్నాయని, ఎలాంటి ఆవేశాలకు పోకుండా తమకు కావాల్సిన వాళ్లను మాత్రమే కొనుగోలుచేసాయన్నారు. కమిన్స్, స్టార్క్‌మంచి ఆటగాళ్లే అయితే అంత ధర లభించడం ఆశ్చర్యం కలిగించిందని అన్నాడు. వేలంలో ఫాస్ట్ బౌలర్లకు మంచి డిమాండ్ ఉన్నట్లు కనిపించిందన్నాడు. ఈవేలంలో ముంబయి ఇండియన్స్ పనితీరు బాగుందని, నువాన్‌తుషారా, దిల్షన్‌మధుశంక, గెరాల్డ్ కోయిట్జీ వంటిపేసర్లను తక్కువధరకే కొనుగోలుచేసింద.ఇ స్పిన్ విభాగంలో మహ్మద్ నబీ, శ్రేయస్ గోపాల్‌లను సొంతంచేసుకుంది. బుమ్రాకు తోడుగా బౌలర్లపై ముంబయి ఫోకస్‌పెట్టింది. ఏడేళ్లకిందటే కోయిట్జీ బౌలింగ్‌తాను ఆడానని, అప్పుడు ఆతడికి 19 ఏళ్లేననిఅయితే మంచి బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడన్నాడు. అలాంటి బౌలర్‌ను ముంబయి ఐదు కోట్లకే కొనుగోలుచేయగలిగిందని ఎబిడి అన్నాడు.



## సైన్యంలో ఎక్కువ సమయం గడుపుతా..

### కెప్టెన్‌కూల్ ఎంఎస్ ధోనీ

**రాంచి:** ఆటనుంచి గుడ్‌బై చెప్పిన క్రికెటర్లను మీ తర్వాత ప్లానింగ్ ఏంటనిఅడిగితే కామెంట్రీ చేస్తాం అని ఠక్కున చెపుతారు. అయితే టీమిండియా కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోని మాత్రం తనకు ఆర్మీలో ఎక్కువ సమయం గడపాలనిఉందని, గత కొన్నేళ్లుగా నేను ఎక్కువ సమయం వెచ్చించలేదు. ఆ లోటును పూరించాల్సిన బాధ్యత నాపైఉంది. భారతక్రికెట్‌కు అందించిన సేవలకుగాను ఎంఎస్‌ధోనీకి 2011లో భారత సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంక్‌ను అందించారు. 2015లో ట్రైనింగ్ క్యాంప్‌లోఉ పాల్గొన్నాడు. 2019లో జమ్ముకాశ్మీర్‌లో విధులు కూడా నిర్వహించాడు. చిన్నప్పటినుంచి తనకు సైనికుడు కావాలని ఉండేదని పలు సందర్భాల్లో కూడా ధోనీ చెప్పాడు.

## సతీమణికి చాహల్ హ్యాపీ వెడ్డింగ్‌డే విషెస్!



**న్యూఢిల్లీ:** టీమిండియా స్పిన్నర్ ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ యుజ్వేంద్ర చాహల్ సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటాడు. తనదైన శైలిలో పోస్టులుచేస్తూ అందరినీ అలరిస్తుంటాడు. అంతేకాదు తోటి ఆటగాళ్లతోను చాహల్ సరదాగా ఉంటాడు. వారిని టీజ్‌చేస్తూ వారితో డ్యాన్స్ చేస్తూ రీల్స్‌చేస్తూ సరదగా ఉంటాడు. తన భార్య ధనశ్రీతో రీల్స్‌చేస్తూ వాటినిసోషల్‌మీడియా వేదికగా పంచుకుంటుం టాడు. మూడేళ్లక్రితం చాహల్ ధనశ్రీని వివాహమాడాడు. డ్యాన్స్ క్లాసుల సందర్భంగా వీరిమధ్య ఉన్న స్నేహం చివరకు పెళ్లివరకూ వెళ్లింది. ఐపిఎల్ 2020 సీజన్‌కు ముందు ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట 22 డిసెంబరు 2020న ఒక్కటయింది. నేటికి సరిగ్గా మూడేళ్లు పూర్తయినందున చాహల్ తన సోషల్‌మీడియాలో ధనశ్రీకి శుభాకాంక్షలు తెలిపాడు. మనం కలిసిన మొదటిరోజునుంచి ఈ క్షణం వరకూ ఈ ప్రయాణంలో ప్రతిసెకను నా హృదయానికి దగ్గరగా ఉంది. స్వర్గంలో వివాహాలు నిశ్చయింపబడతాయని అంటారు. కానీ మన బంధాన్ని ఎవరు రాసారో కానీ వారు కచ్చితంగా నా తరపున ఉన్నారని అనుకుంటున్నానని అన్నారు. నువ్వునన్ను ప్రతిరోజు మంచి మనిషిగా మార్చావు. నాజీవితపు ప్రేమ నీకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు అంటూ తన ప్రేమనువ్యక్తంచేసాడు. ధనశ్రీకూడా తనభర్తకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

# ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశీయంగా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ మార్కెట్‌కు మంచి గిరాకీ ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ మార్కెట్ 60శాతం వృద్ధితో రూ.14వేల కోట్లకు చేరుకుంటుందని అప్‌ఫ్లెక్స్ ఇండియా సంస్థ తెలిపింది. అప్‌ఫ్లెక్స్ కూడా ఈ రంగంలోనే సేవలు అందిస్తుంటుంది. ఆపరేటర్లు ఒక్కో డెస్క్‌కు వసూలు చేసే ఛార్జీ పెరగడం, పోర్ట్‌ఫోలియో విస్తరణ మార్కెట్ పరిమాణం పెరిగేందుకు కారణమవుతాయని అప్‌ఫ్లెక్స్ నివేదిక వివరించింది. ఈ నివేదికను వీవర్క్ ఇండియా సిఇఒ కరన్ విర్వాణి వెల్లడించారు. ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వార్షిక అద్దె ఆదాయం 2022-23లో రూ.8,903 కోట్లుగా ఉంటే, అది 2023-24లో రూ.14,227 కోట్లకు పెరుగుతుందని ఈ నివేదిక తెలిపింది. అలాగే ఈ విభాగంలో సేవలు అందించే ఆపరేటర్ల సంఖ్య గత ఆర్థిక సంవత్సరం చివరి 10.4 లక్షలుగా ఉంటే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికి 12.66 లక్షలకు పెరగనున్నట్లు అంచనా వేసింది. ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ 47 లక్షల చదరపు అడుగుల పరిమాణం నుంచి 57 లక్షల చదరపు అడుగులకు విస్తరిస్తుందని పేర్కొంది.



ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌లో ఒక్కో డెస్క్ నెలవారీ సగటు అద్దె 9,200 నుంచి 10,400కు, అలాగే అక్యుపెన్సీ రేటు 75శాతంనుంచి 90 శాతానికి మెరుగుపడినట్లు వెల్లడించింది. 'దేశ వాణిజ్య రియల్ ఎస్టేట్ గడచిన కొన్ని సంవత్సరాల్లో గుణాత్మకమైన మార్పును చూసింది. ఇందులో ఫ్లెక్స్ స్పేస్ తన వంతు పాత్ర పోషించింది. హైబ్రిడ్ పని విధానాల అమలు నేపథ్యంలో సౌకర్యవంతమైన పని ప్రదేశాలకు డిమాండ్ పెరుగుతోంది' అని విర్వాణీ తెలిపారు. కరోనా ముందు 55 పట్టణాల పరిధిలో 1500కుపైగా ప్రదేశాల్లో 400కుపైగా ఆపరేటర్లు పని చేసేవారు. ఇప్పుడు 90 పట్టణాల పరిధిలోని 2,320 ప్రాంతాల్లో 965కుపైగా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ ఆపరేటర్లు పనిచేస్తున్నారు. దేశంలో ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ దిశగా వస్తున్న మార్పు ఆశాజనకంగా ఉంది' అని అప్‌ఫ్లెక్స్ ఇండియా సిఇఒ ప్రత్యూష్ పాండే వివరించారు. పెద్ద కార్పొరేట్లు, సంస్థల నుంచి హైబ్రిడ్ పని విధానాలకు డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ఇక మీదట ఈ మార్కెట్ ఇంకా విస్తరిస్తుందని చెప్పారు.

## తగ్గిన ఎల్‌పిజి సిలిండర్ ధరలు


**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు గుడ్ న్యూస్ అందించాయి. వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరలను తగ్గించాయి. 19 కిలోల వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల వినియోగదారులు లేదు. ప్రభుత్వ చమురు మార్కెటింగ్ కంపెనీలు అంటే ఒఎంసిలు 19 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.39.50 తగ్గించాయి. వాణిజ్య సిలిండర్ల కొత్తధరలు డిసెంబరు 22 నుంచి అమల్లోకి వస్తాయని చమురు మార్కెటింగ్ కంపెనీలు తెలిపాయి. అంటే దేశంలో అన్ని ప్రధాన నగరాల్లో శుక్రవారం నుంచి 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర తగ్గింది. ధరలలో మార్పు తర్వాత ముంబైలో తక్కువ ఎల్‌పిజి సిలిండర్ అందుబాటులో ఉంది. చెన్నై వినియోగదారులకు అత్యధిక ధర ఉంది. ఎల్‌పిజి ధరలు ముంబైలో అత్యల్పంగా, చెన్నైలో అత్యధికంగా ఉన్నాయి.



ముంబైలో వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధర శుక్రవారం నుంచి రూ.1,710గా ఉండగా, చెన్నైలో ధర రూ.1,929గా ఉంది. అదేవిధంగా ఇప్పుడు ఢిల్లీలో రూ.1,757గా, కోల్‌కతాలో రూ.1,868.50కి చేరింది. అంతకుముందు వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ల ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గత 3 నెలల్లో వాటి ధరలు మూడుసార్లు పెరగ్గా, ఆ సమయంలో మొత్తం రూ.320కిపైగా పెరిగాయి. క్రితంసారి ఈ నెల ఒకటో తేదీన 19కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధరను రూ.21చొప్పున పెంచారు. అంతకుముందు వాటి ధరలను నవంబర్‌లో రూ.101, అక్టోబర్‌లో రూ.209 పెంచారు. ఇప్పుడు ఒక్కో సిలిండర్‌పై దాదాపు 40 రూపాయల వరకు తగ్గించారు. అయితే డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు

## జనరేటివ్ ఏఐపై పోటాపోటీ!

**ముంబై, డిసెంబరు 22:** ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రపంచవ్యాప్తంగా కంపెనీల ప్రాధాన్యాలు మారిపోయాయి. అత్యంత ప్రాచుర్యం పొందుతున్న జనరేటివ్ ఏఐపై టెక్నాలజీ కంపెనీలు ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ టెక్నాలజీపై భారతీయ సిఇఒల దృక్పథం ఏంటన్నదానిపై తాజాగా ఓ సర్వే వెల్లడైంది. జనరేటివ్ ఏఐ టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కంపెనీల మధ్య పోటీ బాగా పెరిగింది. అనేక కంపెనీలు ఈ టెక్నాలజీపైనే అత్యధికంగా పెట్టుబడి పెడుతున్నాయి. భారత్‌కు చెందిన 50 మంది సిఇఒలపై నిర్వహించిన ఈవై సిఇఒ అవుట్‌లుక్ పల్స్ 2023 సర్వేలో ఇదే విషయం వెల్లడైంది.



ఐదింట నాలుగొంతుల మంది సిఇఒలు ఈ జనరేటివ్ ఏఐపై అత్యధికంగా పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కోసం కొత్త పెట్టుబడులు పెట్టడమో లేదా ఇప్పటికే ఉన్న తమ బడ్జెట్ నుంచి కేటాయింపులు మళ్లించడమో చేస్తున్నట్లు సర్వేలో పాల్గొన్న సిఇఒల్లో 84 శాతం మంది తెలిపారు. జనరేటివ్ ఏఐ వేగవంతమైన పురోగతి, నియంత్రణ వాతావరణం దీనికి సంబంధించిన మూలధన కేటాయింపులను ప్రభావితం చేస్తున్నట్లు 62 శాతం మంది సిఇఒలు అభిప్రాయపడ్డారు. అదే సమయంలో దీని వల్ల ఉద్యోగులపై పడే ప్రభావంపైనా ఆందోళన వ్యక్తం చేశారు.

# ఎల్‌ఐసి షేర్ల ర్యాలీ

## వాణిజ్యం

**ముంబై, డిసెంబరు 22:** దేశంలోని అతిపెద్ద బీమా కంపెనీ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు పాజిటివ్ వార్త వచ్చింది. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను 25శాతం వరకు తీసుకురావడానికి ఎల్‌ఐసికి 10 సంవత్సరాల సమయం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ఎల్‌ఐసి ఇప్పుడు పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను 2032 నాటికి 75శాతానికి తగ్గించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఎల్‌ఐసిలో పబ్లిక్ షేర్ హోల్డింగ్ 2.55 శాతం మాత్రమే ఉంది. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీలో ఎల్‌ఐసి తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ 25శాతం పబ్లిక్ షేర్ హోల్డింగ్ పెంచుకోవడానికి వన్-టైమ్ షేర్ జారీచేసినట్లు తెలిపింది. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను ఎక్ఛేంజ్‌లో లిస్టైన తేదీ నుంచి మే 2023 వరకు 10 సంవత్సరాలు వరకు 25శాతానికి పెంచుకోవాలి. నిబంధనల ప్రకారం స్టాక్ ఎక్ఛేంజ్‌లో లిస్టయిన అన్ని కంపెనీలు పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను కనీసం 25శాతం ఉంచాలి. పబ్లిక్ షేర్‌హోల్డింగ్‌ను 25శాతం వరకు తీసుకురావడానికి స్టాక్ ఎక్ఛేంజ్ పెద్ద కంపెనీలకు 5 సంవత్సరాల వరకు సమయం ఇస్తుంది. కానీ ప్రభుత్వం ఎల్‌ఐసికి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. 10 సంవత్సరా వరకు సమయం ఇచ్చింది. ఎల్‌ఐసి మే 17, 2022 స్టాక్ ఎక్ఛేంజ్‌లో లిస్ట్ అయింది. ఇంతకుముందు




ఎల్‌ఐసి 2027 నాటికి కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 25 శాతానికి తీసుకురావాలి. కానీ ఇప్పుడు ప్రభుత్వం 10 సంవత్సరాల వరకు సమయం ఇచ్చింది. ఎల్‌ఐసి షేర్‌హోల్డింగ్ ప్యాట్రన్‌ను పరిశీలిస్తే, ఎల్‌ఐసిలో ప్రభుత్వం 96.5 శాతం వాటాను కలిగి ఉంది. పబ్లిక్ వాటాదారులు 2.55 శాతం, విదేశీ పెట్టుబడిదారులు 0.1 శాతం, దేశీయ సంస్థాగత పెట్టుబడి దారులు 0.84శాతం కలిగి ఉన్నారు. రానున్నపదేళ్లలో ఎల్‌ఐసి షేర్‌హోల్డిం గ్‌ను 96.5 శాతం నుంచి 75శాతా నికి తగినగంచుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం రాబోయే 10 సంవత్సరాలలో ఆఫర్‌ఫర్ సేల్, ఎఫ్‌పిఒ ద్వారా ఎల్‌ఐసి షేర్లను విక్రయించవచ్చు. డిసెంబరు 21, గురువారం ట్రేడింగ్ సెషన్‌లో, ఎల్‌ఐసి స్టాక్ 0.43శాతం పెరుగుదలతో రూ.764.50 వద్ద ముగిసింది. అయితే ఈ స్టాక్ ఇప్పటికీ దాని ఐపిఒ ధర రూ.949 కంటే దిగువన ట్రేడవుతోంది. శుక్రవారం ఎల్‌ఐసి షేర్లు పెరిగాయి.

## స్థిరాస్థి రంగంలో తగ్గిన ప్రైవేట్ పెట్టుబడులు

**ముంబై, డిసెంబరు 22:** దేశీయ స్థిరాస్తి రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు దాదాపు సగానికి పడిపోయాయని కన్సల్టెన్సీ సంస్థ నైట్‌ఫ్రాంక్ తెలిపింది. ఈ యేడాది డిసెంబర్ రెండో వారం నాటికి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు 44శాతం క్షీణించాయి. అంతర్జాతీయ ఇన్వెస్టర్లు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించడంతో ఇప్పటివరకు 3.02 బిలియన్ డాలర్లు అంటే రూ.25వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గతేడాది ఇదే సమయంలో 5.3బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.45వేల కోట్ల విలువైన పెట్టుబడులువచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ అనిశ్చితి, అమెరికా సహా వివిధ సెంట్రల్ బ్యాంకులు కీలక వడ్డీరేట్ల విషయంలో అనుసరిస్తున్న ధోరణి పెట్టుబడుల కార్యకలాపాలపై ప్రభావం చూపాయని, అందుకే ప్రధాని స్థిరాస్తిరంగంలో పెట్టుబడులు నెమ్మదించాయని నైట్‌ఫ్రాంక్ వివరించింది. డేటా ప్రకారం సమీక్షించిన కాలంలో సింగపూర్ నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయి. ఈ దేశం నుంచి భారత స్థిరాస్తి రంగంలోకి పెట్టుబడులు 50శాతం పెరిగాయి. ఇక ఎక్కువ భాగం పెట్టుబడులు కార్యాలయాల్లోకి రాగా, ఆ తర్వాత వేర్‌హౌసింగ్ 23శాతం, గృహాలు 19శాతం వచ్చాయి. ఈ యేడాది రిటైల్ రంగంలో ఎటువంటి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడులు రాకపోవడం విశేషం.

## మైక్రోసాఫ్ట్ నిర్ణయంతో 24 కోట్ల కంప్యూటర్లపై ప్రభావం!

**ముంబై, డిసెంబరు 22:** విండోస్ 10కు సపోర్టు నిలిపివేసేందుకు సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ నిర్ణయించడంతో 24 కోట్ల కంప్యూటర్లు నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని కెనాలిస్ రీసెర్చ్ అనే సంస్థ తాజాగా పేర్కొంది. దీంతో 48 కోట్ల కిలోల ఈ-వ్యర్థాలు పేరుకుపోవచ్చని హెచ్చరించారు. విండోస్ 10కు సపోర్టు నిలిచిపోయిన కంప్యూటర్లను మరికొన్నేళ్ల పాటు వాడే అవకాశం ఉన్నప్పటికీ సెక్యూరిటీ అప్‌డేట్స్ లేని పక్షంలో వీటికి డిమాండ్ ఉండదని పేర్కొంది. 2025కల్లా విండోస్ 10కు సపోర్టు నిలిపి వేయాలని మైక్రోసాఫ్ట్ లక్ష్యంగా పెట్టుకుంది.



అయితే అక్టోబర్ 2028 వరకూ విండోస్ 10 ఓఎస్‌కు సెక్యూరిటీ అప్‌డేట్స్ అందించాలని నిర్ణయించింది. వీటి వార్షిక ఫీజు ఎంత ఉండొచ్చునేది మాత్రం నిర్ణయించలేదు. గత అనుభవాల దృష్ట్యా సెక్యూరిటీ అప్‌డేట్స్‌కు వార్షిక ఫీజు చెల్లించడం కంటే కొత్తవాటి కొనుగోలువైపు ప్రజలు మొగ్గుచూపే అవకాశం ఉందని కెనాలిస్ అంచనా వేస్తోంది. దీంతో పాత పిసిలు అనేకం ఈ-వ్యర్థాలుగా ల్యాండ్ ఫిల్స్‌లో పోగుబడొచ్చని హెచ్చరించింది. అయితే కెనాలిస్ నివేదికపై మైక్రోసాఫ్ట్ ఇంకా స్పందించాల్సి ఉంది. కాగా ఏఐ సాంకేతికత ను కొత్తతరం ఓఎస్ లో ప్రవేశపెట్టేందుకు మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. దీంతో పిసి అమ్మకాలు మరోసారి ఊపందుకుంటాయని భావిస్తోంది.

## మరోసారి ఉద్యోగులను తొలగించిన ఇంటెల్

**వాషింగ్టన్, డిసెంబరు 22:** కొత్త యేడాది సమీపిస్తున్న తరుణంలో సాధారణంగా పలు కంపెనీలు ఉద్యోగులకు బహుమతులు, ప్రమోషన్లు ఇస్తుంటాయి. కానీ ఈ అమెరికన్ దిగ్గజ సంస్థ మాత్రం బ్యాడ్‌న్యూస్‌తో 2023ని ముగించాలని భావించింది. ప్రముఖ సెమీకండక్టర్ తయారీదారు ఇంటెల్ తన ఉద్యోగులకు ఐదోసారి షాక్ ఇచ్చింది. అమెరికాలోని ఫోల్సమ్‌లో ఉన్న పరిశోధన మరియు అభివృద్ధి సదుపాయం నుంచి 235 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఈ యేడాదికి సంబంధించి ఇంటెల్ ఐదవ రౌండ్ ఉద్యోగ కోతలు డిసెంబరు 31న ప్రారంభమవుతాయని తెలుస్తోంది. ఇవి రెండు వారాల పాటు కొనసాగుతాయని కంపెనీ పేర్కొంది. 'సంస్థవ్యాప్తంగా ఉన్న బిజినెస్ మరియు ఫంక్షన్ బేస్డ్ సిబ్బందిలో కొందరిని తొలగించాలని నిర్ణయించాం. తద్వారా ఖర్చులను తగ్గించుకుంటూ వృద్ధిని వేగవంతం చేయాలని భావిస్తున్నాం' అని ఇంటెల్ ఓ ప్రకటనలో తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.